# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 29 డిసెంబర్ 2025 | సంపుటి: 22 | సంచిక: 96 | వెల: రూ.7 | పేజీలు: 12+8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




## దేశ భద్రత విషయంలో రాజీలేదు

**యువశక్తే మన బలం'- మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ**

ఈ ఏడాది భారత్ ఎన్నో ఘన విజయాలు సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ముఖ్యంగా 'ఆపరేషన్ సిందూర్' ప్రతి భారతీయుడికి గర్వకారణంగా నిలిచిందని, నేటి భారత్ తన భద్రత విషయంలో రాజీ పడబోదని ప్రపంచానికి స్పష్టం చేసిందని ఆయన పేర్కొన్నారు.

2

## కాంగ్రెస్ కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు..

# దేశ ఆత్మకు గొంతుక

**140వ వ్యవస్థాపక దినోత్సవంలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ**

**కాంగ్రెస్ పోరాడకపోతే దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేదెవరు?: మల్లికార్జున ఖర్గే**

**కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవం.. ఢిల్లీలో ఘనంగా వేడుకలు**

**పాల్గొన్న పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు**



కాంగ్రెస్ కేవలం ఓ రాజకీయ పార్టీ కాదని, దేశ ఆత్మ తాలుక గొంతుకని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ద్వేషం, అన్యాయం, నియంతృత్వానికి వ్యతిరేకంగా సత్యం, ధైర్యం, రాజ్యాంగ రక్షణ కోసం తాము మరింత బలంగా పోరాడాలని నిశ్చయించుకున్నామని అన్నారు. ఢిల్లీలోని ఇందిరా భవన్‌లోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ 140వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.

-న్యూఢిల్లీ, డిసెంబర్ 28 (నినాదం)

2

## జీ+2 పద్ధతిలో పేదలకు ఇళ్లు

**డిప్యూటీ సీఎం భట్టి**



**మధిర, డిసెంబర్ 28 (నినాదం)**

స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు గొప్ప చరిత్ర కలిగిన పట్టణం మధిర.. ఈ పట్టణంలో అభివృద్ధిని ఉరకలు పెట్టిస్తానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా మధిర పురపాలక కార్యాలయం నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం ప్రసంగించారు. దేశ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, భారత రాజ్యాంగాన్ని కాపాడడానికి 86 మందితో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఏర్పడిన అద్భుతమైన రోజు డిసెంబర్ 28 అని తెలిపారు. మధిర పట్టణ ప్రజల అవసరాలు, డ్రైనేజీ ఇతర ఏ సేవలకైనా మాకోసం ఒక కార్యాలయం ఉంది, సిబ్బంది ఉన్నారు అన్న భావన కల్పించేందుకు ఈ భవనానికి శంకుస్థాపన చేస్తున్నట్టు తెలిపారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన నాయకులు పుట్టిన చరిత్రాత్మక నగరం మధిర అన్నారు. పింగళి వెంకయ్య రూపొందించిన పతాకాన్ని ఆవిష్కరించకుండా నిజాం ప్రభుత్వం నిషేధం విధిస్తే సర్దార్ జమలాపురం కేశవరావు సవాల్ విసిరి మారువేషంలో వచ్చి మధిర నడిబొడ్డున మూడు రంగుల జెండా ఎగురవేశారని, అది

...మిగతా 2లో




## గ్రామాలను డిజిటల్ విలేజ్‌లుగా తీర్చిదిద్దండి

**ప్రజాస్వామ్యంలో గ్రామాలు బలంగా ఉంటేనే... రాష్ట్రాలు, దేశం అభివృద్ధి**

**ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా బాధ్యతతో పని చేయండి...**

**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సర్పంచుల సన్మానోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్, డిసెంబర్ 28 (నినాదం):**

ప్రజల ముంగిటకు పౌర సేవలను చేర్చేలా గ్రామాలను "డిజిటల్ విలేజ్"లుగా తీర్చి దిద్దేందుకు కృషి చేయాలని సర్పంచులకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. టెక్నాలజీని అందిపుచ్చుకునే ప్రక్రియలో గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందన్నారు. గ్రామీణులకు మేలు చేయాలనే గొప్ప సంకల్పంతో యూపీఏ హయాంలో ప్రారంభమైన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర పన్నుతుందన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలో కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఆదివారం శంషాబాద్ లోని కేఎల్ సీసీ ఫంక్షన్ హాల్ లో ఆయన ఘనంగా

...మిగతా 2లో

## తెలంగాణ బంధమే మన సంఘ నిర్మాణం

**తెలంగాణను సాధించి రాష్ట్రాన్ని నిలబెట్టడంలో TUWJ TJF ది ప్రధాన పాత్ర**

- గత ప్రభుత్వంలో జర్నలిస్టుల సంక్షేమం దేశానికే ఆదర్శం
- నాడు ఎంతో సాధించిన జర్నలిస్టులు నేడు గుర్తింపు కోసం పోరాడాల్సి వస్తుంది
- మన హక్కులకోసం ఎంతకైనా పోరాడుదాం
- 252 జీవో కు వ్యతిరేకంగా పోరాటంలో నాటి ఉద్యమ స్ఫూర్తి
- అందరికీ అక్రెడిటేషన్ కార్డులు సాధించేదాకా విరమించేది లేదు
- TUWJ TJF అధ్యక్షులు అల్లం నారాయణ



**హైదరాబాద్, డిసెంబర్ 28 (నినాదం)**

తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం కోసం హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీ యు డబ్ల్యు జే) సంఘం ఉద్యమ స్ఫూర్తి తో పోరాడుతూనే ఉంటుందని సంఘం అధ్యక్షులు అల్లం నారాయణ స్పష్టం చేశారు.తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టు అనే నినాదం తో రాష్ట్ర సాధన కోసం ఉద్యమించి సాధించుకున్న జర్నలిస్టుల నడుమ తెలంగాణ బంధమే పటిష్ట నిర్మాణం గా నిలుస్తుందని, 252 జీవో ఉపసంహరణ కోసం టీ యు డబ్ల్యు జే ఆధ్వర్యంలో జరిగిన నిన్నటి రాష్ట్ర వ్యాప్త ఆందోళన

...మిగతా 2లో

## నగరంలోని పబ్‌లపై ఈగల్ టీమ్ పంజా

మరో రెండు రోజుల్లో దేశంతో పాటు హైదరాబాద్ నగరంలో న్యూఇయర్ సందర్భంగా ప్రత్యేక వేడుకులకు ప్రజలు సిద్ధం అవుతున్నారు. ఈ క్రమంలో ప్రైవేట్ పార్టీల నిర్వాహకులు, ఫబ్‌లు యువతను ఆకర్షించే విధంగా వేడుకలు నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వాడకంపై ఈగల్ టీమ్ ప్రత్యేక దృష్టి సారించింది.



- హైదరాబాద్, డిసెంబర్ 28 (నినాదం)

2



## రేవంత్ పాలనతో పాలమూరులో మళ్లీ వలసలు

**రైతుబంధు పోయి రాబందు పాలన వచ్చింది**

- మాయమాటలతో అధికారంలోకి కాంగ్రెస్
- పాలమూరు ప్రాజెక్టులపై కెసిఆర్ భారీ బహిరంగ సభ
- బిజెపి కాంగ్రెస్ చీకటి స్నేహం
- తెలంగాణను దోచుకుంటున్న రేవంత్ ప్రభుత్వం: కేటీఆర్

**నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28 (నినాదం)**

కెసిఆర్ పదేళ్ల పాలనలో పాలమూరు జిల్లాలో వలసలు పోయి తిరిగి పాలమూరుకే వలసలు వచ్చారని రెండేళ్ల రేవంత్ రెడ్డి పాలనలో తిరిగి పాలమూరులో మళ్లీ వలసలు మొదలయ్యాయని బి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఆదివారం

...మిగతా 2లో

## ఐ బొమ్మ రవి కేసులో కీలక పరిణామం..

# సీన్‌లోకి మరో వ్యక్తి ఎంట్రీ

2

## పోలీస్ శాఖలో భారీ మార్పులు

**మూడు కమిషనరేట్ల పరిధిలో కొత్త జోన్లు**




**తెలంగాణ పోలీస్ శాఖలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ఇటీవల జరిగిన జీహెచ్ఎంసీ పునర్విభజన నేపథ్యంలో మూడు కమిషనరేట్‌లలో మార్పులు చేశారు. మొత్తం మూడు కమీషనరేట్‌లను 12 జోన్లుగా విభజించారు.**

- హైదరాబాద్, డిసెంబర్ 28 (నినాదం)

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఆరు జోన్లు, రాచకొండ పరిధిలో మూడు జోన్లు, సైబరాబాద్ పరిధిలో మూడు జోన్లు ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఉన్న శంషాబాద్ రాజేంద్రనగర్ జోన్లు ఇకపై హైదరాబాద్ కమిషనరేట్‌లో భాగం కానుంది. ఇప్పటివరకు రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉన్న యాదాద్రి జిల్లాలో పోలీస్ జిల్లా ఎస్పీగా మార్చారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న

...మిగతా 2లో

## నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

**అసెంబ్లీకి రానున్న ప్రతిపక్ష నేత కేసీఆర్**



**హైదరాబాద్, డిసెంబర్ 28 (నినాదం)**

నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. మొదటి రోజు అసెంబ్లీ సమావేశానికి కేసీఆర్ హాజరు కానున్నట్లు సమాచారం. నంది నగర్ నివాసం నుంచి అసెంబ్లీ సమావేశాలకు రానున్నట్లు సమాచారం. ఆదివారం సాయంత్రం ఎర్రవల్లి నివాసం నుంచి నంది నగర్ కు కేసీఆర్ చేరుకున్నారు. ఇప్పటి వరకు రెండు సార్లు మాత్రమే కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. మొదటి సారి గవర్నర్ ప్రసంగానికి, రెండవ సారి బడ్జెట్ ప్రసంగం సమయంలో మాత్రమే కేసీఆర్ అసెంబ్లీ కి వచ్చారు.కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారన్న సమాచారం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. కొన్ని రోజుల క్రితం కేసీఆర్ ప్రెస్ మీట్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై అధికార పక్ష్యం ప్రతి విమర్శలు గుప్పించింది. అప్పటి నుంచి కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.

## సుపరిపాలనకు రామ రాజ్యమే బెంచ్ మార్క్

**అయోధ్య బాలరాముడ్ని దర్శించుకున్న సీఎం చంద్రబాబు**

- బాలరాముడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ముఖ్యమంత్రి
- ఇదొక ప్రశాంతమైన, ఆధ్యాత్మిక అనుభూతి అన్న చంద్రబాబు
- ఆలయ నిర్మాణ విశేషాలను అడిగి తెలుసుకున్న సీఎం



5



## సంగారెడ్డి ఫ్యాక్టరీ ప్రమాదం కేసు.. సిగాచి ఎండీ అరెస్ట్

**అమిత్ రాజ్ సిన్హాకు జ్యుడీషియల్ కస్టడీ విధించిన కోర్టు**

దర్యాప్తు జాప్యంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో అరెస్ట్

2

# దేశ భద్రత విషయంలో రాజీలేదు

**మొదటి పేజీ తరువాయి**

ఆదివారం ప్రసారమైన 'మన్ కీ బాత్' 129వ కార్యక్రమంలో భాగంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోదీ ఉద్వేగభరితంగా మాట్లాడారు.
దేశ ప్రజలు స్వదేశీ ఉత్పత్తుల పట్ల కూడా గొప్ప ఉత్సాహాన్ని చూపించారని చెప్పారు. అంతరిక్షయానంతో శుభాంశు శుక్లా దేశకీర్తిని మరింత పెంచారని కొనియాడారు. యువశక్తే భారత ప్రధాన బలమని స్టార్టప్, అగ్రికల్చర్, ఫిట్‌నెస్ అంశాల్లో యువత ఆవిష్కరణలు బాగున్నాయని ప్రధాని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సరికొత్త టెక్నాలజీ, ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలని మోదీ సూచించారు. క్రీడల్లో భారత్ ఈ ఏడాది మంచి విజయాలు సాధించినట్టు తెలిపారు. నూతన సంకల్పం, లక్ష్యాలతో 2026లోకి వెళ్తున్నట్లు ప్రధాని మోదీ చెప్పారు.

**ఆపరేషన్ సిందూర్, దేశభక్తికి ప్రతీక**

దేశ భద్రత గురించి ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. "ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి దీటుగా మే 7న పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరుతో కచ్చితమైన దాడులు చేసింది. మే 10న పాకిస్థాన్‌తో సైనిక ఘర్షణ ముగిసింది. ఆ



సమయంలో దేశంలోని నలుమూలల నుంచి 'మా భారతి' పట్ల ప్రేమ, భక్తి వెల్లువెత్తింది. ప్రజలు తమదైన రీతిలో సైనికులకు కృతజ్ఞతలు తెలిపారు. భారత్ తన భద్రత విషయంలో రాజీపడదని ప్రపంచానికి చాటిచెప్పాం" అని మోదీ వివరించారు.

**ప్రపంచాన్ని అబ్బురపరిచిన కుంభమేళా**

దేశ సంస్కృతి, సంప్రదాయాల గురించి ప్రధాని ప్రస్తావించారు. "ఈ ఏడాది ప్రారంభంలో ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా ఒక అద్భుతం. అక్కడికి తరలివచ్చిన కోట్లాదిమంది భక్తులను చూసి ప్రపంచం ఆశ్చర్యపోయింది. మన విశ్వాసం, సంస్కృతి, వారసత్వానికి ఇది నిదర్శనం. అలాగే సంవత్సరం చివరలో అయోధ్య రామాలయంలో జరిగిన 'ధ్వజారోహణ' కార్యక్రమం ప్రతి భారతీయుడిలో గర్వాన్ని నింపింది. 'వందేమాతరం' గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలు చూపించిన ఉత్సాహం అద్భుతం" అని ఆయన కొనియాడారు.

**క్రీడల్లో స్వర్ణయుగం, అమ్మాయిల జోరు**

2025లో క్రీడల్లో భారత్ సాధించిన విజయాలను మోదీ గుర్తుచేశారు. "మన పురుషుల క్రికెట్ జట్టు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. మహిళా క్రికెట్ జట్టు తొలిసారిగా ప్రపంచ కప్‌ను గెలిచి చరిత్ర సృష్టించింది. మన అమ్మాయిలు మహిళల బ్లైండ్ టీ20 వరల్డ్ కప్‌లోనూ విజయం సాధించారు. ఆసియా కప్ టి20లో మన జెండా రెపరెపలాడింది. పారా అథ్లెట్లు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పతకాల పంట పండించారు" అని చెప్పారు.

**అంతరిక్షంలోనూ మన ముద్ర**

విజ్ఞాన శాస్త్రం, టెక్నాలజీలో భారత్ దూసుకుపోతోందని ప్రధాని అన్నారు. "అంతరిక్షయానంతో శుభాంశు శుక్లా దేశకీర్తిని మరింత పెంచారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న మొదటి భారతీయుడిగా ఆయన నిలిచారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సరికొత్త టెక్నాలజీ, ఆవిష్కరణలను మన యువత అందిపుచ్చుకుంటోంది" అని ప్రధాని మెచ్చుకున్నారు.

**స్వదేశీ నినాదం, యువశక్తి**

దేశ ప్రజలు 'స్వదేశీ' ఉత్పత్తుల పట్ల గొప్ప ఉత్సాహాన్ని చూపించారని మోదీ చెప్పారు. "భారతీయుల చెమట, మన మట్టి వాసన ఉన్న వస్తువులనే ప్రజలు కొనుగోలు చేస్తున్నారు. యువశక్తే భారత ప్రధాన బలం స్టార్టప్, అగ్రికల్చర్, ఫిట్‌నెస్ అంశాల్లో యువత ఆవిష్కరణలు చాలా బాగున్నాయి. ప్రపంచం భారత్ వైపు ఎంతో ఆశతో చూస్తోందంటే దానికి కారణం మన యువతే" అని మోదీ స్పష్టం చేశారు.

**పర్యావరణం - భవిష్యత్తు**

పర్యావరణ పరిరక్షణలోనూ మనం ముందున్నామని ప్రధాని తెలిపారు. "దేశంలో చీతాల సంఖ్య 2025 నాటికి 30కి పైగా పెరగడం సంతోషకరమైన విషయం. ఈ ఏడాది కొన్ని చోట్ల ప్రకృతి వైపరీత్యాలను కూడా ఎదుర్కోవాల్సి వచ్చింది. అయినా మనం ధైర్యంగా నిలబడ్డాం. 2025 మనకు మరింత ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఇప్పుడు నూతన సంకల్పం, కొత్త లక్ష్యాలతో 2026లోకి అడుగుపెడుతున్నాం" అని ప్రధాని మోదీ అన్నారు.




# గ్రామాలను డిజిటల్ విలేజ్‌లుగా తీర్చిదిద్దండి

**మొదటి పేజీ తరువాయి**

సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ప్రజాస్వామ్యంలో "గ్రామం" అనేది పునాది వంటిదని, అది బలంగా ఉంటేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలో పయనిస్తాయన్నారు. పదవీ కాలం పూర్తయ్యేలోపు, "మా సర్పంచ్ మా గ్రామాన్ని పూర్తిగా మార్చేశాడు" అని ప్రజలు చెప్పుకునేలా పని చేయాలని సర్పంచులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు చివరి వ్యక్తి వరకు అందేలా పారదర్శకంగా కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు. గ్రామ స్వరాజ్యానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాబోయే రోజుల్లో గ్రామ పంచాయతీలకు దండిగా నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు. కొత్త సర్పంచులపై బృహత్తర బాధ్యత ఉందని, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఒక వారధిలా పని చేయాలన్నారు. గెలిచామనే గర్వంతో కాకుండా గ్రామాభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల ఏర్పాటు లాంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అందరి భాగస్వామ్యంతో ఈ అయిదేళ్లలో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్ లో ఉన్న బిల్లులు రాక ఎంతో మంది సర్పంచులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. వాటిని దశల వారీగా క్లియర్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని స్పష్టం చేశారు. దశల వారీగా సర్పంచులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు. హుందాగా శాసనసభ సమావేశాలు నిర్వహిస్తామని, ప్రతిపక్షాల అసత్య ప్రచారాన్ని ధీటుగా తిప్పికొడతామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, వీర్లపల్లి శంకర్, గారు, రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి, వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు ధారా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలోని పబ్‌లపై ఈగల్ టీమ్ పంజా

**మొదటి పేజీ తరువాయి**

ఇందులో భాగంగా ఆదివారం మధ్యాహ్నం నుంచి నగరంలోని అనేక పబ్బులపై ఈగల్ టీమ్ పంజా విసిరింది. ఈ క్రమంలో క్వెక్ ఎరీనా పబ్‌లో తనిఖీలు నిర్వహించగా.. అనుమానం వచ్చిన యువకులకు టెస్టులు చేసింది. దీంతో 8 మందికి డ్రగ్స్ పాజిటివ్ వచ్చినట్లు తెలుస్తుంది. కాగా ఈ తనిఖీలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉండగా.. న్యూఇయర్ వేడుకల వేళ ఈగల్ టీమ్ చేస్తున్న తనిఖీలు చర్చనీయాంశంగా మారాయి.

# సంగారెడ్డి ఫ్యాక్టరీ ప్రమాదం కేసు.. సిగాచి ఎండీ అరెస్ట్

**హైదరాబాద్, డిసెంబర్ 28 (నినాదం):**

తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాలో 54 మంది కార్మికుల ప్రాణాలు బలిగొన్న భారీ అగ్నిప్రమాదం జరిగిన ఆరు నెలల తర్వాత, సిగాచి ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ అమిత్ రాజ్ సిన్హాను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆయన్ను మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా, న్యాయస్థానం జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. ఈ అరెస్ట్ విషయాన్ని సిగాచి కంపెనీ బీఎస్ఈ, ఎన్ఎస్ఈలకు అధికారికంగా తెలియజేసింది. అగ్నిప్రమాద ఘటనపై జరుగుతున్న విచారణలో భాగంగా శనివారం అమిత్ రాజ్ సిన్హాను రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొంది. కంపెనీ కార్యకలాపాలు యథాతథంగా కొనసాగుతాయని, డిప్యూటీ గ్రూప్ సీఈఓ లిజా స్టీఫెన్ చాకో తాత్కాలికంగా బాధ్యతలు చూస్తారని వెల్లడించింది. ఈ ఏడాది జూన్ 30న పశమైలారంలోని సిగాచి పరిశ్రమలో భారీ పేలుడు సంభవించి, పెద్ద ఎత్తున మంటలు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 54 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా, మరో 33 మంది గాయపడ్డారు. ఈ ప్లాంట్‌లో టాబ్లెట్లు, క్యాప్సూల్స్‌లో ఉపయోగించే మైక్రోక్రిస్టలైన్ సెల్యులోజ్ పౌడర్‌ను తయారు చేస్తారు. ఈ ఘటనపై బీడీఎల్-భానూర్ పోలీసులు కంపెనీ యాజమాన్యంపై బీఎన్ఎస్ సెక్షన్ 105 కింద కేసు నమోదు చేశారు. అయితే, ఇన్ని రోజులుగా అరెస్టులు జరగకపోవడంపై విమర్శలు వచ్చాయి. ఈ కేసులో దర్యాప్తు జాప్యంపై గత నెలలో తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఓ ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) విచారణ సందర్భంగా, విచారణాధికారిని కోర్టుకు పిలిపించి కేసుకు సంబంధించిన అన్ని పత్రాలను సమర్పించాలని ఆదేశించింది. హైకోర్టు జోక్యం చేసుకున్న కొద్ది రోజులకే ఈ అరెస్ట్ జరగడం గమనార్హం. మృతుల కుటుంబాలకు రూ. 1 కోటి చొప్పున పరిహారం చెల్లించడానికి సిగాచి యాజమాన్యం అంగీకరించినట్లు రాష్ట్ర ప్రభుత్వం గతంలో హైకోర్టుకు తెలిపింది.

# కాంగ్రెస్ కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు.. దేశ ఆత్మకు గొంతుక

**మొదటి పేజీ తరువాయి**

కాంగ్రెస్ కేవలం ఓ రాజకీయ పార్టీ కాదని, దేశ ఆత్మ తాలుక గొంతుకని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ద్వేషం, అన్యాయం, నియంతృత్వానికి వ్యతిరేకంగా సత్యం, ధైర్యం, రాజ్యాంగ రక్షణ కోసం తాము మరింత బలంగా పోరాడాలని నిశ్చయించుకున్నామని అన్నారు. ఢిల్లీలోని ఇందిరాభవన్‌లోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ 140వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.
"ఈ రోజు భారత జాతీయ కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రతి కాంగ్రెస్ సభ్యునికి హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రతి బలహీనుడు, ప్రతి అణగారిన వ్యక్తి, ప్రతి శ్రమజీవికి కాంగ్రెస్ అండగా నిలుస్తుంది. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన, రాజ్యాంగానికి పునాది వేసిన, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, సమానత్వపు విలువలను బలోపేతం చేసిన చారిత్రాత్మక వారసత్వానికి, గొప్ప త్యాగాలకు మేము నివాళులర్పిస్తున్నాం" అని రాహుల్ ఎక్స్‌లో ఓ పోస్ట్ పెట్టారు.
దిగ్విజయ్ వ్యాఖ్యలకు శశిథరూర్ మద్దతు
మరోవైపు బీజేపీ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌లకు ఉన్న సంస్థాగత బలాన్ని కొనియాడుతూ, కాంగ్రెస్ శక్తిమంతం కావాల్సి ఉందంటూ ఆ పార్టీ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. అంతలోనే దిగ్విజయ్ వ్యాఖ్యలకు ఆ పార్టీకి చెందిన మరో సీనియర్ నేత శశిథరూర్ మద్దతు తెలిపారు. ఢిల్లీలోని ఇందిరా భవన్‌లోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ 140వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో శశిథరూర్, దిగ్విజయ్ సింగ్ పక్క పక్కనే కూర్చొన్నారు. ఈ క్రమంలో విలేకరులు అడిగిన ప్రశ్నకు ఈ విధంగా



శశిథరూర్ సమాధానమిచ్చారు.
కాంగ్రెస్ బలోపేతం కావాలి : శశిథరూర్
"మా సంస్థ (కాంగ్రెస్) బలోపేతం చేయాలి. ఇందులో ఎలాంటి సందేహం లేదు. నేను, దిగ్విజయ్ ఒకరితో ఒకరం మాట్లాడుకుంటాం. మేము స్నేహితులం. ఇది కాంగ్రెస్ 140వ వ్యవస్థాపక దినోత్సవం. మన విశేషమైన చరిత్రను, దేశానికి పార్టీ చేసిన సేవలను మనం గుర్తుచేసుకునే రోజు" అని శశిథరూర్ వ్యాఖ్యానించారు.
"బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కోసం స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన భారత జాతీయ కాంగ్రెస్ స్థాపించి 140 సంవత్సరాలు పూర్తైంది. 1885 ఐఎన్‌సీ మొదటి సమావేశం నుంచి ఈ పార్టీ దేశ ప్రజాస్వామ్య ప్రయాణంలో, రాజకీయ పరిణామంలో ఒక మూలస్తంభంగా నిలిచింది. ఈ సందర్భంగా ఈ రోజు ఇందిరాభవన్‌లో స్నేహపూర్వక వాతావరణంలో వేడుకలు జరిగాయి" అని ఎక్స్‌లో శశిథరూర్ పోస్ట్ చేశారు.
అసలేంటి వివాదం?
శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి చెందిన పాత ఫొటోను దిగ్విజయ్ సింగ్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆరెస్ఎస్‌లో సామాన్య కార్యకర్త నుంచి ప్రధానిగా మోదీ ఎదిగిన విధానాన్ని ఆయన ప్రశంసించారు. ఇది బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు ఉన్న సంస్థాగతమైన శక్తి అని కొనియాడారు. దీంతో వివాదం చెలరేగింది. హస్తం పార్టీ నేతలు ఆయనపై మండిపడ్డారు. అయితే ఈ విషయంపై దిగ్విజయ్ ఆదివారం యూటర్న్ తీసుకున్నారు. శనివారం నాటి తన వ్యాఖ్యలపై స్పందించమని విలేకరులు అడిగినప్పుడు, ప్రతి సంస్థకు బలోపేతం అవసరమని అన్నారు.
"50 సంవత్సరాలుగా నేను కాంగ్రెస్ పార్టీతో ఉన్నాను. నేను అసెంబ్లీలో, పార్లమెంటు, పార్టీలో ఈ మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాడాను. నాకు ఆర్ఎస్ఎస్, బీజేపీ సిద్ధాంతంతో ప్రాథమిక విభేదాలు ఉన్నాయి. నేను ఆ సిద్ధాంతాలకు వ్యతిరేకం. ఆర్ఎస్ఎస్, బీజేపీకి వ్యతిరేకంగా పోరాడాను. పోరాడుతూనే ఉంటాను" అని దిగ్విజయ్ సింగ్ తెలిపారు.

**'ఆ పోస్టును బీజేపీ వక్రీకరిస్తోంది'**

ఇదిలా ఉండగా, కాంగ్రెస్ నాయకురాలు సుప్రియా శ్రీనాతే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దిగ్విజయ్ పోస్ట్ ఉద్దేశాన్ని బీజేపీ వక్రీకరిస్తోందని తాను భావిస్తున్నానని అన్నారు. ద్వేషాన్ని వ్యాప్తి చేసే, మహాత్మా గాంధీని చంపిన గాడ్సే నుంచి ప్రేరణ పొందే సంఘ్ నుంచి తాము ఏమీ నేర్చుకోవాల్సిన అవసరం లేదన్నారు. బ్రిటిష్ పాలకుల అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్య పోరాటం చేసిందని గుర్తు చేశారు. స్వాతంత్ర్య పోరాటాన్ని ఒక ప్రజా ఉద్యమంగా మార్చిందని తెలిపారు. తాము ఎవరి నుంచీ ఏమీ నేర్చుకోవాల్సిన అవసరం లేదని, బదులుగా ఇతరులు తమ నుంచి నేర్చుకోవాలని ఎద్దేవా చేశారు. మరోవైపు, తమ పార్టీ మూలాలు చాలా బలంగా ఉన్నాయని, వాటిని ఎప్పటికీ తుడిచిపెట్టలేరని కాంగ్రెస్ నేత రాజీవ్ శుక్లా అభిప్రాయపడ్డారు.

# పోలీస్ శాఖలో భారీ మార్పులు

**మొదటి పేజీ తరువాయి**

ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు షాద్‌నగర్ చేవెళ్ల మహేశ్వరం జోన్‌ను కలుపుతూ నూతన కమిషనరేట్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**హైదరాబాద్ కమిషనరేట్‌లో..**

పోలీస్ కమిషనరేట్ల మార్పులో భాగంగా శంషాబాద్ జోన్ కొత్తగా హైదరాబాద్ కమీషనరేట్ పరిధిలో కలిపారు. దీంతోపాటు రాజేంద్రనగర్ జోన్ కూడా ఈ కమిషనరేట్లో కలిపారు. దీంతో గోల్కొండ జోన్, చార్మినార్ జోన్ ఖైరతాబాద్ జోన్, రాజేంద్రనగర్ జోన్, సికింద్రాబాద్ జోన్, శంషాబాద్ జోన్లు హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఉన్నాయి. ఇప్పటివరకు ఉన్న ప్రధాన నాలుగు జో తో కలిపి మరో రెండు జోన్లు పెరగడంతో హైదరాబాద్ కమిషనరేట్ పరిధి మరింత పెరగనుంది.

**సైబరాబాద్ కమిషనరేట్‌లో..**

మరోవైపు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో కూడా భారీగా మార్పులు జరిగాయి. ఈ కమిషనరేట్ పరిధిలో శేర్లింగంపల్లి కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్లు ఉండగా మొయినాబాద్ నుంచి పటాన్‌చెరు వరకు షేర్ లింగంపల్లి జోన్‌లో కలిపారు. మాదాపూర్‌లో కూకట్‌పల్లి జోన్లో కలిపారు. కుత్బుల్లాపూర్ యధాతధంగా ఉంది.

**రాచకొండ కమిషనరేట్..**

ఇక రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎల్బీనగర్ మల్కాజ్‌గిరి ఉప్పల్ జోన్‌లు ఉన్నాయి. ఇంతకుముందు ఈ కమిషనరేట్ పరిధిలో ఉన్న యాదాద్రి జిల్లా ప్రాంతాలను యాదాద్రి జిల్లా ఎస్పీ పరిధిలోకి మార్చారు. మరోవైపు మహేశ్వరం జోన్ షాద్ నగర్ చేవెళ్ల జోన్లను కలుపుతూ ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌గా ఏర్పాటు చేసినందుకు కసరత్తు జరుగుతుంది.

# జీ+2 పద్ధతిలో పేదలకు ఇళ్లు

**మొదటి పేజీ తరువాయి**

స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిందని గుర్తు చేశారు. ఒకపక్క ఏరు.. మరోపక్క చెరువుతో మధిర పట్టణం విస్తరణ సమస్యను ఎదుర్కొంటోందని, ప్రజలు మాత్రం మధిరలో నివసించేందుకు పోటీ పడుతున్నారన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశాం, భూ సేకరణకు నిధులు కూడా కేటాయించామని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యత లేకపోతే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం.. సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు ఉంటాయని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.వర్షం రాగానే కరెంటు స్తంభాలపై చెట్లు పడి విద్యుత్ సరఫరా నిలిచిపోయి ఇబ్బందులు తలెత్తుతున్నాయి.. ఈ సమస్యను పరిష్కరించేందుకు అండర్ గ్రౌండ్ కేబుల్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నట్టే మధిర పట్టణంలోని పేదలు నివసించడానికి G+2 టవర్స్‌తో హౌసింగ్ కాలనీ నిర్మించబోతున్నాం, త్వరలోనే ఈ కార్యక్రమానికి భూమి పూజ చేస్తానని డిప్యూటీ సీఎం వివరించారు. మధిర పట్టణం మన అందరిదీ.. పట్టణానికి సమీపంలో అమరావతి నగరం, బందరు పోర్టు, రైల్వే లైన్ ఉండటంతో వస్తువులన్నిటినీ సులభంగా రవాణా చేసుకునే అవకాశం ఉందని వివరించారు.

# ఐ బొమ్మ రవి కేసులో కీలక పరిణామం.. సీన్‌లోకి మరో వ్యక్తి ఎంట్రీ



**హైదరాబాద్, డిసెంబర్ 28 (నినాదం):**

తెలుగు సినీ ప్రపంచంలో సంచలనంగా మారిన ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవి , కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసు దర్యాప్తులోకి మరో వ్యక్తి వచ్చి చేరారు. ప్రహ్లాద్ అనే వ్యక్తిని తాజాగా పోలీసులు విచారించారు. ప్రహ్లాద్ వెల్లేల పేరిట ఇమ్మడి రవి పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ప్రహ్లాద్ డాక్యుమెంట్లను ఇమ్మడి రవి దొంగలించి ఆయన పేరుతో వీటిని తీసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రహ్లాద్ తన రూమ్ మేట్ అని గతంలో రవి పోలీసులకు చెప్పారు. దీంతో బెంగళూర్ నుంచి ప్రహ్లాదన్ ను పిలిపించిన పోలీసులు.. ప్రస్తుతం తమ కస్టడీలో ఉన్న రవి ఎదుటే ప్రహ్లాద్ ను విచారించారు. అయితే ఇమ్మడి రవి ఎవరో తనకు తెలియదని, తన పేరుతో రవి పాన్ కార్డు, లైసెన్స్ తీసుకున్నట్లు తెలిసి షాక్ కు గురయ్యానని ప్రహ్లాద్ చెప్పినట్లు తెలుస్తోంది. కాగా ప్రహ్లాద్ ప్రస్తుతం బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. కాగా రేపటితో ఇమ్మడి రవి పోలీసు కస్టడీ ముగియనుంది. ఈకేసులో దర్యాప్తులో కొత్త కొత్త అంశాలు తెరపైకి వస్తుండటంతో దర్యాప్తు ముగిసే నాటికి ఈ కేసు ఇంకెన్ని మలుపులు తిరుగుతుందో చూడాలి.



# తెలంగాణ బంధమే మన సంఘ నిర్మాణం

**మొదటి పేజీ తరువాయి**

అందుకు నిదర్శనంగా నిలిచిందనీ అల్లం అన్నారు. ఈ సందర్భంగా యాదగిరి గుట్టలో ఆదివారం జరిగిన రాష్ట్రం కమిటీ సమావేశం పలు తీర్మానాలు చేసింది. వాటి వివరాలు. సోమవారం నుండి అసెంబ్లీ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో 252పై రాష్ట్ర వ్యాప్తంగా టియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో మంత్రులను, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలిసి ఈ నెల 30వ తేదీ నుంచి వచ్చే నెల 1వ తేదీ వరకు వినతిపత్రాలు ఇవ్వాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం తీర్మానించిందనీ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ప్రకటించారు. యాదగిరిగుట్ట పట్టణంలో ఆదివారం టియూడబ్ల్యూజే (హెచ్-143) రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీవో నంబర్ 252పై ఇప్పటికే జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు తెలిపిన నేపథ్యంలో దశల వారిగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని ఏకగ్రీవంగా కమిటి నిర్ణయించన్నారు. ఇందులో భాగంగానే ప్రజా ప్రతినిధులకు మొదటగా వినతి పత్రాలు ఇచ్చి, అసెంబ్లీలో వారు చర్చించే విధంగా ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించామన్నారు. జీవో 252 కారణంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్య కార్యాచరణ చేపట్టాలని నిర్ణయిస్తూ, ప్రభుత్వంతో చర్చల ద్వారానే సమస్యకు పరిష్కారం రావాలని, లేనిపక్షంలో పోరాట మార్గాన్ని అనుసరిస్తామన్నారు. వచ్చే ఏడాది మార్చి నెలలో రాష్ట్ర స్థాయి పూర్తి కమిటీ నిర్మాణంతో పాటు రాష్ట్ర మహాసభ నిర్వహించనున్నట్లు, 'తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ ట్రస్ట్' ప్రారంభం కూడా ఎజెండాలో ఉందని ప్రకటించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్ మాట్లాడుతూ, జీవో 252ను స్పష్టత లేకుండా జర్నలిస్టు యూనియన్లతో సంప్రదింపులు జరపకుండా విడుదల చేశారని ఆరోపించారు. గతంలో జీవో 239 రూపకల్పన సమయంలో నిపుణుల కమిటీ సూచనల మేరకు డెస్క్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తాజా జీవో 252లో ఆ స్ఫూర్తి పూర్తిగా లోపించిందన్నారు. ప్రస్తుత నిబంధనల కారణంగా సుమారు 13 వేల అక్రిడేషన్ కార్డులు రద్దయ్యే పరిస్థితి ఏర్పడుతోందని, ఇది జర్నలిస్టుల వృత్తి భద్రత, జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. అక్రిడేషన్ కార్డుల దుర్వినియోగంపై కఠిన చర్యలు అవసరమేనని, అయితే నిజమైన జర్నలిస్టులకు ఎలాంటి అన్యాయం జరగకూడదని వారు స్పష్టం చేశారు. నాలుగు ప్రధాన జర్నలిస్టు యూనియన్ల అభిప్రాయాలను పక్కనపెట్టి నిర్ణయాలు తీసుకోవడం ద్వారా ప్రెస్ అకాడమీ పాత్రపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ హాజారీ, కోశాధికారి యోగానంద్, రాష్ట్ర టెంజు అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, కార్యదర్శి ఏ.రమణ కుమార్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్, తిరుపతి నాయక్, రాష్ట్ర నాయకులు గుండు ముత్తయ్యగౌడ్, సుధాకర్, లెనిన్ తో పాటు అన్ని జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జర్నలిస్టులు హాజరయ్యారు.

# రేవంత్ పాలనతో పాలమూరులో మళ్లీ వలసలు

**మొదటి పేజీ తరువాయి**

నాగర్ కర్నూల్ జిల్లా పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు ఉపసర్పంచుల సన్మాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం గులాబీమయంగా మారింది పార్టీ శ్రేణులతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు నినాదాలతో హోరెత్తించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరును మళ్లీ వలస జిల్లాగా మార్చారని పాలమూరు ప్రాజెక్టులను పండబెట్టి జిల్లాను ఎండబెట్టారని విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వంలో పాలమూరు ప్రాజెక్టులు 90 శాతం పనులు పూర్తి చేశారని గుర్తు చేశారు. పిలిచిన టెండర్లను రద్దు చేసి ప్రాజెక్టును పండబెట్టి పాలమూరును ఎండబెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నీటి కేటాయింపుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీ పడుతున్నారని ఆరోపించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును కాపాడుకొని రైతన్నలకు అండగా నిలబడేందుకు తెలంగాణ నీటి వాటాల ప్రయోజనాలను కాపాడేందుకే కేసిఆర్ మరోసారి ఉమ్మడి పాలమూరు గడ్డపై మరో పోరాటానికి సిద్ధమయ్యారని కేటీఆర్ స్పష్టం చేశారు. పాలమూరు గడ్డపై కేసీఆర్ మహాసభను విజయవంతం చేయడానికి పాలమూరు బిడ్డలంతా అండగా నిలవలని విజ్ఞప్తి చేశారు. రేవంత్ రెడ్డికి కమిషన్ల మీద ఉన్న ప్రేమ రైతుల మీద లేదని విమర్శించారు. పెద్ద ఎత్తున ప్రజలు కెసిఆర్ ను కోరుకుంటున్నారని అన్నారు. తెలంగాణలో ప్రస్తుతం రైతుబంధు పోయి రేవంత్ రాబందు పాలన వచ్చిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులు యూరియా బస్తాల కోసం చెప్పులు క్యూ లైన్ లో పెట్టి నిలవల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్కు రైతుల పట్ల ప్రేమ లేదని కెసిఆర్ ఉన్నప్పుడు రైతులు యూరియా ఎన్ని బస్తాలు కావాలంటే అన్ని బస్తాలు ఇచ్చారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి కి ఎప్పుడు కెసిఆర్ పై ఏడుపే తప్ప రైతులపై ధ్యాస లేదని



అన్నారు దమ్ముంటే కేసీఆర్ మీద ఏడుపు కాదు రైతులకు యూరియా బస్తాలు దొరికేలా చేస్తా అని శపథం చేయాలన్నారు. ఇచ్చిన 420 హామీలను తప్పకుండా నెరవేరుస్తానని శపథం చేయాలని అన్నారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇప్పుడు తెలంగాణ ప్రజలందరినీ మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షంగా హామీలపై ప్రశ్నిస్తే రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశామని వైకుంఠధామాలు డంపింగ్ యార్డులు నిర్మాణం చేసి ప్రతి గ్రామాన్ని దేశానికే ఆదర్శవంతంగా తీర్చిదిద్దామని ఉత్తమ పంచాయతీ అవార్డులు 30% శాతం తెలంగాణకే వచ్చాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి పడకేసిందని రేవంత్ రెడ్డి పాలనలో ట్రాక్టర్లలో డీజిల్ లేదని వీధిలైట్లు కూడా వెలగడం లేదని గ్రామ అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. కేటీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే చేస్తున్న అడ్డగోలు వ్యాఖ్యలపై కేటీఆర్ మరోసారి స్పందించారు. నేను ఆంధ్రాలో చదివితే నీకు నొప్పి అయితే నీ అల్లుడుది భీమవరం కాదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి భీమవరం బుల్లబ్బాయి పేరు సరిపోతుందని ఎద్దేవా చేశారు. కెసిఆర్ 1984లోనే ఎమ్మెల్యే అయినా జీవితంలో దారి తప్పకుండా చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని క్రమశిక్షణతో పెంచినందుకు ఎమ్మెస్ బయోటెక్నాలజీ ఎంబీఏ డిగ్రీలు పూర్తి చేసుకున్నానని గుర్తు చేశారు. కేటీఆర్ ను రేవంత్ రెడ్డి అవహేళనగా మాట్లాడుతున్న తీరుకు స్పందిస్తూ మన ఇంట్లో మన పని మనం చేసుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. సర్పంచ్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కళ్ళు తెరిచే విధంగా ప్రజలు తీర్పునిచ్చారని ఇక ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడిస్తేనే వాళ్లకు బుద్ధి వస్తుందని అన్నారు. జిల్లా పరిషత్ మున్సిపల్ ఎన్నికలు సెమీఫైనల్గా అసెంబ్లీ ఎన్నికలు ఫైనల్ అని అన్నారు. కాంగ్రెస్ ఎక్కడ ఉంటుందో అక్కడ ప్రోగ్రెస్ ఉండదన్నారు. ఇంకా రెండేళ్ళే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ఆ తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే పల్లెలు మళ్ళీ పచ్చబడతాయని లక్ష్మీ కళ వస్తుందని అన్నారు. బంగారం లాంటి రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి నాశనం చేస్తున్నారని 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అద్భుతమైన కార్యక్రమాలు పరిపాలన వలన రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఎకరం 150 కోట్లకు చేరిందని ఆ భూములపై రేవంత్ రెడ్డి కన్ను పడిందని ఆరోపించారు. 5 లక్షల కోట్లు కొల్లగొట్టేందుకు రేవంత్ రెడ్డి హెల్త్ పాలసీ తెచ్చాడని ఆరోపించారు. లగిచర్ల లో గిరిజనుల భూములు లాక్కుంటే అడ్డుకున్నది బిఆర్ఎస్ పార్టీ అని గుర్తు చేశారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ఎంత దోపిడీ చేసిన బీజేపీ మాట్లాడదని బిజెపి పార్టీ కాంగ్రెస్ను విమర్శించదని కాంగ్రెస్ పార్టీ నేతలు బిజెపిని విమర్శించారని అందుకే రెండు సంవత్సరాల కాలంలో బిజెపి పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు అమలు వైఫల్యాన్ని మోసాన్ని ఎప్పుడు ప్రశ్నించలేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా బిజెపిని విమర్శించకుండా కేవలం బిఆర్ఎస్ పార్టీని మాత్రమే విమర్శిస్తున్నారని ఇద్దరూ కలిసి రాష్ట్రాన్ని దోపిడీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వీరి చీకటి స్నేహాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రజలంతా కేసిఆర్ ను ముఖ్యమంత్రి కావాలని ఎదురు చూస్తున్నారని అన్నారు. నూతనంగా గెలిచిన సర్పంచులకు ఉపసర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు నాయకులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL. SENIR CIVIL JUDGE cum ADDL. CHIEF JUDICAL MAGISTRATE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT KUSHAIGUDA
O.S.No.893 of 2025

Between:-
Jonnapally Padma Rao & others ...Plaintiffs
And
The Tahsildar & another ...Defendants

To,
The all concerned

Whereas, the above said plaintiffs have instituted the above suit for declaration of legal heirs to "A" schedule of property i.e. house bearing No.2-5-75 (Old), 2-6-77 (New), consisting Ground Floor and First Floor, in Gramakantam, admeasuring 318 sq. yards or 265.87 sq. meters, situated at Uppal Old Village and Mandal, Uppal Circle, GHMC, the then R.R. District, now in Medchal Malkajgiri District, and also for "B" schedule of property i.e. a plot No.411, admeasuring 100 sq. yards equivalent to 83.61 sq. meters, situated at Survey No.102/A, 103, 104/A, 105/RU, and 137/A, JAYARAMA ESTATES "MINI CITY" (CHANDANA VANAM) Dilawarur Rev. Village of Alair Mandal, the then Nalgonda District, Now in Yadadri Bhuvanagiri District, in their favour.

Therefore, you are hereby summoned to appear before the Hon'ble II Addl. Sr. Civil Judge cum Addl. Chief Judicial Magistrate, Medchal Malkajgiri District, at Kushaiguda, in person or by an advocate on 31st December, 2025 at 10:30 AM to answer the same, failing which the above matter will be heard and disposed of in your absence.

// BY ORDER OF THE COURT //

KONDA SRINIVAS
Advocate
Off.:3-3-222, LBNagar,
Hyderabad, Telangana.
Pin Code:500074
M:9030923923

# 'శ్రీచైతన్య' ఉద్యోగుల స్పోర్ట్స్ ఉత్సవ్ 2025

**విజయవంతంగా విజేతలకు బహుమతి ప్రధాన మహోత్సవం**

**మియాపూర్ శ్రీచైతన్య క్యాంపస్, కళ్యాణ్ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహణ**





**హైదరాబాద్, డిసెంబర్ 28 (నినాదం) :** ఆసియా ఖండంలోనే అతిపెద్ద విద్యావ్యవస్థ, శ్రీచైతన్య విద్యాసంస్థలు నిర్వహించిన స్పోర్ట్స్ ఉత్సవ్ 2025 క్రీడల మహోత్సవం విజయవంతంగా ముగిసింది. హైదరాబాద్ లోని అన్నీ బ్రాంచీలలోని వేలాదిమంది అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది 12 జోన్లుగా వివిధ శాఖలకు ప్రాతినిధ్యం వహిస్తూ అథ్లెటిక్స్, ఇండోర్-అవుట్ డోర్ గేమ్స్, రిక్రియేషనల్ అంశాలలో తమ ప్రతిభను ప్రదర్శించారు. సిబ్బందిలో పోటీతత్వం, జట్టు భావన, నాయకత్వ లక్షణాలను వెలికితీసే ఈ క్రీడా వేడుక అందరి ప్రశంసలను అందుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో క్రికెట్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, క్యారమ్, చెస్, పికెట్ బాల్ వంటి విభాగాలలో రాణించిన విజేతలకు మెడల్స్, ట్రోఫీలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ బొప్పన, డైరెక్టర్లు శ్రీధర్, టి. నాగేంద్ర కుమార్ హాజరై విజేతలను అభినందిస్తూ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సుష్మ మాట్లాడుతూ బోర్డ్ ఎగ్జామ్స్ పాటు IIT-JEE, NEET, Olympiad లలో ఆలిండియా అగ్రగామిగా ఉన్న శ్రీచైతన్యలో విద్యతో పాటు శారీరక వికాసానికి కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నామనీ, క్రీడల ద్వారా క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు, ఓర్పు వంటి జీవితంలో అత్యవసరమైన విలువలను విద్యార్థులు నేర్చుకుంటారని, ఇందుకు స్ఫూర్తిగా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి ఈ క్రీడా పోటీలనూ నిర్వహంచామని తెలిపారు. ఈ పోటీలు ప్రతి సంవత్సరం కొనసాగుతామని అన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల అంతటా విద్యార్థుల మానసిక శారీరాకాభివృద్ధికి అత్యుత్తమ వాతావరణాన్ని అందించేదుకు శ్రీ చైతన్య ఎల్లప్పుడు కృషి చేస్తుందని ఆమె వివరించారు. విద్యార్థులు విద్యలోను, క్రీడల్లోను , జీవితంలోనూ.. విజేతలుగా ఎదగాలనే ప్రేరణతో ముందుకు సాగాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం ఇంతగా విజయవంతం అవ్వటానికి కారకులైన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం జాతీయగీతంతో ముగిసింది.

SHRIRAM Finance

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

### డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేది: 31.05.2020 | డిమాండ్ నోటీసు తేది: 20.11.2025 |
|---|---|---|
| **(1) కేశవ రావు బుసిమి @ అలియాస్ కేశ్వావ రావు, తండ్రి: వెంకట రెడ్డి @ అలియాస్ వెంకట్ రెడ్డి,** వయస్సు 44 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: చిరునామా-1: ఇంటి నెం. 13-211, ఎస్ ఆర్ ఆర్ టౌన్‌షిప్, ఆదర్శ నగర్, రాజ రాజేశ్వరి అపార్ట్‌మెంట్ దగ్గర, మీర్‌పేట్, సరూర్‌నగర్, హైదరాబాద్, 500093, చిరునామా-2: ఇంటి నెం. 3-55, బి ఆర్ నగర్, వేగివారిపాలెం, రాజోల్, పొన్నమండ, తూర్పు గోదావరి-533248, బి/ఓ: "కేశవ జెంట్స్ టైలర్స్" యొక్క యజమాని, నెం. ప్లాట్ నెం: 38, వెంకటేశ్వర కాలనీ, జిల్లెలగూడ, హైదరాబాద్, 9951750801. **(2) శ్రీని కుమారి బుసిమి, భర్త: కేశవ రావు బుసిమి,** వయస్సు 40 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం. 13-211, ఎస్ ఆర్ ఆర్ టౌన్‌షిప్, ఆదర్శ నగర్, రాజ రాజేశ్వరి అపార్ట్‌మెంట్ దగ్గర, మీర్‌పేట్, సరూర్ నగర్, హైదరాబాద్, 500093, చిరునామా-2: ఇంటి నెం. 3-55, బి ఆర్ నగర్, వేగివారిపాలెం, రాజోల్, పొన్నమండ, తూర్పు గోదావరి-533248, 9010333152. **(3) ఇందిరా బోనాల, భర్త: జాబ్ కరుణాకర్ పాల్ రాజు ఎస్,** వయస్సు 50 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ప్లాట్ నెం: 15 & 16, ఫ్లాట్ నెం. 501, టిసిఆర్ టవర్స్, టిఆర్ఆర్ టౌన్ షిప్, మీర్‌పేట్, హైదరాబాద్-500097, బి/ఓ: "కంప్యూటేషన్ స్టేట్‌మెంట్ ఆఫ్ జిఎన్ఆర్ ఫ్యాబ్రికేషన్స్" యొక్క యజమాని, నెం. ఫ్లాట్ నెం. 401, కృష్ణా రెడ్డి కాంప్లెక్స్, బాలాపూర్ క్రాస్ రోడ్, రంగారెడ్డి, 9346736357 ....**రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు** | రావలసిన బకాయి మొత్తం రూ. 39,57,545/- | రుణము మొత్తం రూ. 10,00,000/- |

**CHKDPTF1903220003 - స్థిరాస్తి యొక్క వివరణ:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, తూర్పు గోదావరి జిల్లా, రాజోల్ మం॥, వేగివారిపాలెం గ్రామపంచాయతీ, కాదలి గ్రా॥ వద్ద బ్లాక్ నెం. 1, సర్వే నెం. 313/1 భాగంలో ఉన్న భూమి విస్తీర్ణము ఎ. 0-03 సెంట్లు లేదా 146 చ॥గ॥లు లేదా 122.64చ॥మీ॥లతో ఇంటి నెం. 1-30 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** పల్లి సరళ కుమారి భవనము, **పడమర:** కాకర్ల దానియేలు స్థలం & భవనము, **ఉత్తరం:** క్యార్యనిర్వాహకుడి స్థలం, **దక్షిణం:** ఎంఒడి ప్రకారం: పంచాయతీ సిమెంటు రోడ్డు, వాస్తవానికి: 22'-0" వెడల్పు సి సి రోడ్డు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

**తేది: 28.12.2025** — అధీకృత అధికారి
**ప్రదేశం: హైదరాబాద్ & తూర్పు గోదావరి** — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# ప్రజలు అభివృద్ధి సంక్షేమానికే పెద్దపీట వేశారు

**సర్పంచ్ ఎన్నికలే నిదర్శనం : సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి**





**ధర్మపురి ప్రతినిధి డిసెంబర్ 28 ( నినాదం) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో చెరగని స్థానాన్ని సంపాదించాయని స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలే దీనికి నిదర్శనం అని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం ధర్మపురి పట్టణంలోని లక్ష్మీనరసింహ గార్డెన్స్‌లో నియోజకవర్గ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమం సమావేశ కార్యక్రమంలో జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు నందయ్య కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్ అభ్యర్థులకు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందుతున్నాయని వాటి ద్వారా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పై నమ్మకం విశ్వాసం పెరిగిందని అన్నారు. 70 శాతం కు పైగా సర్పంచ్ స్థానాలు సాధించామని ప్రజలు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విజయఢంకా మోగించారన్నారు. ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేర్చడంతో పాటు పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలు అమలు చేపట్టాలని కృషి చేస్తోందని తెలిపారు. స్థానిక ఎన్నికల ఫలితాల తర్వాత రాజకీయంగా ఉనికే కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు అసహనంతో, విచక్షణ రాహిత్యంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. విచక్షణ కోల్పోయిన కేటీఆర్ అవాక్కులు చవాక్కులు మాట్లాడుతున్నారని కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సభాముఖంగా హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు నిజాలు మాట్లాడితే తట్టుకునే స్థితిలో బీఆర్ఎస్ పార్టీ లేదని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమిని ముందే ఊహించిన బీఆర్ఎస్ నాయకత్వం,పోలింగ్ రోజు బీజేపీకి ఓటేయాలని పరోక్షంగా ప్రచారం చేసిందని, ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కాళేశ్వరం ప్రాజెక్టుకు మళ్లించడం ద్వారా దళిత, గిరిజన వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిధుల మళ్లింపుపై త్వరలో ఆశాఖ మంత్రిగా సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతున్నాయని, సర్పంచ్‌లు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. సర్పంచ్‌ల ఎన్నికల విధంగానే రాబోయే ఎన్నికల్లో మరింత ఘన విజయాలు సాధిస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. సర్పంచ్ సన్మాన కార్యక్రమం కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం కోసం కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. సన్మాన కార్యక్రమానికి ముందు పార్టీ శ్రేణులు పటేల్ విగ్రహం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి నంది చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.
ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ సర్పంచులు ఉపసర్పంచులు మరియు వార్డ్ మెంబర్లు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

SHRIRAM Finance

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

### డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేది: 31.12.2011 | డిమాండ్ నోటీసు తేది: 22.11.2025 |
|---|---|---|
| **(1) రవి కట్టగురి, తండ్రి: ఎస్తారి @అలియాస్ ఇస్తారి కట్టగురి,** వయస్సు: 50 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: చిరునామా-1: ఇంటి నెం. 239, సచివాలయ నగర్, వనస్థలిపురం, హైదరాబాద్-500074, చిరునామా-2: నెం. 11-3-215/2, ఫ్లాట్ నెం. 4-302 (లేదా) 11-3-215/1/302, రాజ్ భారతి అపార్ట్‌మెంట్స్, రోడ్ నెం. 7, వెంకటేశ్వర కాలనీ, సరూర్ నగర్, హైదరాబాద్-500035, బి/ఓ.: "మెస్సర్స్ రవిచంద్ర మెడి వరల్డ్" యొక్క యజమాని, నెం. షాప్ నెం: 1, 2, 3, రంజీత్ టవర్స్, సుష్మా థియేటర్ దగ్గర, వనస్థలీపురం, హైదరాబాద్, 9848840343. **(2) చంద్ర శేఖర్ గజం, తండ్రి: దశరథ @ అలియాస్ దశరథ,** వయస్సు: 49 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: చిరునామా-1: ఎస్2-సి-69, వనస్థలిపురం, ఎన్.జి.ఓ. కాలనీ, ఎల్‌బి నగర్, రంగారెడ్డి-500070, చిరునామా-2: నెం. 11-3-215/1/301, రోడ్ నెం: 7, వెంకటేశ్వర కాలనీ, సరూర్ నగర్, హైదరాబాద్-500035, చిరునామా-3: నెం. 7-11, పుట్టపాక, (మం॥) నారాయణపూర్, (జిల్లా) యాదాద్రి-భువనగిరి-508253, 9705655944 ....**రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు** | రావలసిన బకాయి మొత్తం రూ. 86,09,300/- | రుణము మొత్తం రూ. 12,00,000/- |

**CTFVANAS0000763 - స్థిరాస్తి యొక్క వివరణ: షెడ్యూల్ "ఎ":** రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ ఎస్ఆర్ఓ క్రింద, ఎల్.బి. నగర్ సర్కిల్, జిహెచ్ఎంసి క్రింద, సరూర్‌నగర్ గ్రా॥ మరియు మం॥, రోడ్ నెం. 7, వెంకటేశ్వర కాలనీ వద్ద బ్లాక్ నెం. 4, వార్డు నెం. 11 క్రింద, సర్వే నెం. 27లోని ప్లాట్ నెం. 38 పై ఉన్న 437.77 చ॥గ॥లలో 15 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న భూమిలో దామాషా ప్రకారం అవిహాజ్యవాటాతో పాటు 1000 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలు, బాల్కానీలు కలుపుకొని) కలిగిన రాజ్ భారతిలోని 3వ అంతస్తులో నివాస ఫ్లాట్ నెం. 302 భాగము యావదాస్తి. **మొత్తం భూమి సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 39, **పడమర:** ప్లాట్ నెం. 37, **ఉత్తరం:** పొరుగువారి భూమి, **దక్షిణం:** 30 వెడల్పు రోడ్డు. **మొత్తం ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు:** ఫ్లాట్ నెం. 301, **పడమర:** ఖాళీ ప్రదేశం, **ఉత్తరం:** కారిడార్, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

**తేది: 28.12.2025** — అధీకృత అధికారి
**ప్రదేశం: హైదరాబాద్ & యాదాద్రి-భువనగిరి** — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# జయశంకర్ భూపాలపల్లిలో పెద్దపులి సంచారం

**జడలపేట శివారులో ఎద్దుపై దాడి...?**







**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** గత పది రోజులుగా పెద్దపల్లి జిల్లాలో కలకలం రేపిన పెద్దపులి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడవుల్లోకి ప్రవేశించినట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో జిల్లాలోని పశువులపై దాడిచేసిన సంఘటన మరువక ముందే మరో పెద్దపులి సంచరిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం జడలపేట గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఆదివారం ఉదయం ఒక ఎద్దుపై పులి దాడి చేసి చంపేసినట్లు ప్రచారం జరుగుతోంది, ఈ క్రమంలో స్థానికులు పులి అడుగులను గుర్తించి అటవీశాఖ అదికారులకు సమాచారం అందించారు. శివారు ప్రాంతంలోని పెద్దపులి వచ్చిందనే ప్రచారంతో చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భయంతో వణికిపోతున్నా రు. ఏజెన్సీ గ్రామాలైన జడల్ పేట్, గాంధీనగర్,భీష్మ నగర్, రామచంద్రపూర్, గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ క్రమంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, కోరారు. అటవీశాఖ అధికారులు సైతం పులి అడుగులను గుర్తించే పనిలోనిమగ్నమయ్యారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..**
**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో పెద్దపులి సంచారం జరిగినట్లు సమాచారం అందిందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, తెలిపారు. చిట్యాల మండలం జడల్‌పేట శివారు భీష్మ నగర్ ప్రాంతంలో పెద్దపులి ఎద్దుపై దాడి చేసి చంపిన ఘటన చోటుచేసుకుందని తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో స్థానిక ప్రజలు భయాందోళనకు గురికావద్దని, ఆందోళన చెందవద్దని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు రాత్రి సమయాల్లో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఒంటరిగా అడవుల వైపు లేదా పొలాల వైపు వెళ్లవద్దని, పెద్దపులి కదలికలపై అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పోలీసు శాఖ నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కదలికలు గమనించినా వెంటనే పోలీస్ స్టేషన్‌కు లేదా అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజల భద్రతకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని, పరిస్థితి పూర్తిగా నియంత్రణలోకి వచ్చే వరకు అవసరమైన పోలీస్ బందోబస్తు కొనసాగిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**కమిషనరేట్ వ్యాప్తంగా 44 చోట్ల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**

**డీజేలు, బాణాసంచాపై పూర్తి నిషేధం.. డ్రగ్స్ వాడితే జైలుకే**

**పోలీస్ కమీషనర్ సీపీ గౌస్ ఆలం ఐపీఎస్**



**కరీంనగర్, డిసెంబర్ 28(నినాదం) :** నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా డిసెంబర్ 31 రాత్రి ప్రత్యేక ఆంక్షలు అమలులో ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

**ప్రధాన నిబంధనలు భద్రతా చర్యలు:**

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు: కమిషనరేట్ వ్యాప్తంగా 44 ప్రాంతాల్లో (మున్సిపల్ పరిధిలో 33 చోట్ల) డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, వారి వాహనాలను వెంటనే సీజ్ చేస్తాం. ప్రతి పాయింట్ వద్ద 8-10 మంది సిబ్బంది బ్రెత్ అనలైజర్లు, బాడీ వార్న్ కెమెరాలతో విధుల్లో ఉంటారు.
నిషేధిత ప్రాంతాలు.. డిసెంబర్ 31 రాత్రి కరీంనగర్ లోయర్ మానేరు డ్యామ్ కట్ట, తీగల వంతెన పైకి వెళ్లడం, అక్కడ వేడుకలు నిర్వహించడం పూర్తిగా నిషేధించడమైనది. ఈ ప్రాంతాల్లో నిరంతరం పోలీస్ పెట్రోలింగ్ కొనసాగుతుంది.అన్నారు. డ్రగ్స్ పై నిఘా: నగర శివార్లలోని గెస్ట్ హౌస్‌లు, ఫాంహౌస్‌లపై ప్రత్యేక నిఘా ఉంచాం. డ్రగ్స్ వాడకాన్ని గుర్తించేందుకు నార్కో టీమ్స్, శిక్షణ పొందిన జాగిలాలు , డ్రగ్ డిటెక్ట్ కిట్లను ఉపయోగిస్తాం. పట్టుబడిన వారిపై చట్టం ప్రకారం కఠిన కేసులు నమోదు చేస్తాం. మహిళా భద్రత: వేడుకల సమయంలో మహిళలను వేధించే ఆకతాయిల ఆట కట్టించేందుకు షీ టీమ్స్ నిరంతరం పర్యవేక్షిస్తాయి. ముఖ్య ప్రాంతాల్లో ఫుట్ పెట్రోలింగ్, పికెట్స్ ఏర్పాటు చేస్తున్నాం. నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు తమతో పాటు ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించవద్దు. మద్యం మత్తులో వాహనాలు నడిపి అమాయకుల ప్రాణాలు తీయకండి. పోలీసులకు సహకరించి, ప్రశాంతమైన వాతావరణంలో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకండి అని సీపీ గౌస్ ఆలం కోరారు.

## అంగన్వాడీలో వార్డు సభ్యులు..
# పేరెంట్స్ శ్రమదానం..!



**పాలేరు డిసెంబర్ 28 ( నినాదం) :** స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో పేరుకపోయిన చెత్తచెదారం.అడవిని తలపించేలా చెట్లు ఏపుగా పెరిగాయి.మండల కాంగ్రెస్ నాయకురాలు పసుపులేటి శ్రీలత సూచన మేరకు శ్రమదానం నిర్వహించారు.నేలకొండపల్లి మేజర్ పంచాయతీ లోని ఎస్సీ, బీసీ కాలనీ 13,14 వార్డు పరిధిలోని అంగన్వాడీ కేంద్రం లో పారిశుద్ధ్యం లోపించింది.కాలనీ వాసులు కాంగ్రెస్ నాయకురాలు పుసుపులేటి శ్రీలత కు విషయం ను అందించారు.ఈ మేరకు స్పందించిన శ్రీలత అంగన్వాడీ కేంద్రం ను సందర్శించి. పరిస్థితులను పరిశీలించారు.స్థానిక 13, 14 వార్డు సభ్యులు కొడిరెక్క వినోద్,మన్నె నరేష్ లు మరియు పేరెంట్స్ తో ప్రత్యేక సమావేశం ను నిర్వహించి.అంగన్వాడీ కేంద్రంలో ఆదివారం శ్రమదానం కార్యక్రమం ను నిర్వహించారు.అంగన్వాడీ ని ఆదర్శంగా తయారు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తెలగపల్లి ఉపేందర్,కైలాసపు నాగేశ్వరరావు,బండి రాముడు,కైలాసపు గోపి,పల్లపు నవీన్,సోమోజీ,ధనమూర్తి, రామకృష్ణ, ఎల్లయ్య,సంధీప్, ఉపేందర్,మహేష్, వెంకటేష్,కోడిరెక్క శ్రీకాంత్, వినయ్,తేజ,మోహన్, నవీన్,జాషువా,వేణు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం ఉన్నంతవరకు ప్రజాసేవ చేస్తా

**ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర**

**కెసిఆర్ దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడు**

**కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే అభివృద్ధి**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 28( నినాదం):** పదవి ఉన్నా లేకున్నా తన ప్రాణం ఉన్నంత వరకు ప్రజాసేవ చేస్తానని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ 140 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ జెడ్పీటిసి గుమ్ముల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్జీ కళాశాల నుంచి శివాజీ నగర్, రామగిరి, బస్టాండ్, ప్రకాశం బజార్ మీదుగా క్లాక్ టవర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలాంటి అభి వృద్ధి జరగాలన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని అన్నారు. తనను 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన నల్గొండ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిదని అన్నారు.నల్గొండ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు.రాష్ట్రంలో మట్టి రోడ్డు ఉన్న ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు వేయిస్తానని పేర్కొన్నారు. నల్లగొండలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు.ఇప్పటికే వేలకోట్లతో రోడ్ల పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లు అధికారంలో ఉండి ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని విమర్శించారు.పేదలకు రేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వలేదని, ప్రాజెక్టులు పూర్తి చేయలేదని ధ్వజ మెత్తారు.కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్లు దోచుకు తిన్నారని ఆరోపించారు. కెసిఆర్ అసెంబ్లీకి రాకుండా బయట ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నాడని విమర్శించారు. కెసిఆర్ కు దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని సవాల్ చేశారు. అసెంబ్లీకి వస్తే కేసీఆర్ ను ఉతికి ఆరేవేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. 24 నెలలుగా కేసీఆర్ అసెంబ్లీకి రాకుండానే నెలకు 5 లక్షల చొప్పున ఇప్పటివరకు కోటి 20 లక్షల జీతం తీసుకున్నాడని అన్నారు.పదవిలో ఉన్నన్ని రోజులు కేసీఆర్ అల్లుడు,కొడుకు ప్రజల సొమ్మును దోచుకు తిన్నారని విమర్శించారు. అవినీతిని ప్రశ్నించిన సొంత కూతురిని బయటకు వెళ్ళగొట్టారని అన్నారు. కల్వకుంట్ల కవిత అడిగిన దోచుకున్న వేలకోట్ల సొమ్ముకు కెసిఆర్ లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే దేశంలో అనేక ప్రాజెక్టులు నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు. దేశ మొట్టమొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ నాగార్జునసాగర్ తో పాటు అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టాడని తెలిపారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో బ్యాంకులను జాతీయ చేయడంతో పాటు పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేశారని తెలిపారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు దేశానికి సాంకేతికతను పరిచయం చేశాడని పేర్కొన్నారు.సోనియా గాంధీ ది త్యాగాల కుటుంబమని అన్నారు.

రాజీవ్ గాంధీ చనిపోయిన సమయంలో, మరో రెండు సార్లు ప్రధానిగా సోనియా గాంధీకి అవకాశం వచ్చిన తీసుకోలేదని అన్నారు.ఆర్థికవేత్తలైన పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ లకు అవకాశం కల్పించారని తెలిపారు.కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేదల కోసం సోనియా గాంధీ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. దీంతో దేశవ్యాప్తంగా పేదలకు 100 పని కల్పించడం జరిగిందని పేర్కొన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తుందని విమర్శించారు. అందులో భాగంగానే మహాత్మా గాంధీ పేరును తొలగించిందని ధ్వజమెత్తారు. జనవరి 5 నుంచి రాహుల్ గాంధీ నాయకత్వంలో దీనిపై ఉద్యమం కొనసాగుతుందని దీనిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచులు పార్టీలకైతంగా అభివృద్ధి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీతో నలగొండ పట్టణం పార్టీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హఫీజ్ ఖాన్, నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, నల్గొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జడ్పీటిసిలు వంగూరి లక్ష్మయ్య, పాశం రామ్ రెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరబోయిన బిక్షం యాదవ్, ఆర్టీఏ మెంబర్ కుసుకుంట రాజిరెడ్డి, పలువురు మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ జహంగీర్, బద్దం సుధీర్, మామిడి కార్తీక్, గాలి నాగరాజు, పొగాకుల సతీష్, కట్ట బోయిన పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మాన్ కీ బాత్ కార్యక్రమం



**పాలేరు, డిసెంబర్ 28 (నినాదం):** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మాన్ కి బాత్ కార్యక్రమం,129 వ ఎపిసోడ్ తిలకించిన భారతీయ జనతా పార్టీ మండల కమిటీ అధ్యక్షులు పాగర్తి సుధాకర్ మరియు మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కేంద్రం ప్రభుత్వం నరేంద్ర మోడీ, నాయకత్వంలో కేంద్రం ప్రభుత్వం పథకాలు అనేక రాష్ట్రలో అభివృద్ధి జరుగుతున్నవని అన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యం గా అభివృద్ధి చేందే దేశం,గా ఆ దేశాలకు పోటీగా భారతదేశం అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరవు, మండల ఉప అధ్యక్షులు కొండా హర్షవర్ధన్,మండల యూవ మోర్చా మండల అధ్యక్షులు తంగెల్లా సతీష్ మండల పదాదికారులు గెల్లా నాగసాయి, కందరబోయిన గోపి, దేశబోయిన వేణుబాబు, బ్రాహ్మవరపు,ఉదయ్, బ్రమ్మవరపు,నాగరాజు, జెల్లా సురేష్,తదితరులు పాల్గొన్నారు.

### మోర్తాడ్ మండల సర్పంచ్ల ఫోరం

## నూతన కార్యవర్గం ఏర్పాటు

### అధ్యక్షుడిగా గడ్డం అనిల్ ఎన్నిక



**ఆర్మూరు, డిసెంబర్ 28 (నినాదం):** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల సర్పంచ్ల ఫోరం నూతన కార్యవర్గాన్ని ఆదివారం రోజున మండల సర్పంచులు నియామకం చేసుకున్నారు. మోర్తాడ్ మండల నూతన సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా గడ్డం అనిల్, ఉపాధ్యక్షులుగా పలిగిరి రాధా రవి, ప్రధాన కార్యదర్శిగా కర్నాల మానస లక్ష్మణ్, కోశాధికారిగా ధని సుభాష్ చంద్ర, కార్యవర్గ సభ్యులుగా వనజ నర్సాగౌడ్ అలియాస్ అబ్బాస్ గౌడ్, ముత్యాల బాజమ్మ రాములు, పెగడ విజయ్ లను మండల సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన మండల ఫోరం సర్పంచ్ కార్యవర్గ సభ్యులను పలువురు సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఎన్నికల్లో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇన్చార్జి నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

### నూతన సర్పంచులను అభినందించిన ఉపేందర్ రెడ్డి



**పాలేరు, డిసెంబర్ 28 (నినాదం):** ఖమ్మం జిల్లా,కూసుమంచి మండలం,చేగొమ్మ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో నూతనంగా గెలిచిన సర్పంచ్లను అభినందించారు. ఎన్నికల్లో ఓడిపోయిన వారు అధైర్యపడకుండా, ఓటమికి గల కారణాలను విశ్లేషిం చుకోవాలని ఆయన సూచించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఒక్క రోజు కూడా విశ్రమించలేదు. గెలిచినా, ఓడినా ప్రజలనే నా కుటుంబంగా భావించి పనిచేస్తున్నాను. కానీ నేటి నాయకులు ప్రజలను దుర్భాషలాడటం సరికాదు. ఓట్లేసి గెలిపించినందుకు ప్రజలు ఎందుకు తిట్లు తినాలో ఆలోచించాలి.పార్టీలకు,కులాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని సర్పంచ్లకు సూచించారు. రాబోయే, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# జర్నలిస్ట్ల ఇండ్ల స్థలాల అంశంలో సమాలోచన అవసరం

**అక్రిడిటేషన్ల జీవో 252ను సవరించేందుకు తక్షణ చర్యలు**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు**

**టీజేఎఫ్ జర్నలిస్ట్ బృందం వినతి**



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 28:(నినాదం):** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంలో సుదీర్ఘ సమాలోచన అవసరమని, అర్బన్ లిమిట్ లోని ఐదు కిలోమీటర్ల వ్యవధిలో ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు వేసుల బాటు లేదని, బిలో పవర్టి కింద ఇళ్ల స్థలా లు ఇచ్చే అవసరం ప్రభుత్వం పరి శీలిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తె లంగాణ యూనియన్ ఆఫ్ వర్కిం గ్ జర్నలిస్టు (టిజెఎఫ్) జర్నలిస్టుల బృందం ఖమ్మం జిల్లా కమిటీ ఆ ధ్వర్యంలో ఆదివారం డిప్యూటీ సీ ఎం మల్లు భట్టి విక్రమార్కకు విన తి పత్రం అందించడం జరిగింది జ ర్నలిస్టులకు అక్రిడేషన్ల కార్డులు గతం మాదిరిగా అర్హులైన వారంద రికీ అందివ్వాలని, 252 జీవోను సవరించాలని, వర్కింగ్ జర్నలిస్టు లకు, డెస్క్ జర్నలిస్టులకు ఒకే వి ధమైన కార్డులను అర్హులైన వారం దరికీ అందివ్వాలని, కార్డుల జారీ లో కోత విధించే జీవోను తక్షణమే సవరణ చేయాలని, అదేవిధంగా జర్నలిస్టుల చిరకాల వాంఛ అయి నా ఇళ్ల స్థలాల పంపిణీ అంశంపై చర్యలు తీసుకోవాలని జర్నలిస్టుల బృందం విజ్ఞప్తి చేసింది. ఈ సంద ర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పందిస్తూ.. జర్నలిస్టు లకు అక్రిడేషన్ల కార్డులు జారీ చేసే అంశంలో ఎటువంటి భేదాభిప్రా యాలు ఉంటే వాటిని పరిగణనలోకి తీసుకొని సవరణ చేస్తామని, జీవో 252 వల్ల జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని భావిస్తే వాటిపై తక్షణ చర్యలు తీసుకొని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇళ్ల స్థలాలు అంశం లో సమాలోచన అవసరమని, అర్బన్ లిమిట్ లోని ఐదు కిలోమీ టర్ల పరిధిలో ఇళ్ల స్థలాలు ఇచ్చేం దుకు అవకాశం లేదని, బిలో పవర్టి కింద ఇళ్ల స్థలాలు కావాలంటే పరి శీలిస్తామని ఆయన స్పష్టం చేశా రు. కోర్టు పరిధిలో ఉన్న అంశాలను క్రోడీకరించి, సొసైటీ ద్వారా ఇవ్వాల నే ప్రతిపాదన పై మరింత న్యాయ నిపుణులతో సుదీర్ఘ అభిప్రాయ సేకరణ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తమ ప్రభుత్వం బిలో పవర్ టి కింద ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంలో పరిశీలిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకు తోట ఆదినారాయణ, ప్రధాన కార్య దర్శి చిర్రా రవి, ఉపాధ్యక్షులు బొ ల్లం శ్రీనివాస్, వనం నాగయ్య, ప్రశాంత్ రెడ్డి, దుంపల భాస్కర్, ఎల క్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, శెట్టి రజి నీకాంత్, కె .హరీష్, మందుల ఉపేం దర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, నాయకులు కళ్యాణ్, సాయి, పానకాలరావు, జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, పెంటి వెంకటేశ్వర్లు, సాక్షి నాగేందర్, నల్ల మోతు శ్రీనివాస్, వి5 యాదగిరి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన జిల్లాస్థాయి సైన్స్ఫెయిర్

**ఆదివారం నుండి ప్రదర్శనల రిజిస్ట్రేషన్లు ప్రారంభం**



**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 28 (నినాదం):** విద్యార్థులో దాగివున్న సృజనాత్మకత, పరిశోధనాసక్తిని వెలికితీసే లక్ష్యంతో సైన్స్ ఫెయిర్ నిర్వహణకు జిల్లా విద్యాశాఖ ఏర్పాట్లు పూర్తిచేసింది. విద్యాశాఖ ఆధ్వర్యంలో నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో సోమవారం నుంచి రేడ్రో జులపాటు నిర్వహించే సైన్స్ ఫెయిర్కు సర్వం సిద్ధమైంది. జిల్లా విద్యాశాఖ ఆ మేరకు ఏర్పాట్లు పూర్తిచేసింది. కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించనున్నా రు. గత వారం రోజులుగా డీఈవో రమేష్ కుమార్ తో పాటు, కమిటీల సభ్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఇక్కడే సైన్స్ ఫెయిర్, ఇన్స్పైర్ మేళా నిర్వహించనున్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన సైన్స్ఫెయిర్తో పాటు, 2023-24 విద్యాసంవత్సరపు ఇన్స్పైర్ ప్రదర్శలను ప్రదర్శించనున్నారు. ఈ వేడుకలను విజయవంతం చేసేందుకు 19 కమిటీలను వేసి, ఒక్కో అంశానికి ఒక్కో కమిటీకి బాధ్యతలు అప్పజెప్పారు. విద్యార్థుల రూపొందించిన ప్రదర్శనలను తిలకించేందుకు మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి ఎమ్మెల్యేలు డాక్టర్ రాజేష్ రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు విద్యాశాఖ అధికారుల ఆహ్వానం మేరకు హాజరుకానున్నారు.

**సైన్స్ ఫెయిర్కు 400 ఇన్స్పైర్కు 93 ప్రదర్శలు**

సైన్స్ఫెయిర్కు జూనియర్, సీనియర్ విభాగాల వారీగా మొత్తం 400 ప్రదర్శనలు రానున్నాయని అధికారులు తెలిపారు. అందుకు ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి కనీసం 5 ప్రాజెక్టులను తీసుకువచ్చేలా విద్యాశాఖ అధికారులు ఆయా పాఠశాలల హెచ్ఎంలకు సూచించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన మొత్తం 14 ప్రదర్శలను (జూనియర్ 7, సీనియర్ 7) రాష్ట్రస్థాయికి.అక్కడ ప్రతిభ చూపిన ప్రదర్శనలను జాతీయ స్థాయికి ఎంపిక చేయనున్నారు. గతంలో ఇన్ స్పైర్లో అత్యుత్తమ ప్రదర్శనలో నాగర్ కర్నూల్ జిల్లా నుంచి 93 ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. వీటిని సైతం ఇక్కడే ప్రదర్శించనున్నారు. వీటిలో ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేసేందుకు రాష్ట్ర అధికారులు రానున్నారు. అత్యుత్తమ ప్రదర్శనగా 10-12 ప్రాజెక్టులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ మేళాకు పంపనున్నారు. అక్కడ ప్రతిభ కనబర్చిన ప్రదర్శలను జాతీయ స్థాయికి పంపించనున్నారు. ఆదివారం మధ్యాహ్నం నుంచే నమోదు ప్రక్రియను అధికారులు చేపట్టారు.

## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆర్మూరు, డిసెంబర్ 28 (నినాదం):** బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్, కమ్మర్పల్లి, భీంగల్,వేల్పూర్, ఏరుగట్ల, ముప్ కాల్, మెండోరా, బాల్కొండ, వేల్పూర్ మండలాల్లో, ఆయా గ్రామాల్లో ఏఐసిసి పిలుపుమేరకు ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆదివారం రోజున కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి, ఘన నివాళు లర్పించారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకానికి మాత్మ గాంధీ పేరు మార్చడం పట్ల నిరసనగా మండలంలోని కాంగ్రెస్ నాయకులు గాంధీ విగ్రహం వద్ద బైఠాయించి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ, మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చే, కేంద్ర ప్రభుత్వం కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలను, ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఎస్సైకి ఘనంగా వీడ్కోలు



**ఆర్మూరు, డిసెంబర్ 28 (నినాదం):** భీంగల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్గా పని చేసి నిజామాబాద్ నాలుగవ టౌన్ కి బదిలీ పై వెళ్ళిన ఎస్సై కే.సందీప్ ను సర్వ సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో పూలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్వ సమాజ్ కమిటీ అధ్యక్షుడు నీలం రవి మాట్లాడుతూ భీంగల్ ఎస్సైగా పనిచేసిన సందీప్ అనతి కాలంలోనే మంచి పేరు సంపాదించుకున్నారని అన్నారు. లింబాద్రి గుట్ట జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకుండా,ట్రాఫిక్ సమస్యలేకుండా విజయవంతం చేశారని గుర్తు చేశారు. అలాగే మండల పరిధిలో అన్ని గ్రామాలలో సైబర్ క్రైమ్,మత్తు పదార్థాలు,రోడ్ ప్రమాదాలపై అవగాహన కల్పించారని అన్నారు.పట్టణంలో పలు సమస్యల తలెత్తిన సందర్భంలో తమకు ఎల్లప్పుడూ ఎస్సైసహకరించారని, బదిలీపై వెళ్తున్న ఎస్సై సంపూర్ణ ఆరోగ్యంతో ,కుటుంబంతో సంతోషంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మోహన్, క్యాషియర్ హరీష్, రైటర్ నవీన్, మహేందర్, పసుల నితీష్, చెప్పాల రాకేష్, రహమాన్ పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల్లో మెడికల్ దందాపై..

# లోకాయుక్త విచారణకు ఆదేశం..!

- **సామాజిక కార్యకర్త సైదులు ఫిర్యాదుతో వెలుగులోకి**
- **జనవరి 2న హజరుకావాలని నోటీసు జారీ..!**



Sri Allutla Saidulu,
S/o. Ramulu,
Chennaram Village,
Nelakondapalli Mandal,
Khammam District - 507 160,
Mobile No. 98484 67542.

Ref:- Complaint No: 1164/2025/B1

1. Your complaint dated 18.11.2025 against the Commissioner ... Complaint No. 1164/2025/B1 stands posted to 02.01.2026 at ... preliminary verification by the Hon'ble Lokayukta/Upa Lokayukta ...
2. You are hereby informed that you may appear in person at the ti... above with if you wish to be heard at the time of suc... verification.
3. You may take the assistance of a legal practitioner to present y...
4. If you fail to appear as aforesaid either in person or t... practitioner, the matter will be decided in your absence.



**పాలేరు, డిసెంబర్ 28 (నినాదం):** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రుల్లో నడుస్తున్న అక్రమ మెడికల్ దందాను అరికట్టాలని కోరుతూ కోరుతూ నేలకొండపల్లి మండలానికి చెందిన సామాజిక కార్యకర్త ఎల్లుట్ల సైదులు లోకాయుక్తకి ఇటీవల చేసిన ఫిర్యాదు పై అధికారులు విచారణకు ఆదేశించారు. మెడికల్ మాఫియా సిండికేట్గా మారి అనేక ప్రైవేట్ ఆసుపత్రులను నిర్వహి ంచడంతో పాటుగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుబంధంగా రక్త,వైద్య పరీక్షల ల్యాబ్,స్కానింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి అమాయక ప్రజల నుండి పెద్ద ఎత్తున డబ్బులు లాగుతున్నారని ఆరోపించారు. కనీసం ఆసుపత్రుల్లో ఫైర్ సేఫ్టీ కూడా లేదని,ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే ఎలా బయటికి వెళ్లాలో కూడా తెలియని గందరగోళ పరిస్థితి రోగుల్లో నెలకొందని తెలిపారు. ఈ విషయం పై ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకి,జిల్లా కలెక్టర్ కి 2024 ఆగస్టు ఐదో తేదీన చేసిన ఫిర్యాదు. అదే విధంగా జిల్లా వైద్య విదాన పరిషత్ డైరెక్టర్, కమీషనర్కి 2024 ఆగస్టు,ఎనిమిదిన రిజిష్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేసిన ఎలాంటి స్పందన లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదులపై నిజ నిర్ధారణ కమిటీని నియమించి,తక్షణమే ప్రత్యేక విచారణ చేపట్టి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్ ఆస్పత్రులను సీజ్ చేసి,సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. దీంతో స్పందించిన లోకాయుక్త జనవరి 2,2025 న ప్రత్యక్షంగా విచారణకు హాజరుకావాలని నోటీసు ద్వారా విచారణకు ఆదేశించారు.

# ప్రమాదాల నియంత్రణకు సర్పంచ్ కృషి



**ఆర్మూరు, డిసెంబర్ 28 (నినాదం):** నిజామాబాదు జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని గాండ్ల పేట్ గ్రామ సమీపంలో గల పెద వాగు వంతెన కిరువైపులా భారీ మలుపులు ఉండడం వల్ల, ఈ మలుపుల వద్ద చెట్లు పెరిగిపోయి, ముళ్ళ పొదలు పెరిగిపోవడం, చెత్త చెదారం ఉండడంవల్ల, ఎదురెదురుగా వస్తున్న వాహనాలు కల్పించకపోవడం పట్ల ప్రమాదాలు జరుగుతున్నాయి అన్న విషయం తెలుసుకుని, గాండ్ల పేట్ గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన దని సుభాష్ ప్రత్యేక చొరవ తీసుకొని గాండ్ల పేట్ గ్రామ సమీపంలో గల వంతెనకు అతి సమీపంలో గల ఆంజనేయ స్వామి వారి, శంకరుని ఆలయం వద్ద నుండి వంతెనకేరువైపులా గల మలుపుల వద్ద జెసిబి తో రోడ్డుకు ఇరువైపులా మలుపుల వద్ద చెట్లను, ముళ్ళ పొదలను, చెత్తాచెదారాన్ని తొలగింప చేశారు. అంతేకాకుండా వంతెన కిరువైపులా గల మట్టిని, గుంతలను పూడ్చి వేసి చదును చేయించి, ప్రమాదాల నివారణకు రాళ్లపెట్ గ్రామ నూతన సర్పంచ్ దని సుభాష్ తన సొంత ఖర్చులతో కృషి చేశారు. నూతన సర్పంచ్ దని సుభాష్ నిర్ణయం తీసుకొని ప్రమాదాల నివారణకు కృషి చేయడం పట్ల, ప్రయాణించే వాహనదారులు, గ్రామస్తులు సర్పంచ్ దని సుభాష్ నిర్ణయం పట్ల అభినందనలు తెలియజేశారు. గండ్లపేట్ నుండి ఆర్మూర్ వెళ్లే ప్రధాన రహదారిలో మలుపు వద్ద దట్టంగా పెరిగిన పిచ్చి మొక్కలు, చెట్లను ఆయన ఆధ్వర్యంలో శుభ్రం చేయించారు. గత కొంతకాలంగా ఈ మలుపు వద్ద పిచ్చి మొక్కలు అడ్డంగా పెరగడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే పలు ప్రమాదాలు జరగడాన్ని దృష్టిలో ఉంచుకున్న సర్పంచ్, వెంటనే స్పందించి జంగిల్ కటింగ్ పనులు చేపట్టారు. సర్పంచ్ ధని శుభాష్ మాట్లాడుతూ, "రవాణాకు ఎలాంటి అంతరాయం కలగకూడదని, ముఖ్యంగా ప్రాణనష్టం జరగకుండా చూడాలన్న ఉద్దేశంతోనే ఈ పనులు చేపడుతున్నాం. వాహనదారులు సురక్షితంగా ప్రయాణించాలన్నదే మా ప్రాధాన్యత. రాబోయే రోజుల్లో కూడా గ్రామ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాను." గండ్లపేట్ - ఆర్మూర్ మార్గంలో మలుపు వద్ద దృష్టిని మళ్లించే పిచ్చి మొక్కలు.జెసిబి సిబ్బంది సహాయంతో చెట్ల పొదల తొలగింపు స్పష్టంగా కనిపిస్తున్న మలుపు, సురక్షితమైన ప్రయాణానికి మార్గం సుగమం. సర్పంచ్ తక్షణమే స్పందించి మరమ్మత్తులు చేపట్టడం పట్ల గ్రామస్థులు, ప్రయాణికులు, వాహనదారులు, సర్పంచ్ ప్రమాదాల నియంత్రణకు కృషి చేయడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

# విద్యా, వైద్య రంగాల అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం






**ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**దమ్మపేట, డిసెంబర్ 28(నినాదం):** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సకాలంలో అందుబాటులో ఉంటూ వైద్యం అందిస్తూ ఆర్ఎంపీ వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామంలో చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన ఆర్ఎంపీడబ్ల్యూఏ మండల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామాల్లో చిన్నచిన్న అనారోగ్య సమస్యల నుంచి అత్యవసర పరిస్థితుల వరకు ముందుగా స్పందించేది ఆర్ఎంపీ డాక్టర్ లేనని తెలిపారు. గ్రామీణ ప్రజల ప్రాణాలు కాపాడటంలో ఆర్ఎంపీల సేవలు మరువలేనివని పేర్కొన్నారు.

ఈ క్రమంలో ఆర్ఎంపీ వైద్యులు తమ పరిధి దాటి చికిత్సలు చేయకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఆర్ఎంపీలకు సంబంధించిన సమస్యలను అసెంబ్లీలో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనకు విద్య వైద్యం అంటే ప్రత్యేకమైన మక్కువ ఉందని అందుకే వీటికి ఎల్లప్పుడూ మొదటి ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీడబ్ల్యూఏ జిల్లా అధ్యక్షులు కొమరయ్య, రామ్మూర్తి, రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్ర రావు, గ్రామీణ వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడి ఔదార్యం..





**పాఠశాలకు 50 వేలతో గ్రంధాలయ వసతుల ఏర్పాటు**

**ప్రారంభించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**దమ్మపేట, డిసెంబర్ 28(నినాదం):** తాను చాలాకాలంగా పనిచేస్తున్న పాఠశాలకు ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు తమ కుమార్తె జ్ఞాపకార్థం పాఠ శాల గ్రంధాలయానికి యాభై వేల విలువైన వసతులను ఆదివారం ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని పట్వారిగూడెం ప్రభుత్వ పాఠశాలలో స్థానిక ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న మెచ్చు వెంకటేశ్వర్లు విజయ రాణి దంపతులు తమ కుమార్తె మెచ్చు తేజస్విని జ్ఞాపకార్థంగా పాఠశాల విద్యార్థుల భవిష్యత్ కోసం సేవా కార్యక్రమాన్ని చేపట్టి తమ సొంత ఖర్చులతో గ్రంధాలయానికి అవసరమైన సుమారు 50 వేల విలువ పుస్త కాలు, అలమారలు, కూర్చునే వసతులు వంటి సౌకర్యాలను ఏర్పాటు చేసి ప్రత్యేక గదిలో గ్రంధాలయాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై ఆదివారం ప్రారంభించారు.

**ఉపాధ్యాయుల సేవాభావం అభిందనీయం..**

అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ తమ వ్యక్తిగత బాధను సేవగా మార్చి విద్యార్థులు భవిష్యత్ కోసం ఇటువంటి కార్యక్రమాలు చేయడం నిజంగా అభినందనీయమని ఇటువంటి కార్యక్రమాల వల్ల ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మెచ్చు వెంకటేశ్వర్లు, విజయరాణి దంపతుల సేవాభావన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ గ్రంధాలయాన్ని పాఠశాల విద్యార్థులకు అంకితం చేశారు. పుస్తక పఠనం ద్వారా విద్యార్థులు మంచి విజ్ఞానం సంపాదించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, ఎంఈఓ కీసరి లక్ష్మీ, దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీను, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి పొదిలి జ్యోతి, దిశా కమిటీ సభ్యురాలు సొంగా ఏసుమణి, స్థానిక సర్పంచ్ కూరం అర్జున్ రావు, ఉపసర్పంచ్ బొల్లికొండ నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 11న మున్నూరు కాపు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లకు ఘన సన్మానం



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 28 (నినాదం) :** నిజామాబాద్ జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో జనవరి 11న ఆదివారం ఉదయం 12 గంటలకు నగరంలోని ప్రగతి నగర్ మున్నూరు కాపు కళ్యాణ మండపంలో నూతనంగా గెలిచిన మున్నూరు కాపు కులానికి చెందిన సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, వార్డు మెంబర్ లకు ఘన సన్మానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు,మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో మున్నూరుకాపు సంఘ భవనంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ముందుగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లాలో మున్నూరు కాపు కులానికి చెందిన వారు అత్యధిక సంఖ్యలో గెలుపొంది రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచారని అన్నారు. స్థానిక ప్రగతి నగర్ మున్నూరు కాపు కళ్యాణ మండపంలో ఆదివారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజామాబాద్ జిల్లాలో 67 మంది మున్నూరు కాపు సర్పంచ్ లు,60 మంది ఉప సర్పంచ్ లు, వందలాది మంది వార్డు మెంబర్ లు గెలుపొందారని చెప్పారు. పార్టీలకు అతీతంగా వీరందరికి ఘన సత్కారం చేసి గౌరవించాలని జిల్లా మున్నూరు కాపు సంఘం భావిస్తుందని కావున గెలిచిన మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్ లు పెద్ద సంఖ్యలో హాజరై ఈ సన్మానం కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. మున్నూరు కాపుల ఐక్యతే వారి అభ్యున్నతే ప్రథమ కర్తవ్యంగా భావించి తన తండ్రి స్వర్గీయ ధర్మపురి శ్రీనివాస్ కృషి చేశారని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను నెరవేరుస్తామని చెప్పారు. తాను జిల్లాలో మున్నూరు కాపుల ఐక్యతే లక్ష్యంగా వారి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తూ ముందుకు సాగుతానని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు, సీనియర్ న్యాయవాది ఆకుల రమేష్,బంటు బాలవర్ధి, ప్రధాన కార్యదర్శి దారం సాయిలు,ఆకుల చిన్న రాజేశ్వర్,ఆకుల రాఘువేందర్,బంటు బలరాం,కౌడపు శరత్,గాండ్ల లింగం,సిర్ప నాగన్న,రామర్తి గంగాధర్ పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతల ఆరోపణలు

**అమరావతి, (నినాదం):** కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు ఆరోపణలను గుప్పించారు. కూటమి పాలనలో ధార్మిక సంస్థలపై దాడులు జరుగుతున్నాయని విజయవాడ సెంట్రల్ మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆరోపించగా, ఇళ్ల నిర్మాణంపై సీబీఐ విచారణ జరిపించాలని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు.

**ధార్మిక సంస్థలపై దాడులు**

కూటమి ప్రభుత్వ పాలనలో ధార్మిక సంస్థలపై దాడులు జరుగుతున్నాయని వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆరోపించారు. హిందువుల మనోభావాలతో రాష్ట్రంలోని ప్రస్తుత ప్రభుత్వం ఆటలాడుతోందని విమర్శించరు. లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం, పరకామణిలో చోరీ కేసులతో టీటీడీ ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నం జరుగుతోందన్నారు. కేవలం వైసీపీపై బురదజల్లేందుకు ప్రభుత్వంలోని కొందరు పని గట్టుకొని దేవాలయాలను మాధ్యమాలుగా వాడుకోవడాన్ని తప్పుబట్టారు. ధార్మిక కేంద్రాలను రాజకీయాలకు ఆయుధాలుగా వాడుకోవద్దన్నారు. ప్రఖ్యాతి గాంచిన విజయవాడ కనకదుర్గమ్మ గుడిలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంపై ఆశ్చర్యం వ్యక్తం



చేశారు. దేవాలయానికి ఆదాయం వస్తున్నా ఇటువంటి పరిస్థితి నెలకోవడం పట్ల విస్మయానికి గురయ్యారు. శింగనమల వంటి ప్రాంతాల్లో అర్చకులు దేవాలయాన్ని రక్షించుకోవడానికి ధర్నాకు దిగే పరిస్థితి కూటమి ప్రభుత్వంలో ఏర్పడిందన్నారు. హిందువులకు అన్యాయం చేస్తున్నవారు హిందూ ధర్మ పరిరక్షణ విషయంలో వైసీపీ విమర్శించే అర్హత కలిగి ఉండరని స్పష్టం చేశారు.

**పేదల ఇళ్లపై దుష్ప్రచారం**

పేదల ఇళ్లపై సీఎం చంద్రబాబు నాయుడు దుష్ప్రచారం చేస్తున్నారని వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. వైసీపీ హయాంలో కట్టిన ఇళ్ళను కూటమి ప్రభుత్వ హయాంలో నిర్మించామని కూటమి ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోందన్నారు. అమరావతిలో ప్యాలెస్ కట్టుకునే ఆలోచన తప్ప పేదల ఇళ్లపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ఇళ్ల నిర్మాణంలో అవినీతి జరిగిందనే అనుమానాలున్నాయని.. వాటిపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వైసీపీ కార్యకర్తలు రప్పా రప్పా అంటే జైలుకు పంపిస్తున్నారని.. టీడీపీ శ్రేణులు చేసిన దాడులపై చర్యలెందుకు లేవని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జైళ్లు, కేసులకు వైసీపీ శ్రేణులు భయపడే ప్రసక్తే లేదని ప్రకటించారు.

## సుపరిపాలనకు రామ రాజ్యమే బెంచ్ మార్క్



**అమరావతి, (నినాదం):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అయోధ్యలో నూతనంగా నిర్మించిన అత్యంత వైభవమైన శ్రీరామ జన్మభూమి మందిరాన్ని సందర్శించి, బాలరాముడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామ మందిర దర్శనం తనకు ఎంతో ప్రశాంతతను, ఆధ్యాత్మిక శక్తిని ఇచ్చిందని, ఈ పవిత్ర క్షేత్రాన్ని మరోసారి సందర్శించడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. భగవాన్ శ్రీరాముడు చూపిన ధర్మం, విలువలు, ఆదర్శాలు ఎప్పటికీ కాలాతీతమైనవని, అవి సమాజానికి నిరంతరం మార్గదర్శకంగా నిలుస్తాయని చంద్రబాబు కొనియాడారు. శ్రీరాముడి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, ఆయన ఆదర్శాలు మనందరిలో స్ఫూర్తిని నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పర్యటనకు సంబంధించిన ఫోటోలను ఆయన సోషల్ మీడియా వేదికగా పంచుకుంటూ తన భక్తిని చాటుకున్నారు.

## మరో విముక్తి పోరాటం..

### షర్మిల కీలక పిలుపు



**అమరావతి, (నినాదం):** భారతదేశ దిక్సూచి కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. విజయవాడలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. బ్రిటీష్ బానిస సంకెళ్ళను విముక్తి చేసి, దేశానికి కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యం సాధించిందని తెలిపారు. నవ భారత నిర్మాణానికి పునాదులు వేసి, దేశాన్ని అభివృద్ధిలో అగ్రపథంలో నిలబెట్టిందన్నారు. త్యాగం నుంచి స్వప్నం వరకు, ఉద్యమం నుంచి పాలన వరకు దేశమంటేనే కాంగ్రెస్ అని చెప్పారు. నాడు కాంగ్రెస్ సారథ్యంలో ఎంతోమంది ప్రాణత్యాగాలు చేశారని, ఆ ఫలితమే నేటి అభివృద్ధి ఫలాలు అని వైఎస్ షర్మిల పేర్కొన్నారు. "త్యాగాల పునాదులపై దేశాన్ని కాంగ్రెస్ పార్టీ నిలబెడితే, కాషాయ పార్టీ చెద పురుగులు తొలుస్తోంది. దేశ సహజ సంపదను తింటోంది. రాజ్యాంగాన్ని మార్చి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను వక్రీకరిస్తుంది. వ్యవస్థలను బానిసలుగా చేసి నియంత పాలన చేస్తోంది. సర్వమత సమ్మేళనంగా విరాజిల్లే భారతావనిని మతం ముసుగులో %=సూ% వ్యవస్థ కలుషితం చేస్తుంది. అభినవ భారతంలో ఈ దేశానికి మరో స్వాతంత్ర్యం రావాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీ సారథ్యంలో మరో విముక్తి పోరాటం చేయాల్సి ఉంది. దేశ ఔన్నత్యాన్ని దెబ్బతీసే మత పిచ్చి గాళ్లను బంగాళాఖాతంలో కలపాల్సి ఉంది. ఆనాటి కాంగ్రెస్ శ్రేణుల త్యాగం, ధైర్యం ఆయుధాలుగా చేసుకొని బీజేపీ ముక్త్ భారత్ కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఉద్యమానికి సిద్ధపడాలి." అని వైఎస్ షర్మిల పిలుపు నిచ్చారు.

## ఆర్టీసీ బస్సుకు ప్రమాదం : తప్పిన ప్రాణనష్టం




**అల్లూరి సీతారామరాజు, (నినాదం):** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడుమిల్లి, చింతూరు వద్ద ఆర్టీసీ బస్సుకు తృటిలో ప్రమాదం తప్పిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శనివారం సాయంత్రం వేళ ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం గోకవరం డిపోకు చెందిన ఎక్స్ ప్రెస్ సర్వీసు రాజమండ్రి నుంచి భద్రాచలం బయలుదేరింది. మారేడుమిల్లి, చింతూరు దుర్గమ్మ గుడి వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోగా కల్వర్టును బస్సు ఢీకొట్టింది. అయితే ప్రమాదం అనంతరం కల్వర్టు వద్దనే నిలిచిపోవడంతో ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటన సమయంలో సుమారు 60 మంది ప్రయాణికులు బస్సులో ఉన్నారు. అయితే ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇటీవలే బస్సు లోయలో పడిన ఘటనలో తొమ్మిది మంది మరణించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఘాట్ రోడ్డులో మరో ప్రమాదం జరిగి ఉంటే అనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదం అనంతరం బస్సు ముందు భాగం దెబ్బతినడంతో డ్రైవరు చాకచక్యంగా తులసిపాకు చేర్చారు. ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాల్లో అక్కడి నుంచి వెళ్లారు.

## పీఎం లంకలో కేంద్ర ఆర్థిక మంత్రి పర్యటన

**పశ్చిమగోదావరి, (నినాదం):** పశ్చిమగోదావరి జిల్లాలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పర్యటిస్తున్నారు. అందులో భాగంగా నరసాపురం మండలంలోని పెదమైనవాని లంకను ఆదివారం సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన మన్ కీ బాత్ కార్యక్రమానికి హాజరయ్యారు. కేంద్రమంత్రితో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఏపీ బిజెపి చీఫ్ పీవీఎన్ మాధవ్ తదితరులున్నారు. అయితే పీఎం లంకను కేంద్రమంత్రి దత్తతకు తీసుకున్నారు. పర్యటనలో భాగంగా పెదమైనవానిలంకలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సముద్రతీరం దగ్గర గోడ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ తను దత్తత తీసుకున్న తరువాత మొదటగా పెదమైనవాని లంకకు తాగునీరు అందించామన్నారు. సముద్రం కోత నివారణ పనులు జనవరికి పూర్తవుతాయన్నారు. విద్య ఒక్కటే అభివృద్ధికి రాజమార్గమని కేంద్రమంత్రి అన్నారు. విద్య, క్రీడలపై యువత ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మంచి ఆలోచనలతో ముందుకెళ్తూ.. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దాలన్నారు. కేంద్రమత్రి పర్యటన పట్ల గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామ స్థాయిలో నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమానికి కేంద్రమంత్రి స్వయంగా హాజరు కావడం పట్ల ఆశ్చర్యాన్ని కనబరిచారు. నిర్మలా సీతారామన్ ఆత్మీయత, బాధ్యతాయుతమైన ఆలోచన, అభివృద్ధి పట్ల నిబద్ధత



ఆదర్శంగా నిలుస్తాయని స్థానిక నాయకులు పేర్కొన్నారు. కేంద్రమంత్రి సహకారంతో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా నిబద్ధతతో ఆయ పని చేస్తున్నారని తెలిపారు. పారదర్శకమైన పాలనకు పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయాలకు అనుగుణంగా, సీఎం చంద్రబాబు నాయుడు దార్శనికతకు అద్దం పట్టేలా మన్ కీ బాత్ కార్యక్రమం సాగిందని నాయకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## అలిపిరి మెట్ల మార్గంలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్



**తిరుమల, (నినాదం):** భక్తుల సౌకర్యార్థం టీటీడీ మరో నిర్ణయం తీసుకుంది. అలిపిరి మెట్ల మార్గంలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ను నేడు ప్రారంభించింది. తిరుమల అలిపిరి మెట్లమార్గంలో 7వ మైలు వద్ద ఏర్పాటు చేసిన ఈ ఫస్ట్ ఎయిడ్ కేంద్రాన్ని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీవారి దర్శనానికి మెట్ల మార్గంలో వచ్చే భక్తుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీని ద్వారా భక్తులకు త్వరితగతిన వైద్య సేవలు అందుతాయని, అనారోగ్యానికి గురై అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఈ కేంద్రం సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఇక్కడ టీటీడీ, అపోలో వైద్యులతో పాటు శిక్షణ పొందిన పారామెడికల్ బృందం సేవలందిస్తుంది. ఈసీజీ యంత్రం, ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్, నెబ్యులైజర్‌తో పాటు అవసరమైన మందులు కూడా అందుబాటులో ఉంటాయి.

## అన్నమయ్య జిల్లాలో పునర్విభజన సెగలు

**అన్నమయ్య జిల్లా, (నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్విభజన ప్రక్రియ అన్నమయ్య జిల్లాలో తీవ్ర ఉత్కంఠను రేపుతోంది. గత ప్రభుత్వ హయాంలో పార్లమెంట్ నియోజకవర్గాల ప్రాతిపదికన ఏర్పడిన ఈ జిల్లా.. ప్రస్తుతం మనుగడ కోల్పోయే దిశగా సాగుతోంది. తాజాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో అన్నమయ్య జిల్లాను రద్దు చేసి, అందులోని నియోజకవర్గాలను పొరుగు జిల్లాల్లో విలీనం చేసే ప్రతిపాదన తెరపైకి రావడంతో రాజకీయంగా వాతావరణం వేడెక్కింది. రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలన్న డిమాండ్‌తో ఇప్పటికే గత రెండు వారాలుగా రిలే నిరాహార దీక్షలు, ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఇదిలా ఉండగా తాజా వార్తలు రాయచోటి వాసులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. జిల్లా కేంద్రం హోదాను కాపాడుకునేందుకు రాయచోటిలో జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం సంపూర్ణ బంద్ పాటించారు.

ప్రభుత్వ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం.. పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్రంలో జిల్లాల సంఖ్యను 28కి పరిమితం చేసే యోచనలో ప్రభుత్వం ఉంది. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లాను మూడు ముక్కలు చేసే అవకాశం ఉంది. రాజంపేట, సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలను తిరిగి వైఎస్ఆర్ కడప జిల్లాలో కలపాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. రాయచోటి నియోజకవర్గాన్ని కొత్తగా ఏర్పాటు చేయనున్న మదనపల్లి జిల్లాలో విలీనం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇక రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని భౌగోళిక సామీప్యత దృష్ట్యా తిరుపతి జిల్లాలో కలిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మార్పులపై ప్రజాభిప్రాయాన్ని సేకరించిన ప్రభుత్వం, డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్ విడుదల చేసేందుకు కసరత్తు చేస్తోంది.




ఈ అనిశ్చితి వల్ల అటు రాయచోటి, ఇటు రాజంపేట ప్రజల్లో తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది. రాయచోటి జిల్లా కేంద్రంగానే ఉండాలని, మదనపల్లిలో కలపడం సరికాదని స్థానికులు నిరసన తెలుపుతున్నారు. కొందరు ఆందోళనకారులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మరోవైపు.. రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలంటూ జేఏసీ ఆధ్వర్యంలో 'ప్రజా గర్జన' ర్యాలీలు నిర్వహిస్తున్నారు. భౌగోళికంగా, చారిత్రక ప్రాధాన్యత కలిగిన రాజంపేటను విస్మరించి రాయచోటిని కేంద్రం చేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు వాదిస్తున్నారు. ఈ వివాదాల నేపథ్యంలో ప్రభుత్వం తీసుకునే తుది నిర్ణయం అన్నమయ్య జిల్లా భవితవ్యాన్ని తేల్చనుందనే అభిప్రాయం నిపుణుల్లో వ్యక్తమవుతోంది.

## ట్విట్టర్‌లో నటుడు ప్రకాష్ రాజ్ వర్సెస్ బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి



**విజయవాడ, (నినాదం):** టాలీవుడ్ నటుడు ప్రకాష్ రాజ్, బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి మధ్య ట్విట్స్ వార్ నడుస్తోంది. ఓ మీడియా సమావేశంలో ప్రకాష్ రాజ్ మాట్లాడుతూ.. కేంద్రం మావోయిస్టును హతమార్చడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏం పాపం చేశారని అలా చంపేస్తున్నారని ప్రశ్నించారు. వాళ్లు కూడా ప్రజలే కదా.. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని అడగాలి కానీ చంపడం ఏంటి అని ప్రశ్నించారు. కాగా ఆ వీడియోను విష్ణువర్ధన్ రెడ్డి షేర్ చేస్తూ ప్రకాష్ రాజ్ కు కౌంటర్ ఇచ్చారు. మావోయిస్టులు ఎంతో మంది అమాయకులను చంపారన్నారు. అందులో ఎక్కువ మంది గిరిజనులు ఉన్నారని పోలీసులు, రాజకీయ నేతలు కూడా ఉన్నారని అన్నారు. ఏ కారణంతో చంపినా అసలు చంపే హక్కు ఉందని ఎప్పుడైనా మీరు ప్రశ్నించారా? అని అడిగారు. నేడు జనజీవనంలోకి వచ్చిన మావోయిస్టు నేతలే అడవిలో అడవిలో ఉన్న తోటివారి తుపాకులు హింసను ఆపమంటున్నారని పేర్కొన్నారు. ఇక తాజాగా విష్ణువర్ధర్ రెడ్డి ట్వీట్ పై ప్రకాష్ రాజ్ స్పందించారు. వెంటనే రియాక్ట్ అయ్యారు కాలిందా? జస్ట్ ఆస్కింగ్ అంటూ ట్వీట్ చేశారు. దీంతో విష్ణువర్ధన్ రాజు ఎలాంటి రిప్లై ఇస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

## గత ప్రభుత్వ హయాంలో గిరిజనులకు అన్యాయం

**అమరావతి, (నినాదం):** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ట్రైకార్ రుణాలను ఆపి గిరిజనులకు అన్యాయం చేశారని రాష్ట్ర మాతా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. తమ కూటమి ప్రభుత్వం ద్వారా గిరిజన రైతుల కోసం అన్ని ఐటీడీఏలకు ట్రైకార్ ద్వారా రూ.13.70 కోట్లను విడుదల చేశామని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. మరోసారి ఐటీడీఏ ద్వారా 90 శాతం సబ్సిడీతో పరికరాలను గిరిజన రైతులకు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో గిరిజనులు నిర్లక్ష్యానికి గుర య్యారని ఆరోపించారు. కానీ కూటమి ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని స్పష్టం చేశారు. గిరిజన కుటుంబాల జీవనోపాధి




బలోపేతం చేసేందుకు ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. లబ్ధిదారులకు జీవనోపాధి కోసం వ్యవసాయ పరికరాల పంపిణి ద్వారా మేలు చేకూర్చేందుకు పని చేస్తున్నామని తెలిపారు. గిరిజన రైతుల శ్రమ తగ్గించి ఉత్పాదకత పెంచేందుకు వారికి 90 శాతం సబ్సిడీపై ట్రాక్టర్లు, మినీ ట్రాక్టర్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. అంతేకాకుండా వారి ఉత్పత్తులు మార్కెట్‌కు సులభంగా చేర్చేందుకు ట్రక్కులను అందజేస్తున్నామని పేర్కొన్నారు. పంటలు, నిల్వ సామాగ్రి రక్షణ కోసం టార్పలిన్ కవర్లను గిరిజన రైతులకు ఇస్తున్నామన్నారు. వ్యవసాయ పనులు వేగంగా జరిగేందుకు ఆయిల్ ఇంజిన్లు మంజూరు చేస్తున్నామన్నారు. గిరిజన కుటుంబాల అదనపు ఆదాయం కోసం పెద్ద ఎత్తున గోకులాలు మంజూరు చేసి పశుపోషణకు కూటమి ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తోం దన్నారు. అర్హులైన ప్రతిఒక్క గిరిజన రైతుకు ప్రభుత్వ పథకాల ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

## క్వారీలకు వ్యతిరేకంగా గ్రామస్తుల నిరసన

**తిరుమలకుప్పం, (నినాదం):** తిరుమలకుప్పం గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి. తమ గ్రామానికి ఆనుకుని ఉన్న కొండల వద్ద ఏర్పాటు చేస్తున్న స్టోన్, గ్రావెల్ క్వారీలను గ్రామస్తులు వ్యతిరేకిస్తున్నారు. క్వారీల వల్ల పర్యావరణం దెబ్బతినడమే కాకుండా, తమ జీవనోపాధికి ముప్పు వాటిల్లుతోందంటూ స్థానిక గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్వారీ నిర్వహణకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, పనులకు వెళ్తున్న వాహనాలను గ్రామస్తులు అడ్డుకుంటున్నారు. మహిళలు, వృద్ధులు సైతం రోడ్డుపై బైఠాయిస్తూ తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా ఇక్కడ పగలు, రాత్రి అనే తేడా లేకుండా యంత్రాల శబ్దాలు, భారీ పేలుళ్లతో ఊరంతా వణికిపోతోందని, దుమ్ము ధూళి వల్ల శ్వాసకోస సమస్యలు తలెత్తుతున్నాయని బాధిత గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో అక్రమంగా కొనసాగుతున్న ఈ మైనింగ్ కార్య కలాపాల పట్ల అధికారుల తీరుపై స్థానికులు తీవ్ర స్థాయిలో మండి పడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా క్వారీ నిర్వహిస్తున్నా, అధికారులు నిద్రమత్తులో ఉన్నట్లు నటిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. మైనింగ్ మాఫియాకు కొందరు అధికారులు సహకరిస్తున్నారని.. అందుకే ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ, మైన్స్ శాఖాధికారులు స్వయంగా క్షేత్రస్థాయికి వచ్చి పరిశీలించి, ఈ క్వారీలను తక్షణమే నిలిపివేసే వరకు తాము ఆందోళన విరమించే ప్రసక్తే లేదని వారు భీష్మించుకున్నారు. గ్రామస్తుల ఆందోళనతో అక్కడ పరిస్థితి



సెగలు పుట్టిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో పోలీసులు గ్రామానికి చేరుకుని నిరసనకారులతో చర్చలు జరిపినప్పటికీ వారు వెనక్కి తగ్గడంలేదు. భారీ వాహనాల రాకపోకల వల్ల గ్రామంలోని రహదారులు కూడా ధ్వంసమవుతున్నాయని చెబుతున్నారు. పంట పొలాలు కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని క్వారీ అనుమతులను రద్దు చేయాలని, లేనిపక్షంలో తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

## గ్రామీణ క్రీడలు సంప్రదాయాలకు ప్రతీకలు

● మంత్రి దుర్గేశ్

**తూర్పుగోదావరి, (నినాదం):** గ్రామీణ క్రీడలు మన సంప్రదాయాలు.. సంస్కృతికి ప్రతీకలని రాష్ట్ర పర్యాటక, సంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా వడిశలేరులో వార్షిక ఎడ్ల బళ్ల పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. గన్నివారి తోటలోని జీఎస్ఎల్ మెడికల్ కాలేజీ ఆవరణలో పోటీలను నిర్వహిస్తున్నారు. కాలేజీ ఛైర్మన్ గన్ని భాస్కర రావు ఆధ్వర్యంలో గన్ని సత్యనారాయణమూర్తి స్మారకార్థం నిర్వహిస్తున్న ఈ పోటీలకు మంత్రి దుర్గేశ్ ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు. 7వ వార్షికోత్సవ ఎడ్ల బళ్ల పోటీలు, గుర్రాల పరుగు పోటీలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే క్రీడలు ప్రకృతి, పశు సంపద, వ్యవసాయంతో అనుబంధం కలిగి ఉంటాయన్నారు. అవి మన సంస్కృతి, సంప్రదాయాలను అద్దం పడతాయన్నారు. అంతేకాకుండా యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. భావి తరాలకు గ్రామీణ జీవన సౌందర్యాన్ని అందజేసే



మాధ్యమాలుగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. అందుకే ప్రతిఒక్కరూ గ్రామీణ క్రీడలకు ప్రోత్సహం అందించాలన్నారు. యువత కూడా ఉత్సాహంగా పోటీల్లో భాగస్వాములు కావాలని కోరారు. కూటమి ప్రభుత్వం కూడా సంప్రదాయ క్రీడల పరిరక్షణకు ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. గ్రామీణ సంస్కృతిని భావి తరాలకు అందేలా చూసేందుకు కట్టుబడి ఉందని ప్రకటించారు.

## భక్తుల ఆరోగ్య భద్రతే లక్ష్యం

### టీటీడీ ఛైర్మన్



**తిరుమల, (నినాదం):** తిరుమలకు వచ్చే భక్తుల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా నిర్ణయాలను తీసుకొని అమలు చేస్తున్నామని తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీఆర్ నాయుడు అన్నారు. అలిపిరి మెట్ల మార్గంలోని ఏడో మార్గంలో ఇటీవల ఫస్ట్ ఎయిడ్ సెంటరును ఏర్పాటు చేశారు. సెంటరు ప్రారంభోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్య ఆహ్వానితులుగా హాజరైన టీటీటీ ఛైర్మన్ ఫస్ట్ ఎయిడ్ సెంటరును టీటీడీ ఈఓ అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈఓ సిహెచ్.వెంకయ్య చౌదరితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ అలిపిరి నడక దారిలో ప్రతి రోజూ వేలాది మంది తిరుమలకు చేరుకుంటారన్నారు. వారి ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని ఏడో మైలు వద్ద ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ప్రారంభిం చామన్నారు. అపోలో కార్డియాక్ సెంటర్ సహకారంతో సెంటరును ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడ గుండె సంబంధిత ఆరోగ్య సమస్యలకు కూడా తక్షణ వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చామన్నారు. టీటీడీ, అపోలో వైద్యులతో శిక్షణ పొందిన పారామెడిక్స్ బృందం, ఈసిజి యంత్రం, ఆక్సిజన్ కాన్సంట్రేటర్, నెబ్యులైజర్, అవసరమైన ఔషధాలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.

## గ్రేటర్ విశాఖను కమ్మేస్తున్న కాలుష్యం



**విశాఖపట్నం, (నినాదం):** గ్రేటర్ విశాఖపట్నంను కాలుష్యం కమ్మేస్తోంది. నగరంలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకుంటోంది. నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో గాలి నాణ్యత క్షీణించడంతో పర్యావరణ శాఖ 'వార్నింగ్ బెల్స్' మోగించింది. ముఖ్యంగా శీతాకాలం ప్రభావం, పారిశ్రామిక ఉద్గారాలు తోడవ్వడంతో నగరంపై కాలుష్యం కోరలు చాస్తోంది. తాజా గణాంకాల ప్రకారం విశాఖలోని పలు ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచీ 'వెరీ పూర్' కేటగిరీలోకి పడిపోయింది. నగర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8 మానిటరింగ్ స్టేషన్ల ద్వారా సేకరించిన సమాచారం ఈ ఆందోళనకర పరిస్థితిని స్పష్టం చేస్తోంది.

**అత్యధికంగా**

నగరంలో అత్యధికంగా అశీల్ మెట్ట ప్రాంతంలో కాలుష్య తీవ్రత నమోదైంది. ఇక్కడ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 308 కు చేరుకోవడంతో స్థానికులు శ్వాస తీసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. అలాగే జ్ఞానపురంలో 240, ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఆటో నగర్, సూర్య బాగ్ వంటి రద్దీ ప్రాంతాల్లో కాలుష్య స్థాయి 217 గా రికార్డైంది. పారిశ్రామిక కార్యకలాపాలు, వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే ఈ ప్రాంతాల్లో గాలిలో ధూళికణాలు ఉండాల్సిన దానికంటే రెట్టింపు స్థాయిలో ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**మోస్తరుగా..**

మరోవైపు మింది, ఎంవీపీ కాలనీ, సీతమ్మధార వంటి నివాస ప్రాంతాల్లో కాలుష్యం ఓ మోస్తరుగా అంటే 132 పాయింట్లుగా నమోదైంది. అయినప్పటికీ గాలి నాణ్యత క్షీణిస్తుండటంతో వృద్ధులు, చిన్నపిల్లలు ఇబ్బంది పడుతున్నారు. శ్వాసకోశ వ్యాధులతో బాధపడేవారు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. నగరంలో పెరుగుతున్న ఈ కాలుష్య నియంత్రణకు కాలుష్య నియంత్రణ మండలి మరిన్ని కఠినచర్యలు తీసుకోవాలని, వాహన కాలుష్య నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని నగరవాసులు కోరుతున్నారు.

## అరకు ఘాట్ రోడ్డులో వాహనాల రద్దీ

**అల్లూరి సీతారామరాజు, (నినాదం):** అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లాలోని అరకు ఘాట్ రోడ్డులో వాహనాల రద్దీ భారీగా పెరిగింది. బొర్రా గుహల వద్ద వాహనాల రద్దీ కారణంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ క్రమంలో అరకు ఘాట్ రోడ్డులో వన్ వే ట్రాఫిక్ ఆంక్షలను పోలీసులు విధించారు. విశాఖపట్నం, ఎస్.కోట నుంచి అరకు వైపు మాత్రమే వాహనాలను అనుమతిస్తున్నారు. అరకు నుంచి ఘాట్ రోడ్డుకు వాహనాలను పర్మిషన్ ఇవ్వడం లేదు. మరోవైపు భారీ రద్దీ, ట్రాఫిక్ నేపథ్యంలో వుడెన్ బ్రిడ్జ్ సందర్శన వేళల్లో అధికారులు మార్పులు చేశారు. ఉదయం 6 నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 7 గంటల వరకు మాత్రమే పర్యాటకులను అధికారులు అనుమతిస్తున్నారు. అయితే ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 వరకు కూడా అనుమతించబోమని తన ప్రకటనలో వెల్లడించారు. ఇదిలా ఉంటే అల్లూరి జిల్లా ఏజెన్సీలో చల్లటి వాతావరణం పర్యాటకులను గిలిగింతలు పెడుతోంది. దీంతో జిల్లాలోని పర్యాటక ప్రాంతాలకు సందర్శకుల తాకిడి ఎక్కువైంది. వీకెండ్ కు తోడు వరుస సెలవులు కావడంతో పర్యాటకుల సందడితో అరకులో పండుగ వాతావరణం నెలకొంది. అరకు లోయలో హోటల్ గదులు నిండిపోయాయి. ముఖ్యంగా మాడగడ, వంజంగి మేఘాల కొండ వ్యూ పాయింట్లకు పలు రాష్ట్రాల నుంచి పర్యాటకులు పోటెత్తిరావడంతో ట్రాఫిక్ బాగా పెరిగింది. సుంకరిమెట్ట ఉడెన్ బ్రిడ్జ్ కు కూడా సందర్శకులు అమాంతంగా పెరిగారు. ఈ క్రమంలో నేడు కూడా ట్రాఫిక్ సమస్య కొనసాగుతూనే ఉంది. శనివారం, ఆదివారం రెండు రోజులు సెలువులు రావడంతో అరకు వచ్చే వారి సంఖ్య భారీగా ఉందని అధికార యత్రాంగం చెబుతోంది.

## ఫజల్ అలీ పునర్వ్యవస్థీకరణ
# కమిషన్ ఏర్పాటు దినం



స్వతంత్ర భారతంలో రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ ఒక ప్రధాన ఘట్టం, ముఖ్యమైన అంశం. దీని కోసం కేంద్ర ప్రభుత్వం వివిధ కమిటీలను నియమించగా, అవి పలు సిఫార్సులు చేశాయి. డిసెంబర్ 29 ఫజల్ అలీ కమిషన్ ఏర్పాటు దినం సందర్భంగా రాష్ట్రాల పునర్ విభజన కమిటీల గురించి పూర్వాపరాల గురించి తెలిపే ప్రయత్నం. ఖాన్ బహదూర్ సయ్యద్ సర్ ఫజల్ అలీ (19 సెప్టెంబర్ 1886 - 22 ఆగస్టు 1959) 15 అక్టోబర్ 1951 - 30 మే 1952 సుప్రీం కోర్టు న్యాయ మూర్తిగా, 1952 నుండి 1956 వరకు ఒడిశా గవర్నర్‌గా మరియు 1956 నుండి 1959 వరకు అస్సాం గవర్నర్‌గా ఉన్నారు. భారతదేశ రాష్ట్రాల పునర్వ్య వస్థీకరణ గురించి సిఫార్సులు చేసిన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్‌కు ఫజల్ అలీ నాయకత్వం వహించారు .బ్రిటీష్ సామ్రాజ్యం నుంచి 1947లో స్వాతంత్ర్యం పొందాకా భారతదేశం వేర్వేరు కేటగిరీలుగా విభజించి వుంది. అవి ఇలా ఉన్నాయి.పార్ట్ ఎ రాష్ట్రాలు (పాత బ్రిటీష్ ఇండియా ప్రావిన్సులు)...9 రాష్ట్రాలు: అస్సాం, బీహార్, బొంబాయి, తూర్పు పంజాబ్, మధ్యప్రదేశ్, మద్రాస్, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ పార్ట్ బి రాష్ట్రాలు (గత సంస్థానాలు లేదా ఒప్పంద రాష్ట్రాల సమూహాలు)...9 రాష్ట్రాలు: హైదరాబాద్, జమ్ము అండ్ కాశ్మీర్, మధ్యభారత్, మైసూర్, పాటి యాలా, తూర్పు పంజాబ్, రాష్ట్రాల యూనియన్ (పిఈపిఎస్‌యు), రాజస్థాన్, సౌరాష్ట్ర, ట్రావెన్కోర్- కొచ్చిన్, వింధ్య ప్రదేశ్‌బీ పార్ట్ సి రాష్ట్రాలు (గత సంస్థానాలు లేదా ప్రావిన్సులు)... 10 రాష్ట్రాలు: అజ్మీర్, కూర్గ్, కూచ్-బీహార్, భోపాల్, బిలాస్ పూర్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, కచ్, మణిపూర్, త్రిపురబీ పార్ట్ డి (కేంద్రపాలిత ప్రాంతం)..అండమాన్ అండ్ నికోబార్ దీవులు ఇవన్నీ బ్రిటీష్ వారి రాజకీయ, సైనిక, వ్యూహాత్మక ప్రణాళిక కు అనుకూలంగా ఏర్పడుతూ వచ్చాయి. స్వతంత్ర్య భారతంలో రాష్ట్రాల సరిహద్దులు పునర్వి భజనకు ఒక ప్రాతిపదిక కావాల్సి వచ్చింది. భాషల ప్రాతిపదికన పునర్విభజన జరగాలన్నది ప్రతి పాదనల్లో ఒకటి. 1920 నుంచి భారత జాతీయ కాంగ్రెస్ ప్రావిన్సు లను భాష ప్రాతిపదికన ఏర్పాటు చేయడానికి కట్టుబడివుంది. స్వాతంత్ర్యం వచ్చాక రాష్ట్రాలను భాషా ప్రాతిపదికన పునర్విభజిస్తా మన్నది కాంగ్రెస్ లక్ష్యాల్లో ఒకటి. ఇది 1945-46 ఎన్నికల మ్యాని ఫెస్టోలోని హామీల్లో కూడా చేరింది. విభజన సమయంలో మత వైషమ్యాలతో విపరీతమైన రక్త పాతం, హింస చోటు చేసు కోవడం వంటివి భారతదేశపు తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, తొలి ఉపప్రధాని, గృహమంత్రి వల్లభ్ భాయి పటేల్ మొదలైన వారిలో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుపై వైఖరిలో మార్పు తీసుకు వచ్చింది.1948లో రాజ్యాంగ అసెంబ్లీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ ఎస్.కె.దార్ (అలహాబాద్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి), జె.ఎన్.లాల్ (న్యాయవాది), పన్నాలాల్ (విశ్రాంత భారత సివిల్ సర్వీసెస్ అధికారి)లతో దార్ కమిషన్ ఏర్పాటు చేశారు. కమిషన్ తన నివేదికను సమర్పిస్తూ పూర్తిగా కానీ, ప్రధానంగా కానీ భాషా ప్రాతిపదికన రాష్ట్రాలను ఏర్పాటు చేయడం దేశ విస్తృత ప్రయోజ నాలకు అనుగుణమైనది కాదన్నారు. దార్ కమిషన్ సూచన లను అధ్యయనం చేయడానికి జవహర్లాల్ నెహ్రూ, వల్లభ్ భాయ్ పటేల్, పట్టాభి సీతారామయ్యలతో జేవీపీ కమిటీ వేశారు. కొత్త ప్రావిన్సుల ఏర్పాటు కు ప్రస్తుతం సరైన సమయం కాదనీ, ఆ కమిటీ తేల్చి చెప్పింది. రాష్ట్రాల పునర్విభజన కమిషన్ (ఎస్సార్సీ) లేదా ఫజల్ అలీ కమిషన్ డిసెంబర్ 29, 1953లో భారత కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల సరిహద్దులను పున: సమీక్షించ డంలో సలహా ఇచ్చేందుకు ఏర్పరిచింది. కమీషన్ లో ఫజల్ అలీ, కె.ఎం.పణిక్కర్, హెచ్.ఎం.కుంజ్రూలు ఉన్నారు. 1956 నాటి రాష్ట్రాల పునర్విభజన చట్టం, 1956లో పరిగణనలోకి తీసుకుంది.దీనికి అనుగుణంగా 1956లో పార్లమెంట్ రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టం, ఏడో రాజ్యాంగ సవరణ చేసింది. ఈ సవరణ ద్వారా పార్ట్ -ఎ,పార్ట్ -బి, పార్ట్-సి అనే వ్యత్యాసాలను రద్దు చేసి రాష్ట్రాలను పునర్ వ్యవస్థీ కరించింది. ఫలితంగా 14 రాష్ట్రా లు, ఆరు కేంద్రపాలిత ప్రాంతాలతో నూతన వ్యవస్థ అమల్లోకి వచ్చిం ది. తెలంగాణ ప్రాంతాన్ని కలుపుకొని ఆంధ్ర ప్రదేశ్ గా రాష్ట్రాన్ని పునర్ వ్యవస్థీ కరించారు. ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణతో కలిపి 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ అవతరించింది.

# సినీ సరస్వతీ ప్రియ పుత్రుడు పింగళి నాగేంద్రుడు

### డిసెంబర్ 29...
### పింగళి నాగేంద్రరావు జయంతి



పింగళి నాగేంద్రరావు ... తెలుగు సినిమా రంగంతో విడదీయరాని బంధం, సంబంధం అనుబంధం ఉన్న గొప్ప రచయిత.తెలుగు సినిమా రచయిత మాత్రమే కాదు. పాత్రికేయుడు, నాటక రచయిత కూడా. కృష్ణా పత్రిక, శారద పత్రికల్లో ఆయన ఉపసంపాదకుడుగా పనిచేసాడు. వింధ్య రాణి, నా రాజు, జేబున్నీసా, మేవాడు రాజ్య పతనం, క్షాత్ర హిందు, నా కుటుంబం, గమ్మత్తు చావు తదితర నాటకాలు ఆయన రాసినవే. అయన ఒక రచయితగా తెలుగు సినీ రంగానికి చేసిన సేవ మరిచి పోలేనిది. సినిమా సంభాషణలలో కొత్త హాస్య పదాలు సినిమాలలో కొత్త పాత్రలు సృష్టించి మరెన్నో ప్రయోగాలు చేసి సినీ సాహిత్య స్వరూపాన్ని మార్చివేసిన సినీ సరస్వతీ పుత్రుడు. జానపదమైనా, పౌరాణికమైనా, సాంఘికమైనా జానపదులు సైతం మెచ్చే సరళభాషను ఉపయోగించిన సినీ ఆదికవి. "సాహసం శాయరా డింభకా", "చూపులు కలిసిన శుభవేళ", "లాహిరి లాహిరి లాహిరిలో", "అహ నా పెళ్ళంట" వంటి సినిమాల పేర్లు పింగళి పాటల్లోనుంచి తీసుకున్నవే. 1939లో తీసిన గుణ సుందరి సినిమాలో పింగళి రాసిన 'శ్రీతులసి ప్రియతులసి జయమునీయవే' పాట నేటికీ మంగళ హారతి గా పాడుకోవడం వింటూనే ఉన్నాం.పింగళి నాగేంద్రరావు 29 డిసెంబరు 1901న శ్రీకాకుళం జిల్లా రాజాం పట్టణంలో జన్మించాడు. నాగేంద్రరావు తండ్రి గోపాలకృష్ణయ్య, తల్లి మహాలక్ష్మమ్మ.పింగళి బాల్యం, విద్యాభ్యాసం మచిలీపట్నంలోనే జరిగింది. పింగళి చిన్నతనంలోనే సాహిత్యంతోబాటు వృత్తి విద్యలను కూడా అధ్యయనం చేశారు. పింగళి లోని సాహిత్య పిపాసను గమనించిన భోగరాజు పట్టాభి సీతారామయ్య, మట్నూరి కృష్ణారావు పింగళిని ప్రోత్సహించారు. 1917లో పింగళి మెకానికల్ ఇంజనీరింగ్ లో డిప్లొమా తీసుకున్నాడు. తరవాత మచిలీపట్నంలోనే కొంతకాలం ఉపాధ్యాయునిగా పనిచేశాడు. 1918లో ఖరగ్పూర్ రైల్వే వర్క్ షాపులో అప్రంటీసుగా చేరాడు. ప్రముఖ యోగా గురువు బులుసు రామజోగారావు ఉపన్యాసాలకు ప్రభావితుడై 1920లో రైల్వే ఉద్యోగానికి రాజీనామా చేసి పింగళి జాతీయోద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు.ఆయన దివ్యజ్ఞాన సమాజం (థియోసాఫికల్ సొసైటీ) సభ్యుడిగా నమోదై ఉత్తర భారత దేశ మంతా పర్యటించి సబర్మతీ ఆశ్రమంలోచేరి బ్రహ్మచర్యం పాటించాలని నిర్ణయించుకుని జీవితాంతం బ్రహ్మచారిగా వుండిపోయాడు. కొంతకాలం కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యకర్తగా వ్యవహరించాడు. అప్పుడే 'జన్మభూమి' అనే దేశభక్తి పద్యకావ్యాన్ని రచించారు. ఫలితంగా బ్రిటీష్ ప్రభుత్వాధికారులకు ఆగ్రహానికి గురై, పింగళి జైలు పాలు కావాల్సి వచ్చింది. విడుదలయ్యాక పట్టాభి సీతారామయ్య సలహా మేరకు 1923లో 'శారద' అనే పత్రికకు సహసంపాదకుడుగా చేరి తన సాహిత్య రచనా వ్యాసంగం మీద దృష్టి సారించాడు. అదే సమయంలో బెంగాలి నాటకకర్త డి.ఎల్.రాయ్ రచించిన 'మేవార్ పతన్', 'పాషాణి' నాటకాలను తెలుగులోకి అనువదించాడు. అనువాద నాటకాలు కృష్ణాపత్రికలో ధారావాహికలుగా వెలువడ్డాయి. అదే స్ఫూర్తితో 'జేబున్నీసా', 'వింధ్యరాణి', 'నారాజు', 'క్షాత్రహిందూ', 'ఒకే కుటుంబం' వంటి నాటకాలను రాసి నాటక రచయితగా మంచి పేరు సంపాదించాడు. వాటిలో 'ఒకే కుటుంబం' నాటక రచనకు 1939లో నవ్యసాహితి సమితి సంస్థ ఉత్తమ నాటక రచనా బహుమతిని ప్రదానం చేసింది. విజయా సంస్థకు ఇరవై సంవత్సరాల సుదీర్ఘకాలం ఆస్థాన కవిగా భాసిల్లిన సాహిత్య వేత్త పింగళి. 1955 లో మిస్సమ్మలో లీల పాడిన రావోయి చందమామ మా వింత గాథ వినుమా, ఏమిటో ఈ మాయ ఓ చల్లని రాజా వెన్నెల రాజా అనే పాటలు ఇప్పటికీ బహుళ వ్యాప్తంగా ఉన్నాయి. మిస్సమ్మ పాత్రకోసం పింగళి ఆత్మాభిమానం, పెంకితనం, తలబిరుసుతనంతో కూడిన సంభాషణలు రచించాడు. పాండవుల వేషాలకు తగిన వారు దొరక లేదని, పాండవుల ప్రస్తావన అడుగడునా వస్తూనేవున్నా వారు తెరమీద కనపడకుండా పింగళి చిత్రకథను రూపొందించి హిట్ చేసిన పౌరాణిక సినిమా 'మాయాబజార్'. భారతీయ సినీ స్వర్ణోత్సవం సందర్భంగా సి ఎన్ ఎన్, ఐ బి ఎన్ సంస్థ వంద ఆల్ టైం గ్రేట్ భారతీయ సినిమాల గుర్తింపుకోసం సర్వే నిర్వహిస్తే, మాయాబజార్ సినిమా ప్రథమ స్థానంలో నిలిచింది. ఘటోత్కచ రాక్షస గణం లోని గురువు పేరును చినమయ అని నామకరణం చేశాడు. పింగళి... "మాయ" తెలుగు పదానికి 'బజార్' అనే ఉర్దూ పదం చేర్చి పౌరాణిక చిత్రానికి మకుటంగా పెట్టడం, ఎక్కడా 'బజార్' అనే పదాన్ని చిత్రంలో రానీయకుండా జాగ్రత్తపడడం పింగళి రచనా సామర్థ్యానికి ఉదాహరణ. ఈ సినిమా అద్భుత విజయాలను నమోదు చేసిన విషయం అవగతమే. ఈ సినిమాను తెలుగు, తమిళ భాషల్లో యేకకాలంలో నిర్మించిన సంగతి కూడా తెలిసిందే.ఈ సినిమాలో సత్యపీఠం, ప్రియదర్శిని, తస్మదీయులు, దుష్టచతుష్టయము, జియ్యా, వీరతాళ్ళు, రత్నగింబళి, గిల్పం, శాకంబరీ దేవి ప్రసాదం వంటి కొత్త పదాలను పింగళి ప్రవేశపెట్టాడు. 'ఎవరూ కనిపెట్టకుండా మాటలెలా పుడతాయి' అంటుండే వారు. 'రసపట్టులో తర్కం కూడదు', 'భలే మామా భలే', 'ఇదే మన తక్షణ కర్తవ్యము' వంటి మాటల్ని కూడా ప్రయోగాత్మకంగా వాడగా, నేటికీ అవి వాడుకలో వుండటం విశేషం..1958లో పింగళి నాగేంద్రరావు జయంతి సంస్థ కె.వి.రెడ్డి దర్శకత్వంలో నిర్మించిన 'పెళ్లినాటి ప్రమాణాలు' చిత్రానికి, 1960 లో సారథీ వారి 'మహాకవి కాళిదాసు' సినిమాకి కథ, మాటలు, పాటలు సమకూర్చారు. 1959లో విజయావారి 'అప్పుచేసి పప్పుకూడు' సాంఘిక కామెడీ చిత్రానికి పాటలు మాత్రం రాశారు. 'మహాకవి కాళిదాసు' చిత్రం జాతీయ స్థాయిలో ఉత్తమ చిత్రంగా రజత పతాకాన్ని పొందింది. తమిళంలోని 'జగదల్ ప్రతాపన్' చిత్రాన్ని స్ఫూర్తిగా తీసుకొని విజయా సంస్థ 1961లో 'జగదేకవీరుని కథ' అనే చిత్రాన్ని నిర్మించింది. ఈ చిత్రంలో పౌరాణిక అంశాలను మేళవిస్తూ పింగళి ఈ చిత్రానికి నవరస భరితంగా రచన చేశారు..1962లోనే బి.ఎస్. రంగా నిర్మించిన 'మహామంత్రి తిమ్మరుసు' చిత్రానికి కథ, మాటలు పాటలు పింగళి సమకూర్చారు. ఈ చిత్రానికి జాతీయ స్థాయిలో రాష్ట్రపతి రజత పతకం దక్కింది. గుమ్మడి చలనచిత్ర జీవితంలో ఈ చిత్రం ఒక కలికి తురాయి. 1963లో కె.వి.రెడ్డి జయంతి పిక్చర్స్ బ్యానర్ మీద 'శ్రీకృష్ణార్జున యుద్ధం' చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రానికి కథ, మాటలు, పాటలు పింగళి సమకూర్చాడు. అర్జునుడు వేసే వేషానికి సరదాగా 'అజిభీదఫపా స్వాములు' అని అర్జునుని వివిధ నామాలను గుర్తుచేస్తూ పేరు పెట్టాడు పింగళి. 'సి.ఐ.డి' (1965), రాజకోట రహస్యం' (1971) చిత్రానికి, 'శ్రీకృష్ణసత్య' (1971) చిత్రానికి పింగళి మాటలు, పాటలు సమకూర్చారు. ఎన్ టి ఆర్ 1977లో నిర్మించిన 'చాణక్య చంద్రగుప్త' సినిమాకు చివరి సారిగా పింగళి కథ, మాటలు సమకూర్చాడు. పింగళి నాగేంద్రరావు 1971 మే 6న కన్నుమూశాడు.

-రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్ 9440595494

# ఫుట్‌బాల్ చరిత్రలో సువర్ణ అధ్యాయం

### పీలే క్రీడా జీవితం
### డిసెంబర్ 29... పీలే వర్ధంతి



ఫుట్‌బాల్ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం.. .ప్రపంచానికి పీలేగా సుపరిచితమైన ఎడ్సన్ అరంటెస్ డొ నాసిమియాంటో క్రీడా జీవితం. ఫుట్‌బాల్‌ను ప్రపంచ వ్యాప్తంగా ప్రజాదరణ పొందే క్రీడగా మార్చిన గొప్ప క్రీడాకారుడు.బ్రెజిల్ జాతీయ గర్వం అయిన పీలే, తన అద్భుతమైన నైపుణ్యం, ప్రతిభ, సమర్థతతో ఫుట్‌బాల్‌ను ఒక కళగా మార్చాడు.

**ప్రారంభ జీవితం**
1940 అక్టోబర్ 23న బ్రెజిల్‌లోని త్రెస్ కోరాకోస్ అనే చిన్న గ్రామంలో పీలే జన్మించాడు. పీలే తండ్రి డోండిన్హో స్వయంగా ఒక ఫుట్‌బాల్ ఆటగాడు. తండ్రి నుండి ప్రేరణ పొందిన పీలే, చిన్నతనం లోనే గోల్స్ చేయడంలో ప్రతిభ చూపించేవాడు. ఆట కోసం బూట్లు లేకుండానే ఆయన ఆటకు సాధన చేస్తుండటం ప్రత్యేకత.పీలే కుటుంబ ఆర్థిక పరిస్థితి దీనాతి దీనంగా ఉండేది. కానీ, ఆటపై ఉన్న ఆసక్తి, కష్టపడే తత్వం వల్ల ఆయన జీవితాన్ని మార్చుకునే స్థాయికి ఎదిగాడు.

**ఫుట్‌బాల్ కెరీర్ ప్రారంభం**
పీలే తన ప్రొఫెషనల్ కెరీర్‌ను 1956లో సాంటోస్ ఫుట్‌బాల్ క్లబ్ ద్వారా ప్రారంభించాడు. కేవలం 15 ఏళ్ల వయస్సులోనే క్లబ్ తరఫున అరంగేట్రం చేసి, తన మొదటి మ్యాచ్‌లోనే గోల్ సాధించాడు. సాంటోస్ క్లబ్‌లో 19 ఏళ్ల పాటు ఆడుతూ, ప్రపంచ స్థాయి జట్టుగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించాడు.

**కెరీర్‌లో ముఖ్యమైన ఘట్టాలు:**
క్లబ్ తరఫున 1,000కు పైగా గోల్స్ సాధించడం,1962, 1963లో క్లబ్‌ను కొపా లిబర్టడోరెస్ విజేతగా నిలపడం, సాంటోస్‌ను అంతర్జాతీయ కీర్తిప్రతిష్టలు పొందే జట్టుగా మార్చడం.అంతర్జాతీయ కెరీర్ పీలే బ్రెజిల్ జాతీయ జట్టు తరఫున 1957లో అరంగేట్రం చేశాడు. 1958లో 17 ఏళ్ల వయస్సులో తన మొదటి ఫిఫా ప్రపంచ కప్‌లో పాల్గొని బ్రెజిల్ జట్టును విజేతగా నిలిపాడు. ఈ విజయంతో ఫుట్‌బాల్ ప్రపంచంలో అద్భుత ఆటగాడిగా గుర్తింపు పొందాడు.

**ముఖ్యమైన ప్రపంచ కప్‌లు...**
**1958 ప్రపంచ కప్:** ఫైనల్లో స్వీడన్ జట్టుపై 5-2తో విజయం, 17 ఏళ్ల వయస్సులో రెండు గోల్స్ చేయడం, 1962 ప్రపంచ కప్ ఆడిన మొదటి మ్యాచ్‌లో గాయం పొందినా, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.
**1970 ప్రపంచ కప్:** జట్టును మూడోసారి ఛాంపియ న్‌గా నిలిపాడు. గోల్స్ చేయడంతో పాటు పాస్‌ల ద్వారా జట్టుకు అనేక అవకాశాలు కల్పించాడు. పీలే 92 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 77 గోల్స్ సాధించాడు, ఇది ఇప్పటికీ బ్రెజిల్ జట్టుకు అత్యధిక గోల్స్ చేసిన రికార్డు.

**పీలే ఆట నైపుణ్యాలు...**
గోల్ స్కోరింగ్ సామర్థ్యం: తన కెరీర్‌లో మొత్తం 1,281 గోల్స్ చేసి ప్రపంచ రికార్డు సృష్టించాడు. ప్రత్యర్థులను మించి తన వేగంతో అందరినీ ఆశ్చర్య పరిచేవాడు.
**టెక్నికల్ నైపుణ్యం:** బాల్ కంట్రోల్, డ్రిబ్లింగ్, మరియు సృజనాత్మక ఆటతీరు పీలేకు ప్రత్యేక గుర్తింపు తెచ్చాయి. ఆటలో జట్టును ఇన్స్పైర్ చేయడంలో పీలే అద్భుతంగా వ్యవహరించాడు.

**పురస్కారాలు, గౌరవాలు**
ఫిఫా శతాబ్దపు ఆటగాడు (1999),
ఒలింపిక్ శతాబ్దపు క్రీడాకారుడు (1999), బాలన్ డి'ఓర్ హనరరీ అవార్డ్ (2014),
యునెస్కో గుడ్‌విల్ అంబాసిడర్, బ్రెజిల్ ప్రభుత్వం పీలేకు ప్రత్యేక జాతీయ పురస్కారాలను అందించింది.

**పీలే ప్రభావం**
పీలే తన ఆటతో కేవలం ఫుట్‌బాల్ ప్రపంచానికే కాకుండా సామాజిక రంగంలో కూడా ప్రభావాన్ని చూపించాడు. పీలే ఫుట్‌బాల్‌ను సాధారణ క్రీడగా కాకుండా, ప్రజల గుండెల్లో నిలిచిపోయే కళగా మార్చాడు.

**సామాజిక సేవలు:**
పీలే ఫుట్‌బాల్ గ్లోబల్ అంబాసిడర్‌గా పనిచేసి, యువతకు స్ఫూర్తి ఇచ్చాడు.పేదల కోసం అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నాడు.

**మరణం**
పీలే 2022 డిసెంబర్ 29న క్యాన్సర్‌తో పోరాడి కన్ను మూశాడు. ఆయన మరణం ప్రపంచ ఫుట్‌బాల్‌కు తీరని లోటు.
పీలే ఓ ఆటగాడిగా, ఓ ప్రేరణగా, ఓ సంస్కృతిగా ప్రపంచ ఫుట్‌బాల్ చరిత్రలో నిలిచి పోయాడు. "పీలే" అనే పేరు వినగానే ఫుట్‌బాల్ అభిమానుల గుండెల్లో గర్వంతో పాటు స్ఫూర్తి కలుగుతుంది.పీలే జీవితచరిత్ర ఫుట్‌బాల్ ఆటకు ఒక సువర్ణ అధ్యాయం.

-రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్ 9440595494

# సక్సెస్ ఫుల్ డైరెక్టర్ భాస్కర్ రావు

**డిసెంబర్ 29...బైరిశెట్టి భాస్కరరావు వర్ధంతి**



తెలంగాణ ప్రాంతానికి చెంది, ఎక్కువ తెలుగు సినిమాలను రూపొందించిన దర్శకుడు భాస్కరరావు. ఆయన దర్శకత్వం వహించింది తక్కువ సినిమాలే అయినా, వాటిలో ఎక్కువ విజయాన్ని సాధించడం ఆయన దర్శకత్వ ప్రతిభకు నిదర్శనం. కుటుంబ బంధాలను తెరమీద ఆవిష్కరించడంలో ఆయనది ప్రత్యేకత. అనేక చిత్రాలకు సహాయ దర్శకుడిగా పనిచేసిన అనుభవంతో, దర్శకుడిగా, కృష్ణ హీరోగా 'మనుషులు మట్టి బొమ్మలు' (1974) తొలి చిత్రాన్ని రూపొందించి, కథకుడిగా నంది అవార్డును అందుకున్నాడు. 1936, జనవరి 29 లో సికింద్రాబాద్‌లోని ఘాస్‌మండిలో కృష్ణయ్య, కమలమ్మ దంపతులకు జన్మించాడు. భాస్కరరావు మహబూబ్ కాలేజీలో ఎనిమిదవ తరగతి పూర్తి చేశాడు. 8వ తరగతి వరకూ చదివిన భాస్కరరావుకు చిన్నప్పట్నుంచీ సినిమాలంటే ఆసక్తి. ఆ ఇష్టంతోనే 1959లో ఆయన మద్రాస్ చేరుకున్నాడు. నాటి గొప్ప దర్శకులు ఆదుర్తి సుబ్బారావు, తాపీ చాణక్య, వి.మధుసూదనరావు, భీమ్‌సింగ్ దగ్గర సహాయకునిగా దాదాపు 40 చిత్రాలకు పనిచేశాడు. దర్శకునిగా భాస్కరరావు తొలి చిత్రం 'మనుషులు మట్టి బొమ్మలు'. కృష్ణ, జమున ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రం ద్వారా ఉత్తమ కథా రచయితగా నంది అవార్డును కూడా అందుకు న్నాడు భాస్కరరావు. ఆ సినిమాతో గుర్తింపును పొందిన ఆయన కృష్ణ, కృష్ణంరాజు, చిరంజీవి, మోహన్‌బాబు, జయసుధ లాంటి అగ్ర నటీనటులతో 18 సినిమాల్ని రూపొందించారు. అత్యధికంగా కృష్ణంరాజు 5, జయసుధతో 7 చిత్రాల్ని తెరకెక్కించారాయన. కథానాయకుడిగా మోహన్‌బాబు కెరీర్‌ను మలుపుతిప్పిన 'గృహప్రవేశం' (1982) చిత్రానికి దర్శకుడు ఆయనే. భాస్కరరావు రూపొందించిన రెండు పదుల చిత్రాల్లో అధికశాతం విజయం సాధించాయి. ఆ తర్వాత కృష్ణతోనే చల్ మోహనరంగ ('78), శోభన్‌బాబుతో శ్రీవారు ('85), సక్కనోడు ('86), ఉమ్మడి మొగుడు ('87), కృష్ణంరాజుతో ధర్మాత్ముడు ('83), భారతంలో శంఖారావం ('84), అగ్గిరాజు ('85), సర్దార్ ధర్మన్న ('87), శ్రీరామ చంద్రుడు ('89) చిత్రాలను రూపొందించాడు. మోహన్‌బాబు కథానాయకుడిగా గృహ ప్రవేశంతో పాటు గృహలక్ష్మి ('94), కల్యాణ తిలకం ('85) చిత్రాలను, చిరంజీవితో రాధా మై డార్లింగ్ ('82)ను ఆయన తీశాడు. 'కుంకుమ తిలకం', 'చదరంగం', 'మామా కోడళ్ల సవాల్', 'ఆస్తులు అంతస్తులు' చిత్రాల దర్శకుడు కూడా ఆయనే. జయసుధ నాయికగా ఆయన ఎక్కువ చిత్రాలు రూపొందించాడు. భాస్కరరావు చిత్రాల్లో కుటుంబ జీవనంలోని అనుబంధాలు, ఆత్మీయతలు, కలతలు, కలహాలు ప్రధానంగా కనిపిస్తాయి. తెలుగు చిత్ర పరిశ్రమ మద్రాస్ నుంచి హైదరాబాద్ తరలి వచ్చాక, తన స్నేహితుడు, నటుడు, దర్శకుడు అయిన ఎం. ప్రభాకరరెడ్డితో పాటే ఆయన కూడా హైదరాబాద్ కు వచ్చేశాడు. కోఠిలో స్థిర నివాసం ఏర్పరచు కున్నాడు. రెండు దశాబ్దాలుగా ఆయన దర్శకత్వానికి దూరంగా ఉంటూ, ఆయన 2014, డిసెంబరు 29 న మరణించాడు.

-రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్... 9440595494

# అభివృద్ధి పేరిట అప్రకటిత యుద్ధం

**బాక్సైట్ మైనింగ్, విచ్ఛిన్నమవుతున్న గిరిజన సంస్కృతి**

**అడవి బిడ్డల ఆత్మగౌరవం**

**కొండలనే దైవాలుగా కొలిచే సంస్కృతి**



భారతదేశంలోని బాక్సైట్ నిక్షేపాలు కేవలం భూగర్భ సంపద మాత్రమే కాదు, అవి తరతరాలుగా ఈ గడ్డను నమ్ముకుని జీవిస్తున్న గిరిజన తెగల జీవనాడులు. ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద నిల్వలు మన దేశంలో ఉన్నాయని ప్రభుత్వం గణాంకాలు చూపుతున్నా, ఆ సంపద మారుమూల అటవీ ప్రాంతాల్లోని ఆదివాసీల ఆరాధ్య దైవాలైన కొండల కింద నిక్షిప్తమై ఉంది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లోని గిరిజనులు ఈ కొండలను కేవలం రాళ్లుగా చూడరు, అవి తమ ఉనికికి ఆధారమైన జీవధారలని, తమ పూర్వీకుల ఆత్మలు అక్కడ కొలువై ఉంటాయని నమ్ముతారు. వేల ఏళ్లుగా పర్యావరణాన్ని కన్నబిడ్డల్లా కాపాడుకుంటూ, ప్రకృతి సమతుల్యతను రక్షిస్తున్న ఈ మూలవాసులకు బాక్సైట్ నిల్వలు నేడు వారి అస్తిత్వాన్నే దెబ్బతీసే శాపంగా మారాయి. ఆదివాసీల జీవనవిధానం ప్రకృతితో పెనవేసుకుపోయి ఉంటుంది, వారు అడవి నుండి తీసుకునేది తక్కువ, అడవికి తిరిగి ఇచ్చేది ఎక్కువ. పచ్చని అడవుల్లో పక్షుల కిలకిలరావాలు, సెలయేర్ల గలగలల మధ్య సాగే వారి బతుకు చిత్రం స్వచ్ఛమైన మానవీయ విలువలకు ప్రతిరూపం. వారు పర్యావరణ పరిరక్షకులుగా, అటవీ సంపదకు కాపలాదారులుగా ఉంటూ భూగోళాన్ని వేడెక్కకుండా కాపాడుతున్నారు. ఏ ఆధునిక విజ్ఞానం లేకపోయినా, ఏ కొండ ఏ చెట్టును రక్షించాలో వారికి తెలిసినంతగా ఎవరికీ తెలియదు. అడవిలో లభించే పండ్లు, తేనె, మూలికలతోనే వారి ఆరోగ్యం, ఆహారం ముడిపడి ఉన్నాయి. వారి పండగలు, పాటలు, నృత్యాలు అన్నీ ఈ ప్రకృతి మాతకు సమర్పించే కృతజ్ఞతా నివేదనలే. బాక్సైట్ తవ్వకాల పేరుతో కార్పొరేట్ శక్తులు ఈ పచ్చని అడవులపై కన్నేయడం వారి ప్రశాంత జీవనాన్ని కల్లోలపరుస్తోంది. రాజ్యాంగం కల్పించిన గ్రామసభల హక్కులను తుంగలో తొక్కి ప్రభుత్వం మైనింగ్ అనుమతులు ఇవ్వడం గిరిజన తెగలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. బాక్సైట్ కొండలు సహజంగా వర్షపు నీటిని నిల్వ చేసే స్పాంజి లాంటి అద్భుత శక్తిని కలిగి ఉంటాయి, వీటిని మైనింగ్ ద్వారా తవ్వడం వల్ల గిరిజన గ్రామాలలోని సహజ జలవనరులు ఎండిపోయి వారి వ్యవసాయం మరియు ప్రాథమిక జీవనోపాధి సర్వనాశనమవుతున్నాయి. దేశ ప్రగతి పేరిట గిరిజన సంస్కృతిని, వారి ఆస్తిని కార్పొరేట్ శక్తుల బలిపీఠం ఎక్కించడం ప్రజాస్వామ్య విలువలకే విరుద్ధం. గిరిజనుల అనుమతి లేని ఏ మైనింగ్ ప్రాజెక్ట్ అయినా వారిపై జరిగే అప్రకటిత యుద్ధంగానే ఆదివాసీ సంఘాలు భావిస్తున్నాయి. ఒక పక్క అభివృద్ధి అని ప్రగల్భాలు పలుకుతూనే, మరోపక్క గిరిజనులను వారి మాతృభూమి నుండి దూరం చేయడం రాజ్యాంగం కల్పించిన ఐదో షెడ్యూల్ మరియు పెసా చట్టాల తీవ్ర ఉల్లంఘన. ఈ ప్రాంతాల్లో గనుల తవ్వకం వల్ల పర్యావరణ వ్యవస్థ చిన్నాభిన్నమై, గాలి మరియు నీరు కలుషితమై గిరిజనుల ఆరోగ్యం క్షీణిస్తోంది. వారి సామాజిక కట్టుబాట్లు కూడా ఈ వలసల వల్ల కనుమరుగవుతున్నాయి. ఫలితంగా అభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన ఆదివాసీలు, తమ సొంత నేల మీద శరణార్థులుగా మిగిలిపోతున్నారు. తమ అడవిని, భూమిని కాపాడుకోవడానికి గిరిజనులు చేస్తున్న పోరాటం కేవలం వారి కోసం మాత్రమే కాదు, రాబోయే తరాలకు ప్రకృతిని అందించడానికి చేస్తున్న మహా యజ్ఞం.

**ఆర్థిక గణాంకాలు మరియు పారిశ్రామిక వృద్ధి**
అల్యూమినియం ఉత్పత్తిలో బాక్సైట్ నుండి అల్యూమినాను వేరు చేయడం అత్యంత కీలకమైన ప్రక్రియగా మారుతోంది. ప్రస్తుతం భారత జీడీపీలో అల్యూమినియం రంగం వాటా 2 శాతంగా ఉండగా, 2023 నాటికి దీని మార్కెట్ విలువ 11.29 మిలియన్ డాలర్లకు చేరుకుంది. ఆదిత్య బిర్లా గ్రూప్‌కు చెందిన హిందాల్కో, వేదాంత మరియు ప్రభుత్వ రంగ సంస్థ నాల్కో వంటి కంపెనీలు ప్రపంచ స్థాయి ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉండి భారీ లాభాలను ఆర్జిస్తున్నాయి. నాల్కో వంటి కంపెనీలు 158 శాతం నికర లాభాలను గడిస్తున్నా, క్షేత్రస్థాయిలో ఆ నిక్షేపాలున్న భూమి పుత్రులు మాత్రం తమ సొంత నేలపైనే కూలీలుగా మారి పేదరికంలో మగ్గిపోతున్నారు. అల్యూమినియంకు ప్రపంచవ్యాప్తంగా విమాన తయారీ నుండి ప్యాకేజింగ్ వరకు భారీ డిమాండ్ ఉండటంతో భారతీయ కంపెనీల ఆదాయం గణనీయంగా పెరుగుతోంది. కానీ ఈ గణాంకాలు గిరిజన గూడాల్లో ఆకలి కేకలను ఆపలేకపోతున్నాయి. సంపద సృష్టిస్తున్న చోటే దారిద్ర్యం తాండవించడం అనేది పారిశ్రామిక వృద్ధిలో ఉన్న లోపానికి నిదర్శనం.

**సుంకాల పోరు... విధానపరమైన వైరుధ్యాలు**
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అస్తవ్యస్తమైన సుంకాల విధానం వల్ల ప్రస్తుతం ఒక ఆసక్తికరమైన వైరుధ్యమైన పరిస్థితి నెలకొంది. బడా కంపెనీలు మరియు చిన్న తరహా పరిశ్రమల మధ్య ప్రయోజనాల ఘర్షణ మొదలైంది. ఒకవైపు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ మినరల్ ఇండస్ట్రీస్ వంటి సంస్థలు దిగుమతి సుంకాన్ని ప్రస్తుతమున్న 7.5 శాతం నుండి 15 శాతానికి పెంచాలని కోరుతున్నాయి. తద్వారా దేశీయంగా తాము ఉత్పత్తి చేసే లోహానికి ఎక్కువ ధర పొందే అవకాశం ఉంటుందని వారి భావన. అయితే, దీనికి విరుద్ధంగా అల్యూమినియం సెకండరీ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ వంటి చిన్న పరిశ్రమల సంఘాలు సుంకాన్ని తగ్గించాలని వేడుకుంటున్నాయి. ముడి పదార్థాల ధరలు పెరిగితే వేలాది చిన్న పరిశ్రమలు మూతపడి లక్షలాది మంది ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమల మధ్యే ఏకాభిప్రాయం లేని ఈ తరుణంలో ప్రభుత్వం ఎవరి పక్షాన నిలబడాలో తెలియక సతమతమవుతోంది. ఈ మొత్తం వ్యవహారంలో చివరగా మిగిలేది ఒక పెద్ద గందరగోళం మాత్రమే. ఒకవైపు మన దేశంలో 3 వేల మిలియన్ టన్నుల నిల్వలు ఉన్నాయని గర్వంగా చెబుతున్నాం, కానీ తీరా చూస్తే దేశీయ అవసరాల కోసం 55 శాతం బాక్సైట్‌ను చైనా, రష్యా వంటి విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నాం. ఒకవేళ విదేశాల నుండి దిగుమతి చేసుకోవడమే పరిష్కారమైతే, మన దేశంలోని గిరిజన ప్రాంతాలను తవ్వి, వారి సంస్కృతిని విచ్ఛిన్నం చేయాల్సిన అవసరం ఏముంది? నిక్షేపాలు మన కాళ్ల కిందే ఉన్నాయి, కానీ విదేశీ కంపెనీలకు డాలర్లు చెల్లించి లోహాన్ని కొంటున్న మన విధానం పాలకుల ప్రణాళికా లోపమా లేక కార్పొరేట్ కంపెనీల వ్యూహమా అనేది అర్థం కాని పరిస్థితి.ఇంట్లో ధాన్యం రాశులు ఉన్నా, పక్కింటి వాడి దగ్గర అప్పు తెచ్చుకుని అన్నం వండుకున్నట్లుగా నేడు భారత బాక్సైట్ రంగం పరిస్థితి తయారైంది. ఒకవైపు స్వదేశీ ఖనిజాన్ని వెలికితీసి విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయాలన్న లక్ష్యం నెరవేరడం లేదు, మరోవైపు అభివృద్ధి పేరిట ఆదివాసీల జీవన హక్కును కాలరాస్తున్నాం. ఇన్ని కోట్ల టన్నుల బాక్సైట్ ఉండి కూడా మన దేశం దిగుమతులపైనే ఆధారపడటం అనేది భారత మైనింగ్ విధానంలో ఉన్న అతిపెద్ద వైఫల్యానికి నిదర్శనం. ఒకవేళ విదేశాల నుండే దిగుమతి చేసుకోవాల్సి వస్తే, ఇంకెందుకు ఈ పచ్చని కొండల విధ్వంసం? ఇంకెందుకు గిరిజనుల ఆత్మగౌరవాన్ని బలిపీఠం ఎక్కించడం? ప్రభుత్వం ఎవరి వైపు ఉండాలో తేల్చుకోలేక ఇరు వర్గాల మధ్య ఊగిసలాడుతోంది. కానీ ఈ విధానపరమైన అస్పష్టత మరియు గందరగోళానికి బలవుతున్నది మాత్రం గిరిజనులే. అడవిని నమ్ముకున్న ఆదివాసీలను శరణార్థులుగా మార్చి, పర్యావరణాన్ని నాశనం చేసి సాధించే ఈ లోపభూయిష్టమైన 'అభివృద్ధి' దేశానికి నిజంగా అవసరమా అన్నది పాలకుల విజ్ఞతకే వదిలేయాలి. ఇప్పటికైనా ప్రభుత్వం కార్పొరేట్ లాభాల కంటే, గిరిజన ఆత్మగౌరవానికి మరియు పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయాల్సిన అవసరం ఉంది. గందరగోళ రాజకీయాల్లో ఆదివాసీల బతుకు లను గాలికి వదిలేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు.



-వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863

## నామినేటెడ్ వల్ల రైతులకు సహకారం అంతంత మాత్రమే

**జమ్మికుంట, డిసెంబర్ 28 (నినాదం):**
.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు నామినేటెడ్ పాలక వర్గాలు వస్తే రైతులకు సహకారం అంతంత మాత్రమే ఉంటుందని వీణవంక మండలం బొంతుపల్లి సర్పంచ్,మాజీ ఉప సర్పంచ్ లు, వీణవంక పీఏసీ ఎస్ సభ్యులైన, బావు సంపత్, చదువు జితేందర్ రెడ్డి, నరహరి మల్లారెడ్డి అన్నారు.మార్కెట్ కమిటీల వలె పీఏ సీఎస్ లకు సైతం చైర్మన్ వైస్ చైర్మన్, డైరెక్టర్ లను నామినేటెడ్ చేస్తారని గత వారం రోజులుగా వార్తలు వస్తున్నాయని, అలా ఐతే జవాబు దారుతనం ఉండదని మల్లారెడ్డి అన్నారు. ఈ ఎన్నికలు పార్టీ రహిత గుర్తులతో జరిగే విషయం విధితమే అన్నారు.పాలక వర్గాలు నాంనేట్ చేయడం వలన సహకార సంఘాల్లో తప్పులు, అక్రమాలు జరిగితే బయటకు చెప్పే వారు ఉండరని, అందులో అధికార పార్టీ వారే ఉండడం వలన పనిచేసే ఉగ్యోగులు సతమతం అవుతారని అన్నారు. సంఘ సభ్యులచే డైరెక్టర్లను ఏన్ను కోబడితే,వారికి నచ్చిన వారిని ఎన్నుకుంటారని, నామనేటెడ్ ఐతే అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి సేవచేసే వారికీ పదవులిస్తారని ఇక్కడ కావలిసింది పార్టీకి సేవ చేసే వారు కాదు, రైతులకు సేవచేసే వారు కావాలన్నారు. అందరు అధికార పార్టీ వారైతే జవాబుదారితనం కొరవడుతుందన్నారు.

## క్యాల్షియం అసలు రోజుకు ఎవరికి

# ఎంత అవసరం..?

### ఏయే ఆహారాల్లో ఇది లభిస్తుంది..?




**శరీరం క్రమం తప్పకుండా పనిచేయాలంటే మనం పోషకాలను శరీరానికి నిరంతరం అందిచాల్సి ఉంటుంది. విటమిన్లు, ఖనిజ లవణాలు వంటి పోషకాలను మనం అందించినప్పుడే మన శరీరం సాఫీగా క్రియలను నిర్వర్తిస్తుంది. విటమిన్లు వంటి పోషకాలు మనం తినే ఆహారం నుండి శరీరం శక్తిని ఉపయోగించుకోవడానికి సహాయ పడతాయి. ఇక ఖనిజ లవణాలు శరీర ప్రక్రియలను నిర్వర్తించడంలో సహాయపడతాయి. మన శరీరానికి కావల్సిన పోషకాల్లో క్యాల్షియం కూడా ఒకటి. ఎముకలు, దంతాలు ఆరోగ్యంగా, బలంగా ఉండడానికి క్యాల్షియం చాలా అవసరం. అస్థిపంజర నిర్మాణానికి కూడా క్యాల్షియం చాలా అవసరరం. అలాగే రక్తనాళాల సంకోచానికి, వాటి విస్తరణకు, కండరాల సంకోచానికి, నాడీ వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి కూడా క్యాల్షియం చాలా అవసరం.**

**క్యాల్షియం లోపిస్తే..?...**

కానీ మనలో చాలా మంది క్యాల్షియం లోపంతో బాధపడుతున్నారు. రక్తంలో క్యాల్షియం తక్కువగా ఉండడం వల్ల ఎముకలు బలహీనంగా , పెళుసుగా మారడం, చిన్న గాయాలకే ఎముకలు విరగడం, ఆస్టియోపోరోసిస్, దంతాలు వదులవ్వడం, దంతాల సమస్యలు రావడం వంటివి జరుగుతాయి. అలాగే నీరసం, అలసట, కండరాల సమస్యలు, చర్మం మంట రావడం జరుగుతుంది. అంతేకాకుండా శరీరంలో క్యాల్షియం లోపించడం వల్ల గోర్లు పెళుసుగా మారడం, ప్రీమెన్స్ట్రువల్ సింద్రోమ్ బారిన పడడం జరుగుతుంది. క్యాల్షియం లోపం వల్ల డిప్రెషన్ వంటి మానసికపరమైన సమస్యలను కూడా ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇక 50 ఏళ్లు, అంతకంటే తక్కువ వయసు ఉన్న మహిళలకు రోజుకు 1000 మిల్లీ గ్రాములు, 50 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయసు ఉన్న మహిళలకు 1200 మిల్లీ గ్రాముల క్యాల్షియం అవసరమవుతుంది.

**పురుషులకు అయితే..?...**

అదేవిధంగా 70 ఏళ్లు, అంతకంటే తక్కువ వయసు ఉన్న పురుషులకు 1000 మిల్లీ గ్రాములు, 70 ఏళ్లు పైబడిన పురుషులకు 1200 మిల్లీగ్రాముల క్యాల్షియం అవసరమవుతుంది. మనలో చాలా మంది క్యాల్షియం లోపం నుండి బయటపడడానికి వైద్యుల సలహా మేరకు క్యాల్షియం సప్లిమెంట్స్ ను వాడుతూ ఉంటారు. కానీ మనం తీసుకునే ఆహారాల ద్వారా కూడా మనం క్యాల్షియం లోపాన్ని అధిగమించవచ్చు. క్యాల్షియం ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల క్యాల్షియం లోపం తగ్గడంతో పాటు మొత్తం శరీరానికి కూడా మేలు కలుగుతుంది. క్యాల్షియం లోపంతో బాధపడే వారు తీసుకోదగిన ఆహారాల గురించి పోషకాహార నిపుణులు వివరిస్తున్నారు. క్యాల్షియం లోపాన్ని తగ్గించడంలో పాల ఉత్పత్తులు మనకు ఎంతో సహాయపడతాయి.



**క్యాల్షియం ఉండే ఆహారాలు..**

పాలు, పెరుగు, చీజ్, పనీర్, వెన్న వంటి పాల ఉత్పత్తులను తీసుకోవడం వల్ల క్యాల్షియం లోపం నుండి చాలా సులభంగా బయటపడవచ్చు. అలాగే నారింజ, ఆప్రికాట్, కివి, ఖర్జూరాలు, మల్బెర్రీ, అంజీర్, బొప్పాయి, ఎండుద్రాక్ష, జామ, పైనాపిల్స్ వంటి పండ్లను తీసుకోవడం వల్ల శరీరానికి కావల్సిన క్యాల్షియం లభిస్తుంది. పాలకూర, చిలగడదుంపలు, బీట్‌రూట్, గుమ్మడికాయ, బ్రస్సెల్స్, బ్రోకలీ వంటి కూరగాయల్లో కూడా క్యాల్షియం ఉంటుంది. ఈ ఆహారాలను ప్రతిరోజూ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల క్యాల్షియం లోపం తగ్గడమే కాకుండా భవిష్యత్తులో కూడా ఈ సమస్య రాకుండా ఉంటుంది. అంతేకాకుండా ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల శరీరానికి కావల్సిన ఇతర పోషకాలు కూడా అందుతాయి.

## ఈ ఆహారాలను తీసుకుంటే మీ మెదడు

# కంప్యూటర్‌లా పనిచేస్తుంది...

**మనం తీసుకునే ఆహారాలపైనే మన శరీర ఆరోగ్యం ఆధారపడి ఉంటుందన్న సంగతి మనకు తెలిసిందే. మన మెదడును ఆరోగ్యంగా ఉంచడంలో కూడా మనం తీసుకునే ఆహారాలే కీలకపాత్ర పోషిస్తాయి. మన జ్ఞాపక శక్తిని కూడా ఇవి చాలా వరకు ప్రభావితం చేస్తాయి. మెదడుకు కావల్సిన పోషకాలు అందినప్పుడే మెదడు పని తీరు పెరుగుతుంది. మతిమరుపు, జ్ఞాపకశక్తి తగ్గడం వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. నేటి తరుణంలో ఇటువంటి సమస్యలతో మనలో చాలా మంది బాధపడుతున్నారు. పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఈ సమస్యలను ఎదుర్కొంటున్నారు. మెదడు ఆరోగ్యాన్ని, జ్ఞాపకశక్తిని పెంచే మందులు, సప్లిమెంట్స్ మనకు మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. కానీ వీటిని తీసుకోవడం వల్ల దుష్ప్రభావాలు ఉంటాయి. కనుక మనం తీసుకునే ఆహారాల ద్వారానే మెదడు పనితీరును మెరుగుపరిచే పోషకాలు అందేలా చూసుకోవాలి. మెదడు పనితీరును, జ్ఞాపక శక్తిని పెంచే పోషకాలు, ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.**

**మెగ్నీషియం..**

మెదడు పనితీరుకు, జ్ఞాపకశక్తి పెరుగుదలకు మెగ్నీషియం చాలా అవసరం. మెగ్నీషియం ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. నాణ్యమైన నిద్రను సొంతం చేసుకోవచ్చు. పాలకూర, కాలే వంటి ఆకుకూరల్లో మెగ్నీషియం అధికంగా ఉంటుంది. బీన్స్, చిక్కుళ్లు, బఠానీలు వంటి వాటిలో కూడా మెగ్నీషియం నిల్వలు ఎక్కువగా ఉంటాయి. ఇక బాదం, వాల్‌నట్స్, జీడిపప్పు, అవకాడోలు కూడా మెగ్నీషియంను కలిగి ఉంటాయి. ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల శరీరానికి, మెదడుకు కావల్సిన మెగ్నీషియం అందుతుంది. దీంతో మెదడు ఆరోగ్యం, పనితీరు మెరుగుపడుతుంది.



**జింక్..**

జ్ఞాపకశక్తిని మెరుగుపరిచే మరొక ఖనిజం జింక్. జింక్ ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల అల్జీమర్స్, చిత్తవైకల్యం, వయసు పైబడడం వల్ల వచ్చే మతిమరుపు వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. సాధారణ జలుబుతో బాధపడే వారు జింక్ కలిగిన ఆహారాలను తీసుకోవడం వల్ల జలుబు తీవ్రత తగ్గడంతో పాటు జలుబు కూడా త్వరగా తగ్గుతుంది. గుమ్మడి గింజలు, రెడ్ మీట్, రొయ్యలు వంటి ఆహారాల్లో జింక్ ఎక్కువగా ఉంటుంది. వీటిని రోజువారీ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది.

**ఒమెగా 3 కొవ్వు ఆమ్లాలు..**

చక్కటి మెదడు ఆరోగ్యానికి అవసరమయ్యే పోషకాల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు కూడా ఒకటి. మెదడు సంబంధిత సమస్యలతో పాటు మానసిక సమస్యలను తగ్గించడంలో కూడా ఈ కొవ్వు ఆమ్లాలు మనకు ఎంతో సహాయపడతాయి. చేపలు, వాల్‌నట్స్, సోయాబీన్స్, కనోలా నూనె, చియా గింజలు, సాల్మన్ చేపలు, అవిసె గింజలు వంటి ఆహారాల్లో ఒమెగా 3 కొవ్వు ఆమ్లాలు ఎక్కువగా ఉంటాయి. వీటిని తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. జ్ఞాపకశక్తి తగ్గడం వంటి సమస్యలతో బాధపడే వారు ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ముఖ్యంగా పిల్లలకు ఈ ఆహారాలను ఇవ్వడం వల్ల వారిలో జ్ఞాపకశక్తి పెరిగి చదివినవి బాగా గుర్తువుంటాయి.

### పజమ్ పొరి

**కావలసిన పదార్థాలు...** అరటి పండ్లు: నాలుగు, మైదా పిండి: ఒక కప్పు, బియ్యపు పిండి: అర కప్పు, చక్కెర: ఒక టేబుల్ స్పూన్, నల్ల నువ్వులు: ఒక టీస్పూన్, పసుపు: పావు టీస్పూన్, ఉప్పు: చిటికెడు, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం...** ఒక గిన్నెలో మైదా, బియ్యపు పిండి, చక్కెర, నువ్వులు, పసుపు, ఉప్పు వేసి, తగినన్ని నీళ్లు పోసి జారుగా కలపాలి. అరటి పండ్ల తొక్కతీసి నిలువుగా సన్నని ముక్కలుగా కోయాలి. అరటి ముక్కల్ని ఆ పిండి మిశ్రమంలో ముంచి, కాగిన నూనెలో దోరగా వేయించుకుంటే కేరళ స్పెషల్ పజమ్ పొరి సిద్ధం.



## మార్కెట్

### ఎక్కువ పని గంటలు కాదు..

## చేసే పనిపై శ్రద్ధ ఉండాలి!

ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుల్లో ఒకరైన ఎన్‌ఆర్ నారాయణమూర్తి వారానికి 70 గంటలు ఉద్యోగులు పని చేయాలని గతంలో సూచించగా, అదే సంస్థ సహ వ్యవస్థాపకుల్లో మరొకరైన ఎస్‌డీ శిబులాల్ మాత్రం ప్రతి వారం ఎక్కువ గంటలు పనిలో ఉండటం కంటే, చేసే పనిపై శ్రద్ధ పెట్టడం చాలా ముఖ్యమని అభిప్రాయపడ్డారు. ఎక్కువ సమయం పని చేయడం కంటే ఆ పనిలో నాణ్యత చాలా ప్రధానమని అనుకుంటున్నానని తెలిపారు. ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'ప్రస్తుతం నేను ఇక్కడ కూర్చుని ఉన్నాను. ఇక్కడే ఉండాలి తప్ప పరధ్యానంగా ఉండలేను. నా సెల్‌ఫోన్‌లో నన్ను నేను పరధ్యానంలో ఉంచలేను. నేను మరే ఇతర ఆలోచనలతోనూ పరధ్యానంలో ఉండలేను' అని వెల్లడించారు. గతంలో 2014 వరకు మూడేళ్లపాటు శిబులాల్ ఇన్ఫోసిస్ కంపెనీ సీఈఓగా పని చేశారు. సమయపాలనలో ఎవరి వ్యక్తిగత అభిప్రాయాలు, ప్రాధాన్యాలు వారికి ఉంటాయని పేర్కొన్నారు. వ్యక్తిగత, వృత్తిగత, ప్రజా జీవితం మధ్య సమయాన్ని కేటాయించేందుకు ప్రతి ఒక్కరికీ అవకాశం ఉంటుందని, వారి అవసరాల మేరకు ప్రాధాన్యతలు మారతాయని వెల్లడించారు. అయితే కేటాయించుకున్న సమయంలో మాత్రం అక్కడే 100 శాతం జీవించాలని సూచించారు. గతంలో వారానికి 70 గంటలు పని చేయాలని ఇన్ఫోసిస్ నారాయణమూర్తి, 90 గంటలు పని చేయాలని ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ సలహా ఇవ్వగా వీరి ఆలోచనలను చాలా మంది వ్యతిరేకించారు.

## డూప్లికేట్ సెక్యూరిటీల జారీ సులువుగా

డూప్లికేట్ సెక్యూరిటీల జారీ ప్రక్రియను మార్కెట్ నియంత్రణాధికార సంస్థ సరళతరం చేసింది. మదుపర్లకు నిబంధనలను సడలించే ప్రక్రియలో భాగంగా సెబీ ఈ నిర్ణయం తీసుకుంది. సరళీకృత డాక్యుమెంటేషన్ ప్రక్రియ పరిమితిని సైతం రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచింది. దీంతో రూ.10 లక్షల వరకు విలువైన సెక్యూరిటీలకు మదుపర్లు చాలా తక్కువ పత్రాలను సమర్పించడం ద్వారా డూప్లికేట్ సెక్యూరిటీస్ సర్టిఫికెట్లను పొందొచ్చని ఒక సర్క్యులర్‌లో సెబీ తెలిపింది. ఒక ప్రామాణీకరించిన అఫిడవిట్–కమ్–ఇండెమ్నిటీ బాండ్ ఫార్మాట్‌ను సైతం తీసుకొచ్చింది. రూ.10 లక్షలకు పైబడి విలువ ఉన్న సెక్యూరిటీలకు సైతం హేతుబద్ధీకరించిన డాక్యుమెంటేషన్‌ను ప్రవేశపెట్టింది. రూ.10,000 వరకు సెక్యూరిటీల విషయంలో అఫిడవిట్ అవసరం లేకుండా చేసింది. పోగొట్టుకున్న, డ్యామేజీ అయిన సెక్యూరిటీలు ఉన్న మదుపర్లు సులభంగా డూప్లికేట్ సెక్యూరిటీలను పొందేలా ఈ చర్యలు తీసుకుంది. అయితే డీమ్యాట్ రూపంలోనే అన్ని డూప్లికేట్ సెక్యూరిటీలను జారీ చేస్తారు.



# సౌర.. అవకాశాలు ఔరా

**సౌర విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం మన దేశంలో ఎంతో ఆకర్షణీయంగా పెరగనుంది. దీనివల్ల సౌర విద్యుత్తు మాడ్యూళ్లు, ఉపకరణాల తయారీ సంస్థలు అధిక ఆదాయాలు ఆర్జించే సానుకూలత ఏర్పడుతోంది. దీంతో పాటు సౌర విద్యుత్తు ప్రాజెక్టులను నిర్మించే టర్న్‌కీ సంస్థల ఆర్డర్ బుక్‌లు భారీగా పెరగనున్నాయి. వచ్చే అయిదేళ్ల పాటు వృద్ధి అవకాశాలు అధికంగా ఉంటాయని తాజా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. దీంతో ఈ విభాగంలోని కంపెనీల పనితీరుపై నిపుణులు దృష్టి కేంద్రీకరిస్తున్నారు.**

**2030కి రెట్టింపునకు పైగా..**

మనదేశంలో మొత్తం విద్యుదుత్పత్తి సామర్థ్యం 2019లో 356 గిగావాట్లు కాగా, 2025 నాటికి అది దాదాపు 475 గిగావాట్లకు విస్తరించింది. పునరుత్పాదక ఇంధన వనరుల విభాగంలో కొత్త యూనిట్లు అధికంగా ఏర్పాటు కావడం దీనికి ప్రధాన కారణం. ఈ విభాగంలో విద్యుదుత్పత్తి సామర్థ్యం 2019లో 81 గిగావాట్లు మాత్రమే. కానీ 2030 నాటికి అయిదురెట్లకు పైగా వృద్ధి చెంది 430 గిగావాట్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సౌర, పవన విద్యుత్తు ప్రాజెక్టులకు పలు రాయితీలు, ప్రోత్సాహకాలు ఇస్తున్నందున ఈ విభాగాల్లో కొత్త యూనిట్లు అధికంగా ఏర్పాటయ్యే అవకాశం కలుగుతోంది. సౌర విద్యుత్తు సామర్థ్యం ఇప్పుడు 106 గిగావాట్లే. కానీ 2030 నాటికి రెట్టింపునకు పైగా పెరిగి 290 గిగావాట్లకు చేరుతుందని తెలుస్తోంది. ఇదే దేశీయ సౌర విద్యుత్తు ఉపకరణాల తయారీ పరిశ్రమకు ఇం'ధనం'గా మారనుంది.

**ఈ కంపెనీలు రంగంలోకి..**

2030 నాటికి సౌర మాడ్యూళ్ల ఉత్పత్తి సామర్థ్యం 180 గిగావాట్లకు పెరుగుతుందని అంచనా. దీన్ని సొమ్ము చేసుకోవడానికి సౌర విద్యుత్తు రంగంలోని కంపెనీలు సన్నాహాలు చేస్తున్నాయి. మాడ్యూళ్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడానికి ప్రీమియర్ ఎనర్జీస్ అనే సంస్థ రూ.120 కోట్లు పెట్టుబడి పెడుతోంది. దీంతో ఈ సంస్థకు ఉన్న మాడ్యూళ్ల తయారీ సామర్థ్యం 11 గిగావాట్లకు, సెల్స్ ఉత్పత్తి సామర్థ్యం 10.2 గిగావాట్లకు పెరుగుతుంది. దీంతో పాటు ఇన్‌గాట్ – వేఫర్ సదుపాయం, అల్యూమినియమ్ ఫ్రేమ్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తోంది. ఇదే విభాగానికి చెందిన మరొక కంపెనీ, విక్రమ్ సోలార్ రూ.112 కోట్లతో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకుంటోంది. వారీ ఎనర్జీస్ అనే మరొక సంస్థ, ఇంకా అధికంగా రూ.250 కోట్ల పెట్టుబడి పెడుతోంది. దీనివల్ల ఈ సంస్థకు ఉన్న మాడ్యూళ్ల సామర్థ్యం 26.8 గిగావాట్లకు, సెల్స్ సామర్థ్యం 15.4 గిగావాట్లకు, ఇన్‌గాట్–వేఫర్స్ ఉత్పత్తి సామర్థ్యం 10 గిగావాట్లకు పెరుగుతుంది.

**కేంద్రం సహకారమూ..**

ఉత్పత్తి పెరగడం సరే, సౌర విద్యుత్తు వినియోగదార్లు ఎవరనేది ఆసక్తికరమైన అంశం. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్, ముఫ్త్ బిజిలీ యోజన, పీఎం–కుసుమ్ పథకాలు ఇందుకు వీలుకల్పిస్తున్నాయి. ఇదే కాకుండా సొంత సౌర విద్యుత్తు కేంద్రాలను వ్యాపార సంస్థలు ఏర్పాటు చేసుకుంటున్నాయి. మరోపక్క నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ కార్యక్రమం వల్ల సోలార్ పీవీ మాడ్యూళ్లకు డిమాండ్ పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఈ మార్పులు సౌర విద్యుత్తు పరిశ్రమకు కళాకాంతులు తీసుకురాబోతున్నాయి.



# ఎయిర్ కండిషనర్ల ధరలు వేడెక్కుతాయ్!

ఏసీల తయారీలో కీలకమైన రాగి ధర పెరగడం వల్ల, కంప్రెసర్, మోటార్, హీట్ ఎక్స్ఛేంజర్, ట్యూబింగ్, వైరింగ్ వ్యయాలు అధికమవుతున్నాయి. అల్యూమినియం పరుగుతో పాటు, రూపాయి క్షీణత వల్ల దిగుమతి చేసుకునే కంప్రెసర్లు ఖరీదవుతున్నాయి. చల్లదనం ఇచ్చేందుకు ఏసీల్లో నింపే రిఫ్రిజరెంట్ కూడా మారుతుంది. ప్రస్తుతం ఆర్410ఏను వినియోగిస్తుండగా, పర్యావరణ అనుకూల ఏ2ఎల్‌ను వాడాల్సి ఉంటుంది.

జీఎస్‌టీ రేట్ల సవరింపుతో పాటు, ఈ ఏడాదిలో వర్షాల వల్ల అమ్మకాలు తగ్గిపోవడంతో, పండుగ సీజన్‌లో ఎయిర్ కండిషనర్ల (ఏసీ) ధరలను కంపెనీలు 10% వరకు తగ్గించాయి. మళ్లీ వచ్చే జనవరి నుంచి వీటి ధరలను 3–12% పెంచొచ్చనే సంకేతాలు వస్తున్నాయి. ఏసీలు విద్యుత్తును మరింత తక్కువ వినియోగించుకునేలా నూతన ప్రమాణాలను బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ (బీఈఈ) తెస్తుండమే ఇందుకు కారణం.

**సామర్థ్యం మెరుగు పడాలంటే....**

ఏసీ కొనడం సులభమే అయినా, వినియోగమే ఎక్కువమందికి భారంగా ఉంటోంది. ఏసీలు అధిక విద్యుత్తును వినియోగిస్తుండటమే దీనికి కారణం. ఇవి ఎంత తక్కువ విద్యుత్తును వినియోగించుకుంటే, అంతటి మెరుగైన రేటింగ్ (గరిష్ఠంగా 5స్టార్)ను బీఈఈ ఇస్తుంటుంది. ఇందుకోసం పాటించాల్సిన నిబంధనలను బీఈఈ సవరిస్తుంటుంది. 2026 జనవరి నుంచి కొత్త నిబంధనల ప్రకారమే కంపెనీలు ఏసీలను తయారు చేయాల్సి ఉంది. అంటే మరింత నాణ్యతమైన ముడిపదార్థాలను ఏసీల తయారీకి వినియోగించాల్సి వస్తుంది. తయారీ పద్ధతుల్లో కూడా కొన్ని మార్పులుంటాయి. ఏసీల తయారీలో వినియోగించే లోహాల ధరలతో పాటు విదేశాల నుంచి దిగుమతి చేసుకునే విడిభాగాల ధరలు కూడా రూపాయి క్షీణత వల్ల అధికమయ్యాయి. ఇందువల్లే ఏసీల ధరలు పెంచక తప్పదని ఒక అగ్రగామి కంపెనీ ఉన్నతాధికారి 'ఈనాడు'తో చెప్పారు.

**ధరల పెంపు ఇలా...**

విద్యుత్తు వినియోగ సామర్థ్యం కొంత తక్కువగా ఉండే 3 స్టార్ ఏసీల ధరలు 3–4% పెరిగే అవకాశం ఉంది. విద్యుత్తును తక్కువగా వినియోగించుకునే 5 స్టార్ ఏసీల ధరలు మాత్రం 8–12% పెంచాలని కంపెనీలు అంతర్గతంగా నిర్ణయించుకున్నాయి. అంటే, జీఎస్‌టీ రేట్ల తగ్గింపు నేపథ్యంలో, వినియోగదారులకు ఏసీ ధరల రూపేణ లభించిన ప్రయోజనానికి సమానంగా ఇప్పుడు ధరల పెంపు ఉండనుంది.



**పాత సరకు విక్రయాలు కొనసాగుతాయ్...**

ఈ ఏడాది దేశవ్యాప్తంగా విస్తృత వర్షపాతం నేపథ్యంలో, ఏసీల విక్రయాలు బాగా తగ్గాయి. సాధారణంగా కంపెనీల వద్ద ఏటా జులై–ఆగస్టు కల్లా, ఏసీల తయారీకి అవసరమైన ముడిపదార్థాలు పూర్తవుతాయి. తదుపరి కొత్తగా ముడిపదార్థాలు సమీకరిస్తాయి. ఈ ఏడాది వర్షాల నేపథ్యంలో, ఈసారి కొన్ని ప్రధాన కంపెనీల వద్దా పాత ముడిపదార్థాలు మిగిలే ఉన్నాయని సమాచారం. డీలర్ల వద్దా ఏసీల నిల్వలు అధికంగానే ఉన్నాయి. బీఈఈ ప్రకటించే కొత్త ప్రమాణాలకు అనుగుణంగానే కంపెనీలు, నూతన ఉత్పత్తులను నిర్దేశిత తేదీ నుంచి తయారు చేయాల్సి ఉంటుంది. డీలర్లు, విక్రయశాలల్లో ఉన్న పాత సరకును మాత్రం అవి పూర్తయ్యేవరకు విక్రయించొచ్చు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**చేవెళ్ళ ఎమ్మెల్యే యాదయ్య**

**వికారాబాద్, డిసెంబర్ 28 (నినాదం):** ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఆదివారం జిల్లా పరిధి లోని నవాబుపేట మండలంలో ఎక్మామిడిలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరం నిరకహించిన గ్రామ సర్పంచ్ నర్మదా మల్ రెడ్డిని, వైద్య బృందాన్ని ఆయన అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో నిర్వహించే వైద్య శిబిరాలు ఆచేతనులకు వర ప్రధాయినిగా ఉపయోగపడతాయాన్నారు. ఆసుపత్రికి వెళ్లలేని వారికి ఉచితంగా స్థానికంగా వైద్య సలహాలు, వైద్యం లభిస్తుందని అన్నారు. మెగా వైద్య శిబిరాలు కూడా నిర్వహించాలని సూచించారు. అందుకు పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్య బృందం పాల్గొన్నారు

## డివిజన్ల అభివృద్ధికి అన్ని విధాల కృషి

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



**అల్వాల్, డిసెంబర్ 28 (నినాదం):** మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్కాజ్‌గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారి చేతుల మీదుగా మచ్చ బొల్లారం డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీ దోలి రమేష్ రూపొందించిన మచ్చ బొల్లారం డివిజన్ అభివృద్ధి పనుల వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, మచ్చ బొల్లారం డివిజన్‌లో ప్రజల అవసరాలకు అనుగుణంగా చేపట్టిన అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యేలా కృషి చేస్తున్నామని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పన, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధిని కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**అల్వాల్, డిసెంబర్ 28 (నినాదం):** అల్వాల్ సర్కిల్ వెంకటాపురం కొత్త బస్తి లో జాతీయ కాంగ్రెస్ 141 వ ఆవిర్భావ దినోత్సవం సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు, తోట లక్ష్మీకాంతరెడ్డి తో కలిసి జండా ఆవిష్కరణ చేసి, స్వీట్లు పంచుకున్నారు, పేద ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, నేటి పౌరులు రేపటి దేశ భవిష్యత్తుకు ఆదర్శవంతంగా తీర్చిదిద్దుటమే కాంగ్రెస్ లక్ష్యము అని అందుకే దానిని బలపరచాలని వారు కోరారు .ఈ కార్యక్రమంలో సంజీవ్ కుమార్ ,తోట లక్ష్మీకాంతరెడ్డి, మంద బాలకృష్ణారెడ్డి, సివిల్ యాదగిరి ,కృష్ణ గౌడ్ ,సూర్య కిరణ్, శివకుమార్ ,దేవేందర్, కేబుల్ శేఖర్, సాయి కుమార్ ,భాస్కర్ ,ఉదయ్, సుదర్శన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కరుణానిధి, అంబ, వీనస్ మేరీ, శకుంతల నాయుడు, జ్యోతి, సరోజ ,లక్ష్మి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుండిగల్ డబుల్ బెడ్ రూమ్‌లో బికెఆర్ ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 28 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ పోచంపల్లికి చెందిన యువ నేత బెంగళూరు కిషోర్ రెడ్డి ఏర్పాటు చేసిన బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. సీఎంఆర్ హాస్పిటల్ వైద్య బృందంతో సహకారంతో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంను బొంగునూరు కిషోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో ప్రజలకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా బొంగునూరు కిషోర్ రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. ముందస్తు ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతను వివరించిన ఆయన, ప్రజలు ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మెడికవర్ వైద్య బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ దుండిగల్ కావలి గణేష్,జె .మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి,ప్రేమ్ కుమార్, జి.విశ్వనాథ్ గౌడ్,మహేష్,పలువురు స్థానిక నాయకులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## గరీబోళ్ల అభివృద్ధి సంక్షేమం.. కాంగ్రెస్ తోనే సాధ్యం

**ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ వేడుకలు**

**జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్**



**జవహర్ నగర్, డిసెంబర్ 28 (నినాదం):** గరీబోళ్ల అభ్యున్నతి సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని 141 ఏళ్ల చరిత్రలో కాంగ్రెస్ ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని సస్యశ్యామలం చేసిందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యువ నేత మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ 141 వ ఏళ్ల ఆవిర్భావాన్ని పురస్కరించుకొని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం జవహర్ నగర్ ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ దేశంలోని ప్రతి గ్రామానికి ఇంటర్నెట్ సౌకర్యాన్ని తీసుకు వచ్చి పరిపాలనను సులభతరం చేయడంలో కాంగ్రెస్ పార్టీ కృషి మరువలేనిదని పేదలకు పక్కా ఇల్లు ఉండాలని లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తుందని ఆరు గ్యారెంటీ పథకాలతో తెలంగాణ ప్రగతి చెందుతుందని అన్నారు. గ్రామాల్లో అత్యధిక సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుపొంది ప్రజల ఆదరణను చూరగొన్నదని ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలనేదే తమ అభిమతం అన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సాయికుమార్, లావణ్య సతీష్ గౌడ్ నాయకులు కల్లేపల్లి సదానంద్, నాయకం భాస్కర్ పటేల్, వినయ్, ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, పద్మారావు, బూడిద వెంకటేష్, అశోక్, శ్రీనివాస్, మిట్టు యాదవ్, రాజు యాదవ్, కలేషా, మంజుల, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ మోసపూరిత వైఖరిని ఎండగడతాం

**బీఆర్ఎస్ ఎల్పీ విప్,**

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**




**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 28 (నినాదం):** డిసెంబర్ 29 సోమవారం నుండి ప్రారంభం కానున్న అసెంబ్లీ శీతాకాల సమావేశాలలో గత రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిన తీరును అసెంబ్లీ వేదికగా ప్రజలకు తెలియజేస్తూనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలపై నిలదీస్తామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తెలిపారు.ఈ సందర్భంగా కొంపల్లి లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అడుగడుగునా వివక్షతకు గురై వలసలకు కేంద్రంగా మారిన పాలమూరును సస్యశ్యామలం చేయాలనే ఆలోచనతో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ 90 శాతం పనులు గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలోనే పూర్తిచేశామన్నారు. మిగిలి ఉన్న 10% పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయడంలో విఫలమైందని, గత రెండేళ్లలో తట్టెడు మట్టి తీసిన పాపాన పోలేదని, ఒక్క పని కూడా చేయలేదన్నారు. రేపటినుండి జరిగే అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో వంద రోజుల్లో అమలుచేస్తామన్న ఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని అన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థుల చావులు, ఆటో డ్రైవర్లు, రైతుల ఆత్మహత్యలపై కచ్చితంగా నిలదీస్తామన్నారు. రైతుబంధు పేరును రైతు భరోసాగా మారుస్తూ పదివేలకు బదులుగా 15 వేల రూపాయల రైతుబంధును ఇస్తామని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతు భరోసాను రెండు పర్యాయాలు ఎగ్గొట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని పేర్కొన్నారు.వరి ధాన్యంతో పాటు అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి పెద్ద ఎత్తున ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ బోనస్ ను ఎగ్గొట్టింది. రైతులకు బోనస్ ఏమోగానీ, బోగస్ మాటలతో గత రెండేళ్లుగా కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగిస్తుందన్నారు.పదిమంది ఎమ్మెల్యేల ఫిరాయింపుల అంశంపై స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని సభ ద్వారానే ప్రశ్నిస్తామని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై అసెంబ్లీ వేదికగానే ప్రశ్నిస్తామని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన సర్పంచులకు నిధులివ్వమని రాజరిక వ్యవస్థలో ఉన్నట్టు కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు అహంకారంగా మాట్లాడటంపై కచ్చితంగా ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని తెలిపారు. జిహెచ్ఎంసిలో 22 మున్సిపాలిటీలను విలీనం చేస్తూ అశాస్త్రీయంగా ప్రభుత్వం చేసిన విఫలయత్నాన్ని అసెంబ్లీ వేదికగా చర్చించాలి. ఊకదంపుడు ప్రసంగాలు కాదు ఖచ్చితమైన సమాధానాలు కావాలి. ప్రతిపక్ష పార్టీల మైకులను కట్ చేయకుండా ప్రజా సమస్యలపై స్పష్టమైన చర్చ జరిగినప్పుడే ప్రభుత్వ పనితీరు ప్రజలకు తెలుస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు పై ప్రభుత్వాన్ని అసెంబ్లీ వేదికగా ఎండగట్టబోతామన్నారు.తూతూ మంత్రంగా రెండు, మూడు రోజులు కాదు ప్రతి అంశంపై కులంకుశంగా చర్చించాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద వివరించారు.

## పేద ప్రజల పక్షపాతి పీజేఆర్



**అల్వాల్, డిసెంబర్ 28( నినాదం) :** పేదల పక్ష పాతి కార్మి క నాయకుడు మాజీ మంత్రి పి జనార్ధన్ రెడ్డి అని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఖైతరాబాద్ వద్దగల పిజెఆర్ స్టార్ట్ లోగల చిత్రపటానికి సహ కార్పోరేట్లతో కలిసి ఆమె పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు

## కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**అల్వాల్, డిసెంబర్28 (నినాదం) :** కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవసందర్భంగా మల్కాజ్గిరి చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ బి కే శ్రీనివాస్ గుండా నిరంజన్ సివిఎం సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, ఎస్ ఆర్ ప్రసాద్,రాందాస్ సంతోష్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, సత్యమూర్తి, వినోద్ యాదవ్, సయ్యద్ యూసుఫ్ బాయ్,ఫరీద్,సయ్యద్ మబ్బు, ఇస్త్రారీ,ఇందిరాప్రియదర్శిని,ఆశా,రోజా రమణి, బ్రహ్మయ్య, కిషోర్, సత్యనారాయణ,పీవీ సత్యనారాయణ, సిరిగిరి రాజు, శ్రీ రామ్,నవీన్,వినయ్ గౌడ్, కన్నా, తదితరులు పాల్గొన్నారు.

## అన్నార్తులను అక్కున చేర్చుకున్న పేద రాసి పెద్దమ్మ సుభద్రమ్మ

**డీఎస్ఎస్ అధ్యక్షులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు**

**జవహర్‌నగర్, డిసెంబర్28 (నినాదం):** అన్నార్తులను అక్కున చేర్చుకున్న మన పేదరాశి పెద్దమ్మ కారింగుల సుభద్రమ్మ యేనని డిఎస్ఎస్ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు అన్నారు. జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కారింగుల శంకర్ గౌడ్ మాతృమూర్తి కారింగుల సుభద్రమ్మ ఇటీవల కాలం చేసిన విషయం విధితమే. సుభద్రమ్మ వైకుంఠ సమారాధన కార్యక్రమానికి డిఎస్ఎస్ అధ్యక్షులు ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కారింగుల సుభద్రమ్మ అన్నార్తుల ఆకలి తీర్చిన పేదరాశి పెద్దమ్మ లాంటిదని జవహర్ నగర్ గ్రామ ప్రజలకు ముఖ్యంగా గరీబోళ్లకు ఆమె చేసిన సేవలు అన్నార్తుల ఆకలి తీర్చి వారి బాగోగులు చూసిన మాతృమూర్తి అని తెలిపారు. ఆ మాతృమూర్తి మన మధ్య లేకపోవడం బాధాకరమని ఆమె సేవలు




కలకాలం నిలిచి ఉండాలని వారికి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కలేషా, అందే నరేందర్, నాగేష్ రజక, పద్మారావు, అనిల్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ సభ్యులు దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలి

**కమిటీ సభ్యులకు సూచించిన కేఎం ప్రతాప్**

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 28 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కుత్బుల్లాపూర్ గ్రామంలోని బీరప్ప ఆలయ నూతన కమిటీ సభ్యులు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ను మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన బీరప్ప ఆలయ కమిటీ సభ్యులను అభినందించి ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని సూచించారు. బీరప్ప ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు నూతన కమిటీ వారికి ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కురుమ సంఘం అధ్యక్షులు బట్ట బాలకృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ బట్ట నరసింహ, గొరిగే బాలరాజ్,ఆలయ సలహాదారులు నార్ల కంటి పెంటయ్య,నార్ల కంటి దుర్గయ్య, కె.అంజయ్య,నార్కంటి నాగేష్,ఉల్పీ సత్తయ్య, నార్ల కంటి రమేష్. బీరప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు నార్ల కంటి బాలయ్య, కార్యదర్శి



సి.మహేందర్, కోశాధికారి నార్ల కంటి జగదీష్, ఉపాధ్యక్షులు ఉల్పీ వెంకటేష్, నార్లకంటి కుమార్, గొరిగె నరేష్, యాదగిరి ఎక్కి శ్రీశైలం, వర్కింగ్ ప్రెసిడెంట్ గొరిగే సాయి, సెల్ వో జి గొరిగె సత్తయ్య, పెద్ద కురుమ గొరిగే యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సిద్దిపేట (దుబ్బాక) నినాదం:** తొగుట మండలం వెంకట్రావుపేట్ గ్రామంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యం లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వోలపు సత్యనారాయణ పార్టీ జెండాను ఎగురవేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ,బ్రిటిషర్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటం భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టింది. తిండి గింజలు కూడా లేని పరిస్థితి లో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ చేసిన కృషి వల్ల గుణాత్మకమైన మార్పులు వచ్చాయి.ఐఐటీ,ఎయిమ్స్ వంటి విద్యాసంస్థల స్థాపన,జలాశయాల నిర్మాణం,హరిత విప్లవం, భూ పరిమితి చట్టం,ఐటీ విప్లవం,ఆర్థిక సంస్కరణలు,ఉపాధిహామీ పథకం మొదలైన కార్యక్రమాలతో




భారతదేశ దశ దిశలను మార్చి ప్రజలకు సంక్షేమాన్ని అందించి ,దేశాన్ని అభివృద్ధి చేశారు.ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను కాంగ్రెస్ పార్టీ నిజం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసింది.మిగులు బడ్జెట్ తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చింది.రాష్ట్రంలో గడిల పరిపాలన తెచ్చింది. ప్రజల ఆశీర్వాదం తో పది సంవత్సరాల తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంతో మళ్లీ తెలంగాణలో ప్రజా పాలన వచ్చింది.రైతులకు,రుణమాఫి,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,మహిళలకు ఉచిత బస్సు,రెండు వందల యూనిట్ల ఉచిత కరెంటు,సన్నబియ్యం,ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతం తో ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ పరిపాలన సాగిస్తుంది. రాబోయే ఎన్నికల్లో ప్రజల దీవెనలతో ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన నేతలు

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 28 (నినాదం) :** డిసెంబర్ 28 కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ హనుమాన్ టెంపుల్ బస్ స్టాప్ వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ వీరేందర్ రెడ్డి లతో కలిసి జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడియాల ఇందిరా,రఫియా బేగం, కొలన్ జీవన్ రెడ్డి,కొలన్ జనార్దన్ రెడ్డి, వరగాని వాసు, ఏలూరి సత్య (నాని) కృష్ణం రాజు, చిట్ల దివాకర్, వీరబాబు, శ్రీశైలం యాదవ్, మౌలేశ్వరరావు,మద్ది నారాయణరెడ్డి,రమేష్,వర్మ రాజు, ఎర్రోళ్ల విష్ణు, బిక్కన్ షా,జగదీష్ యాదవ్, ప్రేమ్ కుమార్, జగన్ యాదవ్, అల్లాడి మహేష్, రామచంద్రనాయక్, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది

**తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ**

**జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్బవ దినోత్సవ వేడుకల్లో కొలన్ హన్మంత్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 28(నినాదం) :** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్బవ దినోత్సవ వేడుకల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 279 డివిజన్ రోడమేస్త్రి నగర్, శ్రీరాం నగర్ బస్టాప్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కొలను హనుమంత రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత పురాతన పార్టీ కాంగ్రెస్ అని, అనేక మంది మహనీయుల సంకల్పంతో ఏర్పడింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో, దేశ నిర్మాణంలో, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో పార్టీ పాత్ర ఎనలేనిదని అన్నారు.జాతీయ ఉపాధి హామీ చట్టం పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించాలి అని కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతున్నారు.అధికారం ఉంది కదా అని కేంద్ర ప్రభుత్వం దుర్మార్గమైన నిర్ణయం తీసుకుంతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి భారతీయుని గౌరవం దెబ్బ తీసేలా తీసుకున్న నిర్ణయాన్ని కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలని సూచించారు. అట్టడుగు



పేద ప్రజలు కరువు కాటకాల్లో ఉన్నపుడు కాంగ్రెస్ తీసు కున్న గొప్ప పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కేంద్ర ప్రభుత్వం సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై అక్రమంగా కేసులు బనాయిస్తోందని మోడీ ప్రభుత్వ తీరును తీవ్రంగా దుయ్యబట్టారు. ప్రజావ్యతిరేక విధానాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి కేంద్రం కుట్రలకు పాల్పడుతుందని కొలను హనుమంత రెడ్డి వివరించారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, సిద్దనోల్ల సంజీ వరెడ్డి, పందరి రావు, ఎండి. లయక్, అరుణ్ ,అజయ్, గఫ్ఫార్, మహేష్, లక్ష్మి, కామేష్, రహీమ్, అహ్మద్, విశాల్, రమేష్ , శశికళ, సరస్వతి, రాణి, రమేష్, రామచందర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో శుద్ధ జయంతి ఉత్సవాలు



**అల్వాల్, డిసెంబర్28 (నినాదం) :** శ్రీ సత్యసాయి సేవా సమితి అల్వాల్ ఆధ్వర్యంలో శత జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు పాల్గొన్నారు. అనంతరంఆయన మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి ,వివిధ రంగాలలో సేవా కార్యక్రమంలో నిర్వహిస్తుందని ,వీటిలో విద్య, వైద్యలోక కళ్యాణము ,రోగులకు సేవ చేయటం ,విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం, పండ్ల మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేపడుతుందని ఈ సేవ కార్యక్రమం లు బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పడతాయని ,సత్యసాయి సేవ సమితి సేవలు అభినందనీయమని పేర్కొన్నారు, శ్రీ సత్య సాయి సేవ సమితి సభ్యులు ఘనంగా సత్కరించారు. తదనంతరం శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర అల్వాల్ పురవీధులలో కొన సాగుతూ కౌకూరు, సైనిక్పురి, కుషాయిగూడ, కాప్రా, దమ్మైగూడ మీదుగా (యాదాద్రి) యాదగిరిగుట్ట చేరుతుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సత్యసాయి సమితి ప్రెసిడెంట్ వెంకట్రావు ,మేడ్చల్ జిల్లా ప్రెసిడెంట్ సోమ సుందరం, అల్వాల్ సమితి ప్రెసిడెంట్ ఈశ్వర్ రావు, ఆనంద్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**కొలను హనుమంత రెడ్డి సమక్షంలో**

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 28 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి 2 బిహెచ్ కె వాసులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కుత్బుల్లాపూర్ మండలం విశ్వకర్మ సంఘం అధ్యక్షులు కాంగోజు బాల బ్రహ్మచారి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కులను హనుమంత రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని తెలిపారు. ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ, ఏ ప్రభుత్వం చేయని పనిని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. కాలనీ సంక్షేమ అభివృద్ధి లో తాను ఎల్లప్పుడు ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమం లో నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి,కోలన్ బాల్ రెడ్డి, ఎర్రోళ విష్ణు, పోచంపల్లి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## 32వ డివిజన్లో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన మైనారిటీ చైర్మన్



**కరీంనగర్, డిసెంబర్ 28(నినాదం):** అర్బన్ డీసీసీ అధ్యక్షులు వి అంజన్ కుమార్ ఆదేశాల మేరకు,కాంగ్రెస్ పార్టీ 141 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజొద్దీన్ 32 వ డివిజన్ హౌసింగ్‌బోర్డు భాద్యులు, అబ్దుల్ బారీ, సిరాజ్ భాయ్, ఎండీ ఐజీర్ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి స్వీట్స్ పంపిణీ చేసి అనంతరం కాంగ్రెస్ పార్టీ చరిత్ర గురించి దేశం కోసం చేసిన మంచి పనుల గురించి మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా తాజొద్దీన్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పేదల పక్షాన వారి సంక్షేమం కొరకు పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి సర్పంచ్‌లు కీలకం



**కరీంనగర్, డిసెంబర్ 28(నినాదం):** గ్రామ అభివృద్ధికి సర్పంచ్ కీలకంగా వ్యవహరిస్తారని, గ్రామాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుపవలసినటువంటి బాధ్యత గ్రామ ప్రథమ పౌరుడైన సర్పంచ్ దేనని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కమాన్ రోడ్డులో గల శుభమంగళం ఫంక్షన్ హాల్ లో ఓసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి కరీంనగర్ జిల్లా సర్పంచుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులందరికీ శు భాకాంక్షలు తెలియజేసి, గ్రామ అభివృద్ధికి కృషిచేసే ఆదర్శంగా నిలవాలని కోరారు. గ్రామ అభివృద్ధికి తన వంతుగా సహాయం చేస్తానని అన్ని వేళల్లో అందుబాటులో సహకారం అందించడానికి సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కన్న కృష్ణ , రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతి రెడ్డి, రెడ్డి జేఏసీ రాష్ట్ర నాయకులు పెంద్యాల రామ్ రెడ్డి, రెడ్డి ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు వంచ సుదర్శన్ రెడ్డి, ఆర్.బి. వి ఆర్ కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి, పింగిలి రవీందర్ రెడ్డి, రెడ్డి జేఏసీ అధ్యక్షులు జున్నుతుల రాజిరెడ్డి, రెడ్డి ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ రెడ్డి, గౌరవాధ్యక్షులు కాంతాల సత్యనారాయణ రెడ్డి, ఏనుగు పొక్కా రెడ్డి, గోగుల బాపురెడ్డి, ధ్యావ భాస్కర్ రెడ్డి, సమ్మిరెడ్డి, కోన్నె వేణుగోపాల్ రెడ్డి, భూపెల్లి రాఘవరెడ్డి, రేకులపల్లి రవీందర్ రెడ్డి, కాసర్ల మధుకర్ రెడ్డి, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, గన్ను మహేశ్వర్ రెడ్డి, బేతి రాజిరెడ్డి, కర్ర అశోక్ రెడ్డి, కాటం సంపత్ రెడ్డి, కొండల్ రెడ్డి, పుల్లారెడ్డి, కంట శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌తోనే దేశ అభివృద్ధి

**స్వాతంత్ర్యాన్ని సాధించిపెట్టి ప్రజల గుండెల్లో నిలిచిపోయిన కాంగ్రెస్**

**జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ సభ్యులకు శు భాకాంక్షలు**

**ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం**



**డిసెంబర్, కరీంనగర్ 28 (నినాదం):** జాతీయ కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం ముఖ్య అతిథులుగా హాజరై పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కార్యకర్తలు ఏర్పాటు చేసిన ప్రత్యేక కేకును మేడిపల్లి సత్యం, పార్టీ శ్రేణుల సమక్షంలో కట్ చేసి కార్యకర్తలకు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ 1885లో స్థాపించ బడిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ కి నేటికి 141 సంవత్సరాలు పూర్తి వుతున్న సందర్భంగా దేశ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసు న్నాను. ఆనాడు బ్రిటీష్ పాలకుల కు వ్యతిరేకంగా భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించాలనే లక్ష్యంతో ఏర్పడిన జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆ రోజు మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, సుభాష్ చంద్ర బోస్ లాంటి ఎంతో మంది స్వాతంత్ర సమర యోధులు ఆ పోరాటం లో పాల్గొనడంతో స్వాతంత్ర్యం సిద్ధించిన సమయంలో దేశంలో చాలా గ్రామాలలో కనీసం కరెంటు లేని పరి స్థితి, ఒక గుండు సూది తయారు చేయలేని పరిస్థి తుల్లో భారత జాతీయ కాంగ్రెస్ మొదటి సారి దేశంలో అధికారంలోకి వచ్చి న తరువాత ఈ దేశంలో జవహ ర్లాల్ నెహ్రూ గారి గొప్ప దార్శని కతతో పంచవర్ష ప్రణాళికలు ప్రవేశపెట్టి ప్రాజెక్టులు, పరిశ్రమలు స్థాపించి, ఆహార ధాన్యాలకు సంబంధించి ఎన్నో ఆవిష్కరణలు జరగడం ఎన్నో పెద్ద పెద్ద ప్రాజెక్టులు స్థాపించడం కేవలం కాంగ్రెస్ పార్టీకోనే సాధ్యం అయ్యింది. అలాంటి కాంగ్రెస్ పార్టీని విచ్ఛిన్నం చేయడానికి అనేక మతతత్వ శక్తులు, ప్రాంతీయ శక్తులు ఎన్ని కుట్ర లు పన్నినా 141 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని చూరగొని పార్టీ గుండెల్లో నిలిచిపో యింది. దేశ ప్రజలందరూ కాంగ్రె స్ పార్టీని వెన్నంటి ఉన్నారు, కాంగ్రె స్ పార్టీని ప్రోత్సహిస్తున్నారు. నా యకులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ కార్పొ రేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్‌కుమార్, ఆర్విపద్మ రాహుల్, ఆరేపల్లి మోహన్, ఆకారపు భాస్కర్ రెడ్డి,ఎండి తాజ్, పత్తి మధుకర్ రెడ్డి, మదుపు మోహన్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, శ్రావణ్ నాయక్ పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్**

**సీఎంఆర్ఎఫ్ చెక్కులు**

**పంపిణీ చేసిన ప్రణవ్**



**జమ్మికుంట, డిసెంబర్ 28 (నినాదం):** దేశంలో అనేక సంస్కరణలను తీసుకొచ్చి,దేశానికి స్వాతంత్ర్యం కోసం,తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాకారాన్ని నిజం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో,మండల పరిధిలోని శాలపల్లిలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ జెండాను ఎగరవేశారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ క్రియాశీలకంగా పని చేసిందని,అదే స్ఫూర్తితో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి హయంలో సంక్షేమ అభివృద్ధి విషయంలో దేశంలోనే తెలంగాణ రైజింగ్ పేరుతో నెంబర్ వన్ రాష్ట్రంగా నిలుస్తుందని అన్నారు.ఇప్పటికే గత రెండేళ్ల గా తెలంగాణ రాష్ట్రంలో పార్టీ,ప్రభుత్వం ముందుకు వెళు తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పరిస్థితి బాగోలేక ఆసుపత్రులపాలైన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ జమ్మికుంట వీణవంక ఇల్లందకుంట మండల,పట్టణ పరిధిలోని 73 మంది లబ్దిదారులకు 25లక్షల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు.చెక్కులు తీసుకున్న వారు వెంటనే బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని లబ్దిదారులను కోరారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గాంధీ చిత్రపటాలతో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి నిరసన



**కరీంనగర్, డిసెంబర్ 28(నినాదం):** జాతీయ ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగించడం పై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కరీంనగర్ రూరల్ మండలం దుబ్బపల్లెలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ మోతె ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం కోసం పరితపించిన మహాత్మా గాంధీ పేరుతో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని తీసుకొచ్చిందని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నిందని ఆ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగిస్తూ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడం సిగ్గుచేటని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో చర్లభుత్కూర్ సర్పంచ్ కూర నరేష్ రెడ్డి,చామనపల్లి సర్పంచ్ బోగోని ఐలయ్య,ఫకీర్ పేట్ సర్పంచ్ బొద్దుల విజయలక్ష్మి లక్ష్మణ్, ఉపసర్పంచులు అలువాల శ్రీకాంత్,బరిమద్దుల మధు,నాయకులు జగ్గాని కనుకయ్య, బుర్ర గంగయ్య,దీకొండ గంగయ్య,గాదె శ్రీకాంత్ రెడ్డి,వార్డు సభ్యులు ప్రేమలత, విజయలక్ష్మి,ప్రశాంత్,అనిత గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## డా.బంగారి స్వామి పుట్టినరోజు వేడుకలు

**-రెనే హాస్పిటల్‌లో మాతా శిశు కేంద్రంలో బ్లాంకెట్ పండ్ల పంపిణీ**



**కరీంనగర్, డిసెంబర్ 28(నినాదం):** రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డా.బంగారి స్వామి పుట్టిన రోజును పురస్కరించుకొనని ఆదివారం రోజున, రెనే హాస్పిటల్ లో స్థానిక మాతా శిశు కేంద్రంలో సుమారు 250 మంది పేషెంట్లకు బ్లాంకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రెనే హాస్పిటల్ లో అతి త్వరలో రోబోటిక్ కీలు మార్పిడి చికిత్సను అందరికీ అందుబాటులోకి తీసుకు రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గుండె వ్యాధి నిపుణులు డా.సురేష్ కుమార్, క్రిటికల్ కేర్ వైద్యులు డా. కృష్ణా రెడ్డి, పీస్ కమిటీ సభ్యులు యం. ఏ. గఫార్ లయన్, ఫహాద్ సిద్ధికి, కాంగ్రెస్ నాయకులు అస్గర్ హుస్సేన్, అబ్దుల్ రెహమాన్, మహమ్మద్ తాజ్, నాగరాజులతో పాటు రెనే హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ మేకల అరవింద్ బాబు, లీగల్ అడ్వైజర్స్ సంతోష్ కుమార్, రాజేష్ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాడు స్వాతంత్రం తెచ్చింది నేడు తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ

**ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



**జమ్మికుంట, డిసెంబర్ 28 (నినాదం):** జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి న రమేష్ మాట్లాడుతూ, 1885 డిసెంబర్ 28 బ్రిటిష్ పాలనను ప్రారదోలి ఆనాడు భారత దేశానికి స్వా తంత్రం కోసం పోరాడిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కు తుందని తెలిపారు. నాటినుండి నేడు ఈ రాష్ట్రానికి తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. నాడు స్వాతంత్రం కోసం పోరాడింది కాంగ్రెస్ పార్టీ అని నేడు తెలంగాణ ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. . ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సదయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి దేశిని కోటి ముద్దమల రవి పింగిలి రాకేష్ శ్రీనివాస్ దొడ్డల భాస్కర్ లింగారావు సజ్జు దొడ్డే నవీన్ దేశిని శ్రీనివాస్ సింగిరెడ్డి రంజిత్ ప్రశాంత్ అశోక్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ కేంద్రమంత్రి బండి సంజయ్ చిత్రపటాలకు పాలాభిషేకం




జమ్మికుంట, డిసెంబర్ 28 (నినాదం) : కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో కేంద్రం ప్రభుత్వం 6 కోట్ల 50 లక్షల రూపాయలు నిధుల మంజూరుకు జాతీయ క్రీడలు, యువజన శాఖ పరిపా లనా అనుమతి ఇచ్చిందని బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా వద్ద ప్రధాని మోడీ, కేంద్రమంత్రి బండి సంజయ్‌ల చిత్రపటానికి పాలాబి , షేకం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కొలకాని రాజు, ఆకుల రాజేందర్, బైరెడ్డి వెంకటరమణ రెడ్డిలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువత, విద్యార్థుల ప్రతిభకు జమ్మికుంట వేదిక కానుందని, విద్యార్థులు విద్యతో పాటు శారీరక, మానసిక ఉల్లా సాన్ని కలిగించే క్రీడల్లో రాణించి ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పొందవ చ్చు అని, ఉత్తర తెలంగాణ యువ క్రీడాకారులకు అంతర్జాతీయ స్థా యి శిక్షణకు వసతులు కల్పించి జమ్మికుంట చుట్టూ పక్కల గ్రా మాల యువతీ, యువకులను జాతీయ, అంతర్జా తీయ క్రీడాకా రులుగా తీర్చిదిద్దవ చ్చని ఆలోచనతో కేంద్ర మంత్రి బండి సంజయ్ నిధులు మంజూరు చేయించిన శుభ సందర్భంగా జమ్మికుంట పట్టణంలో పాలాబి , షేకం నిర్వహించా మని తెలిపారు, జాతీయ, అంతర్జాతీయ ప్రమా ణాలకు అనుగుణంగా 4-లేన్ 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతి ఇచ్చింది. ఈ ప్రాజెక్టును "ఖేలో ఇండియా పథకం" కింద చేపట్ట నున్నారు. ఇందుకోసం కేంద్రం తన వంతుగా ?6.50 కోట్లు మంజూరుకు పాలనాపరమైన అనుమతిని చ్చింది.

ఈ మేరకు యువజన అభివృద్ధి, పర్యాటకం సంస్కృతి (క్రీడలు) శాఖ అండర్ సెక్రెటరీ చంచల్ రాష్ట్ర ప్రభుత్వానికి అధికారికంగా పాలనాపరమైన అనుమతినిస్తూ లేఖ రాశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కైలాసకోటి గణేష్, దొంతుల రాజ్ కుమార్, రాజేష్ ఠాకూర్, పల్లపు రవి, బచ్చు శివ, అబ్బిడి తిరుపతి రెడ్డి, బుజునూరు ఉప సర్పంచ్, రాకేష్ ఠాకూర్, ఎమనగండ్ల రామస్వామి, మోడం రాజు, రాము, తూడి రవిచందర్, మ్యాదరి శంకర్, పొనగంటి రవి, ఉడుగుల మహేందర్, ఆకుల తిరుపతి, పోచయ్య, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## 45వ డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించండి

**సుడా చైర్మన్ కోమటిరెడ్డికి యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ వినతి**



**కరీంనగర్, డిసెంబర్ 28(నినాదం)** కరీంనగర్ నగరంలోని 45వ డివిజన్ (పార్ట్ 36, 14వ డివిజన్ పరిధి)లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి నిధులు కేటాయించాలని ఆదివారం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని కలిసి యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ వినతి పత్రం సమర్పించారు. డివిజన్‌లో రోడ్లు అధ్వాన్న స్థితిలో ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక వర్షాకాలంలో మురుగునీరు ఇళ్లలోకి చేరుతున్న పరిస్థితి నెలకొందని లేఖలో పేర్కొన్నారు. వీధిదీపాలు పనిచేయక రాత్రి వేళల్లో భయాందోళన వాతావరణం నెలకొంటోందని తెలిపారు.ప్రత్యేకంగా పేదలు, మధ్యతరగతి ప్రజలు నివసించే ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయాల లేమి ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా సమస్యలు పరిష్కారం కాలేదని మహమ్మద్ అజీమ్ పేర్కొన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, 45వ డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధిదీపాల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి, తక్షణ చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ తెలిపారు.

## 2వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

**జెండా ఆవిష్కరించిన అధ్యక్షులు వైద్యుల అంజన్‌కుమార్**



**కరీంనగర్, డిసెంబర్ 28(నినాదం):** ప్రస్తుత 2వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలగాని అనిల్ ఆహ్వానం మేరకు తీగలగుట్ట పల్లిలో ని రెండవ డివిజన్ లో నేడు కాంగ్రెస్ పార్టీ ఆవి ర్భావ దినోత్సవ సంద ర్భంగా పార్టీ జెండా ఆవి ష్కరించడం డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించడం జరి గింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ అర్బన్ డిసిసి అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ పార్టీ జెండా ఆవిష్కరించడంతో పాటు డివిజన్ కార్యాలయాన్ని ప్రా రంభించడం జరిగింది. ఆకారపు భాస్కర్ రెడ్డి, కాశెట్టి శ్రీని వాస్, మూల రవీందర్ రెడ్డి, మూల కృష్ణారెడ్డి, జంగాపల్లి మల్ల య్య, కర్ర రవీందర్ రెడ్డి, కొండ చంద్రయ్య పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధి హామీ

# పేరు మార్చడం హేయమైన చర్య

**-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్**

**-ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు**



**జమ్మికుంట, డిసెంబర్ 28 ( నినాదం):** ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేశారు...ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పెద్ది కుమార్ సీనియర్ నాయకులు కనుమల్ల సంపత్ మాట్లాడుతూ... దేశ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యంలో మైలురాయి. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ రూపకల్పనలో కాంగ్రెస్ పార్టీ పాత్ర అత్యంత కీలకం అన్నారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి ఇప్పటి వరకూ దేశాన్ని ముందుకు నడిపించిన అనేక చారిత్రక నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలోనే జరిగాయి. భారత రాజ్యాంగం, సార్వత్రిక ఓటు హక్కు, సెక్యులరిజం, ఫెడరలిజం వంటి ప్రజాస్వామ్య మూల స్తంభాలను బలపరిచిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని పేర్కొంది.జాతీయ ఉపాధి హామీ పథకం పేరులో కేంద్ర ప్రభుత్వం గాంధీజీ పేరు తొలిగించినందుకు ఇల్లందకుంట కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహాత్మా గాంధీ పేరును తొలిగించి ఒక దుశ్చర్యకు తెరలేపిందని మండిపడ్డారు.. గాంధీజీ ని అవమానించిన కారణంగా నిరసన వ్యక్తం చేశామని అన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పూర్తిగా దేశ గౌరవాన్ని దెబ్బతీసేలా బీజేపీ విధానం కొనసాగుతోందని అన్నారు. జాతి పిత మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ తీవ్రంగా ఖండిస్తున్నాం.భారతదేశ గ్రామీణ కార్మికులకు గౌరవం ఉపాధి సకాలంలో పరిహారం పొందే హక్కును పొందేందుకు మేము సమిష్టిగా పోరాడుతామని అన్నారు.బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను మాకుకోకుంటే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కళ్లెం సత్యనారాయణ రెడ్డి సర్పంచులు కోరకండ్ల శ్రీనివాస్, ముష్కే కుమార్, ఆరెల్లి రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ద శివకుమార్, ధర్మకర్తలు కారింగుల రాజేందర్, బొమ్మ శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు మీసా రాజయ్య, మర్రి వీరారెడ్డి, బైరెడ్డి కొండల్ రెడ్డి, మేకల సురేష్, మూడెడ్ల రమేష్, తోడేటి కిషన్, ఎండి అజ్గర్, మారేపల్లి వేణు, రావుల రాజబాబు, గైకోటి రాజు, తోడేటి మధు,, సరిగోమ్ముల సదానందం, పెరుమండ్ల రవికుమార్, మారపల్లి సుజన్ బాబు, ఆరే రమేష్ రెడ్డి, మంకు ఐలయ్య, గొట్టె రాజశేఖర్ భోగం చిరంజీవి డిష్ రాజు భోగం సాయిరాం నేరెళ్ల సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట డిసెంబర్ 28 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు..ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రా జ్యాంగ పీఠికను కార్యకర్తలు సామూహి కంగా చదివి దేశ ప్రజాస్వామ్య విలువలను మరొక్కసారి గుర్తు చేసుకున్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో మహానుభావులు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారని గుర్తు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు ప్రజాస్వామ్యం, రాజ్యాంగ హక్కులు అమలులో ఉన్నాయని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ దేశ ఐక్యత, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి రమేష్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య, దేశిని కోటి, జమ్మికుంట మండల, పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న, పుదరి రేణుక, యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మొహమ్మద్ సజ్జద్, కాంగ్రెస్ ఫిషరీష్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగిలి రాకేష్ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బూడిగే శ్రీకాంత్, సేవాదళ్ జమ్మికుంట మండల అధ్యక్షులు పవన్,కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ దేశిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పొనగంటి రవీందర్, పూదరి శివ కుమార్ గౌడ్, దొడ్డె నవీన్, పింగిలి రమేష్, చెంచాల శ్రీనివాస్, దొగ్గల భాస్కర్, నరిగే సుమన్, రోమల రాజకుమార్, గుల్లి జాఫన్, చాంద్ పాషా, దేవేంద్రా చారి, శ్రీనివాస్ యాదవ్, సుధాకర్, లింగ రావ్, ప్రవీణ్ గౌడ్,అజయ్ గౌడ్, రమేష్, చింటూ, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసేడులో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట,డిసెంబర్ 28 (నినాదం):** ఇల్లందకుంట మండలం సిరిసేడు లో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా గ్రామ శాఖ అధ్యక్షులు భోగం సాయిరాం కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ రామకృష్ణ మాట్లాడుతూ.. 141 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాల హయంలో దేశ వ్యాప్తంగా భారీసాగు నీటి ప్రాజెక్టులు,విద్యాలయాలు,ఆరోగ్యకేంద్రాలు,ఎయిర్పోర్టు జాతీయ రహదారులు, నిర్మించారని తెలిపారు.బీజేపీ ప్రభుత్వం మాత్రం ప్రభుత్వ రంగాలను ప్రైవేట్ పరం చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని మండిపడ్డారు. మహాత్మ గాంధీ జాతీయ హామీ పథకం లో జాతిపిత మహాత్మాగాంధీ పేరు మార్చడం వెనుక బిజెపి కుట్ర ఏముందని ప్రశ్నించారు..బీజేపీకి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరకు వచ్చాయని అన్నారు..ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రెడ్డి సారంగం, కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షులు పుట్ట రాజు, రఫీ, భోగం చిరంజీవి,సాంబమూర్తి, మురహరి రాజు,చిన్న మహిపాల్,సోషియల్ మీడియా ఇంచార్జ్ గొట్టే శేఖర్, యూత్ నాయకులు,భోగం శ్యాం,రాజు,శ్రీను,మర్రి సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రూ.పదివేల ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే సత్యం



**మల్యాల, డిసెంబర్ 28( నినాదం):** మండలంలోని లంబాడి పల్లె గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు కట్కూరి కరుణాకర్ తండ్రి లచ్చ య్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మృతుని కుటుంబాన్ని పరామర్శించి పదివేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యపు శంకర్, ముత్యంపేట సర్పంచ్ దారం ఆదిరెడ్డి, సీనియర్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ,ముత్యాల నరసింహారెడ్డి ,మరాఠి సత్తయ్య, చొప్పదండి నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జి నేరెళ్ల సతీష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కొత్తపల్లి, నినాదం:** మండలం ఎలగందల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భా వ దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేసిన మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, జెండా ఎగుర వేసి కార్యకర్తలకు స్వీట్స్ పంచారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి తోడ్పతనని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ నిర్మల అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ఆరే మల్లేశం, సీనియర్ నాయకులు గుండా మల్లేశం, జెట్టి సత్యనారా యణ, జంగిల్ రమేష్, బోనాల లక్ష్మ య్య, మహిళా కాంగ్రెస్ రేణుక, గిర్ర రమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదాయ మార్గాల పెంపుతోనే పల్లెప్రగతి

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**సత్తుపల్లి మండలం గంగారంలో ఇంటిగ్రేటెడ్ పంచాయతీ ఆఫీస్‌కు శంకుస్థాపన**

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 28 (నినాదం):** గ్రామపంచాయతీలు తమ ఆదాయ వనరులను పెంచుకొని గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని రాష్ట్ర వ్యవ సాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఆదివారం సత్తుపల్లి మండలం గంగా రం గ్రామంలో నిర్మించనున్న ఇంటి గ్రేటెడ్ పంచాయతీ ఆఫీస్‌కు సత్తు పల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌తో కలిసి మంత్రి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సత్తుపల్లి నియోజకవర్గానికి చరిత్ర ఉందని, మాజీ ముఖ్యమంత్రి జలగం వెం గళరావు తీసుకొచ్చిన మంచి పేరు ను కాపాడుకుంటూ మరింత అభి వృద్ధి సాధించేలా పని చేస్తున్నామ ని



తెలిపారు. శ్రీరామచంద్ర స్వామి దయతో గోదావరి జలాలు బేతు పల్లి చెరువుకు చేరడం ఆనంద కరమన్నారు. జనవరి తర్వాత గ్రీన్ ఫీల్డ్ హైవే ద్వారా కేవలం 34 నిమి షాల్లో ఖమ్మం చేరుకునే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. సత్తు పల్లి అన్ని మండలాలకు కేంద్ర బిందువుగా ఉండాలనే ఉద్దేశంతో కల్లూరు డివిజన్ ఏర్పాటు చేసి న ట్లు వివరించారు. గ్రామపంచాయతీ లు స్వయం ఆదాయాలను పెంచు కొని



గ్రామాభివృద్ధికి వినియోగించు కోవాలని సూచించారు. నిబద్ధత తో రాజకీయాల్లో పనిచేస్తేనే ప్రజల విశ్వాసం నిలుస్తుందని, రాజకీయా ల్లో క్యారెక్టర్ దెబ్బతింటే ఎంత డ బ్బు ఉన్నా ప్రజలు ఆదరించరని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అ జయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, వివిధ శాఖల అధికా రులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీల ఆధిపత్యం ఇక చెల్లదు...!



**కోదాడ/నినాదం:** నల్గొండ ఎఫ్సీఐ డిపోలో మద్దం కాటన్ లోడింగ్‌లో ఇతర జిల్లాలలో ఎక్కడా లేనట్టుగా రేట్లు పెంచేందుకు నిర్ణయం తీసుకొని 5వ తేదీ వరకు తేల్చాలని అల్టిమేట్ ఇవ్వడం దారుణమని. ఇక వారి ఆధిపత్యం చెల్లదని నల్గొండ ఎఫ్సీఐ డిపో పరిధి వైన్ షాపుల యాజమాన్యాల సంఘం అధ్యక్షులు చేర్యాల వెంకటాచారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం కోదాడ పట్టణ పరిధిలోని సీతారామ ఫంక్షన్ హాల్ లో నదరు యజమానులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. డిపోలో లోడింగ్ చేసే హమాలీలలో నీ 156 మందిలో సగం మందికి పైగా నకిలీ కార్డు దారులేనని స్పష్టం చేశారు. ఈ అంశంలో ఎఫ్సీఐ అధికారులు నిజ నిర్ధారణ చేసి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.. తమ సమస్యలపై త్వరలో జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని ఎఫ్సీఐ లేబర్ కమిషనర్లను కలిసి తమ గోడును వినిపించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.. వారం రోజులు షాపులు మూసివేసైనా హమాలీల ఆధిపత్యానికి తల వొగ్గేది లేదని చావో రేవో తేల్చుకుంటామన్నారు.. ఈ సమావేశంలో సంఘ నాయకులు సత్యనారాయణ రెడ్డి సైదిరెడ్డి వెంకటరెడ్డి రుక్మారావు విటల్ రెడ్డి కంది బండ సత్యనారాయణ వైన్ షాపుల యజమానులు పాల్గొన్నారు.

## టెక్నాలజీకి అనుగుణంగా ముందుకు సాగాలి

**రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు హుస్సేన్**



**కోదాడ/నినాదం:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కుటుంబ భరోసా పథకంతో మూడున్నర కోట్ల రూపాయలతో ఆపదలో ఉన్న ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు అండగా నిలిచామని తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షులు షేక్ హుస్సేన్ తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో థి కోదాడ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన తెలంగాణ రాష్ట్రంలో ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నా మన్నారు. అందరం ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించుకోగలమని తెలిపారు. వేగంగా మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఫోటోగ్రా ఫర్లు క్రియేటివిటీ స్కిల్స్‌ను పెంచుకొని వృత్తిలో రాణించాలన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రామారావు మాట్లాడుతూ కోదాడలో ఫోటోగ్రాఫర్ల భవన నిర్మాణానికి మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రభుత్వపరంగా ఫోటోగ్రాఫర్లకు సంక్షేమ పథకాలు అందించేం దుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్య క్షులు వనపర్తి వర్మ, ప్రధాన కార్యదర్శి కరీశ స్వామి, కోశాధికారి నక్క సురేష్ బాబు తదితర కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కూకుట్ల లాలు,గౌరవ అధ్యక్షులు బొమ్మల వెంకన్న, జూలూరు బసవయ్య, జెమిని నరేష్, పిల్లుట్ల వెంకట్, కలర్ ల్యాబ్ వాసు పాల్గొన్నారు.

## నర్సిరెడ్డి చిత్రపటం వద్ద తక్కళ్ళపెల్లి నివాళులు

**ఖానాపురం, డిసెంబర్ 28 (నినాదం):** ఖానాపురం మండల కేంద్రానికి చెందిన ఖానాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యడ్ల భిక్షంరెడ్డి తండ్రి నర్సిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి



చెందాడు. కాగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ,మాజీఎంపీపీ తక్కళ్ళపెల్లి రవీందర్ రావు యడ్ల నర్సిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళీలు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వల్లె శ్రీనివాస్, మర్రి ప్రభాకర్ , బండి ప్రభాకర్ ,పొడుపుగంటి మధు ,పరిటాల నాగేశ్వర్ రావు , మారబోయిన రాములు తదితరులు పాల్గొన్నారు.

# జనం కోసమే జనయేత్రీ ఫౌండేషన్

**పంచమ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి**

**వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్**



**మిర్యాలగూడ డిసెంబర్ 28(నినాదం):** జనం కోసమే జనయేత్రీ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ పేర్కొన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ కైరెలి పాఠశాలలో ఏర్పాటుచేసిన ఫౌండేషన్ జిల్లా సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాల కాలంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. అందులో భాగంగా ఈ సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద పిల్లలకు నోట్ బుక్స్, పెన్సిల్ పెన్నులు, అందజేశామని అన్నారు. జిల్లాలో 12 ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేసి వృద్ధులకు ఉచితంగా మందులు పంపిణి చేశామని అన్నారు. నడవలేని వికలాంగులకు ట్రై సైకిల్ అందించడంతోపాటు, మృతి చెందిన నిరుపేద కుటుంబాలకు దహన సంస్కారాల కోసం ఆర్థిక సహాయం ఫౌండేషన్ ద్వారా ఆదుకున్నామని తెలిపారు. జనవరి 25న మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించే జనయేత్రీ ఫౌండేషన్ పంచమ వార్షికోత్సవాన్ని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ వార్షికోత్సవానికి రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. జనయేత్రి సేవలు తెలుగు రాష్ట్రాలే కాకుండా వివిధ రాష్ట్రాలలో సేవలు కొనసాగుతున్నాయని అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ లు ఆజ్మత్ ఖాన్, శ్రీనివాసరావు లు మాట్లాడుతూ విత్తనంతో మొదలైన జనయేత్రి ఫౌండేషన్ నేడు పెద్ద వృక్షంగా తయారైందని తెలిపారు. ఎల్లప్పుడూ పేద కుటుంబాలకు ఫౌండేషన్ అండగా ఉంటుందని అన్నారు. ఫౌండేషన్ కుటుంబ సభ్యులు టీం గా ఏర్పడి వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం ఫౌండేషన్ 2026 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఫౌండేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాజ్ బాబా అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు గాదె నర్సింహా, జజాల కృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమరోజు యాదగిరి, జిల్లా గౌరవ అధ్యక్షులు ఆహ్మద్, సలహాదారులు దయాకర్ రెడ్డి,, అజ్మత్ ఖాన్, సైదా, జరీనా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు హుసేన్, కార్యదర్శి ,రవి మండల అధ్యక్షులు ద్రోణాచారి, కార్యదర్శి లక్ష్మణ్ ఫౌండేషన్ బోర్డు మెంబర్లు వరలక్ష్మి, మదిహ మునీర్, హైకోర్టు లాయర్ జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఉచిత కంటి వైద్య పరీక్షలు



**మిర్యాలగూడ డిసెంబర్ 28(నినాదం):** మిర్యాలగూడ డాక్టర్స్ కాలనీ అన్నపూర్ణ కంటి ఆసుపత్రిలో డాక్టర్ ఆళ్ళ రామ శేషయ్య ఆదివారం రోగులకు ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. తన కుమారుడు అజయ్ కుమార్ వర్ధంతి సందర్భంగా రెండు రోజులపాటు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం రోజులకు పరీక్షలు చేసి నిరుపేదలకు దుప్పట్లు దోస్తులు ప్లేట్లు గ్లాసులు అందజేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది హనుమంతరావు భాస్కర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## కామర్స్ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**మిర్యాలగూడ డిసెంబర్ 28 (నినాదం):** మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడలో ఉన్న కే ఎన్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ విద్యార్థుల అపూర్వ విద్యార్థుల ఆనందలహరి 2025 ఆదివారం స్థానిక టీఎన్ఆర్ గార్డెన్లో ఘనంగా జరిగింది. డాక్టర్ పి రవీందర్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 1984 నుంచి 2019 వరకు చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం లో వందలాది మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం నాలుగు బ్యాచులుగా విభజించి అబ్దుల్ కలాం, రవీంద్రనాథ్ ఠాగూర్, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, స్వామి వివేకానంద నామకరణాలు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఒకే వేదిక పైకి వచ్చి కలుసుకోవడం ఆనందాన్ని ఇచ్చింది. బ్యాచుల వారిగా విద్యార్థులు విరిపై అలనాటి కళాశాలలో చేసుకున్న చిలిపి చేష్టలు, నాటి తీపి గుర్తులు గుర్తుచేసుకున్నారు. జీవితంలో పడిన కష్టాలు, సంతోషాలు స్నేహితులతో పంచుకున్నారు. కుటుంబసభ్యుల వివరాలు, భావాలు తెలుసుకున్నారు. అనేక సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం వరకు వినోదంగా గడిపారు. డాక్టర్ పి రవీందర్ ఆయన సతీమణి శ్రీదేవి దంపతులకు ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం!

**ఖమ్మం, డిసెంబర్28(నినాదం):** జడ్పీఎస్ఎస్ కొమ్మినేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఖమ్మం యూ. టి. యఫ్ లో ఘనంగా నిర్వహించి 1991-1992 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులంతా ఒకచోట చేరి అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. సభాము ఖంగా తమ కష్ట సుఖాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా తమ కుటుంబ సభ్యులను పరిచయం చేస్తూ, వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం అందరూ ఆడిపాడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ



విద్యార్థులు పి. నాగేశ్వరావు. జె. సూర్యమ్మ. ఏ. ఉదయలక్ష్మి. యం కృష్ణ ప్రసాద్. మురళి. జి. రాజశేఖర్. ప్రభాకర్. భద్రు. మాదారయ్య, వెంకటరమనర్సయ్య పాల్గొన్నారు.

# ధర్మరావుపేట పాలకవర్గానికి సన్మానం

**ఖానాపురం, డిసెంబర్ 28(నినాదం):** ఖానాపురం మండలం ధర్మరావుపేట గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గ సభ్యులను విద్యా సొసైటీ అధ్యక్షులు పోతరాజు అశోక్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ ఆవరణలో విద్యా సొసైటీ అద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సొసైటీ ప్రధాన కార్యదర్శి తోట రవి మాట్లాడుతూ 2019 లో విద్యా సొసైటీ స్థాపన నుండి గ్రామ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. గ్రామంలోని అన్ని యువజన సంఘాలు, గ్రామ పాలకవర్గం మరియు గ్రామంలోని అన్ని వర్గాల యువత ప్రజల సహకారంతో సొసైటీ గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పునరుద్ధరణ, గ్రంథాలయ నిర్మాణం, స్వర్గారోహణ రథం కొనుగోలు, విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, షూ, టై బెల్ట్ పంపిణీ, ఆటవస్తువుల వితరణ, దూర ప్రాంతాల విద్యార్థులకు రవాణా సదుపాయం, పాఠశాల మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం, గ్రామంలో 50 కి పైగా వివిధ కూడళ్లలో బెంచీల ఏర్పాటు, రక్తదాన శిబిరాలు, ప్రజల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ భీమా పథకాలను పరిచయం చేయడం, తల్లిదండ్రులను కోల్పోయిన అనాథల చదువులకు సహాయం, నిరుపేదలు మరణిస్తే వారి అంతిమ యాత్రకు 20,000 రూపాయల తక్షణ సహాయం వంటి అనేక కార్యక్రమాలు గత 6 సంవత్సరాలుగా గ్రామంలో నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలిచిందని తెలిపారు. అనంతరం సర్పంచ్ మాద్రాజు వెంకన్న మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి సొసైటీ సేవలు చాలా ఉన్నతంగా ఉన్నాయని, భవిష్యత్ లో గ్రామ అభివృద్ధికి సొసైటీ మరియు గ్రామ పంచాయతీ కలిసికట్టుగా కృషి చేసి అభివృద్ధి చేయాలన్నారు. ధర్మరావుపేట



గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, రాష్ట్ర ప్రభుత్వం, గ్రామ ప్రజలు, సొసైటీ , పంచాయతీ పాలకవర్గం ఐక్యంగా కలిపి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఉపసర్పంచ్ కొనుకటి రాజు మాట్లాడుతూ అభినందన సభ ఏర్పాటు చేసిన విద్యా సొసైటీ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. తదనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మాద్రాజు వెంకన్న , ఉపసర్పంచ్ కొనుకటి రాజు వార్డు సభ్యులను గ్రామ సమైక్యాభి వృద్ధి యువజన సమాఖ్య సభ్యులు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో సొసైటీ బాధ్యులు చెంచల లక్ష్మీనారాయణ, కత్తాల వెంకటేశ్వర్ రావు, చెంచల కృష్ణ, కెళ్లపు విష్ణుమూర్తి, బైరగోని సుధాకర్, బోడ దేవేందర్, చేపూరి ప్రశాంత్, సముద్రాల మహేందర్, లొంక అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం పుట్టిన పార్టీ కాంగ్రెస్

**అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి**

**ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**కోదాడ/అనంతగిరి(నినాదం):** పేదల కోసం పుట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ నాయకులు ఆదివారం అనంతగిరి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి కేకును కట్ చేసారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... పేదల కోసం పుట్టిన పార్టీ కాంగ్రెస్ అని,స్వాతంత్ర్య పోరాటంలో క్రియాశీలకంగా వ్యవహరించిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసేలా నాయకులు, కార్యకర్తలు నిరంతరం పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ప్రజా వ్యతిరేకత వ్యక్తమౌతుందన్నారు. పేద ప్రజల సక్షేమానికి, లౌకికవాదం కోసం, భారతదేశ ఐక్యత కోసం, సుపరిపాలన కోసం కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు శ్రమించిందన్నారు. బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలంటే కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సంసిద్ధం కావాలని కోరారు.



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వహయాంలోనే రాష్ట్రంలో విశేష అభివృద్ధి జరుగుతుందన్నారు... ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలలో గ్రామస్థాయిలోని నాయకులు కార్యకర్తలు ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. రాబోవు ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలకు పార్టీ నాయకులు కార్యకర్తలు సంసిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండపల్లి వాసు, బుర్ర పుల్లారెడ్డి, గునుకుల గోపాల్ రెడ్డి, దేగ కొండయ్య, చుండూరు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఓసీ సింహగర్జన సభకు సన్నాహక సమావేశం

**నల్లబెల్లి, డిసెంబర్ 28(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల ఓసీ జేఏసీ ఆధ్వర్యంలో జనవరి 11న వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించనున్న ఓసీ సింహ గర్జన సభకు అన్ని కుల సంఘాల బంధువులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరుతూ ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓసీ సింహ గర్జన సభ పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఓసీ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా కోశాధికారి గందె శ్రీనివాస్ గుప్తా, రెడ్డి సంఘం మండల అధ్యక్షులు మల్లాడి జయపాల్ రెడ్డి, రెడ్డి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిట్యాల తిరుపతి రెడ్డి, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు నీల వెంకటేశ్వర్లు, వెలమ పరపతి సంఘం డివిజన్ అధ్యక్షులు బచ్చు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ ఓసీ వర్గాల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటం అవసరమని, అందులో భాగంగా నిర్వహించనున్న ఓసీ సింహ గర్జన సభను



విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వివిధ కుల సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# బోర్లగూడెంలో వారసంత ప్రారంభం

**మహాముత్తారం, డిసెంబర్ 28(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామపంచాయతీ కేంద్రంలో ఆదివారం సర్పంచ్ అజ్మీరా దరంసింగ్ సంతను ప్రారంభించారు. సంతలో వచ్చిన వర్తక దుకాణదారులకు సర్పంచ్ దరంసింగ్, ప్రేమ్ నగర్ సర్పంచ్ జాటోత్ రాజు నాయక్ సన్మానించి స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఆదివారం సంత జరుగుతుందని 12 గ్రామ పంచాయతీల ప్రజలు కూరగాయలు నిత్యావసర సరుకులు కొనుగోలు చేసుకోవాలని పిలుపునిచ్చారు, గత కొంతకాలంగా ఆగిపోయిన సంతను తిరిగి ప్రారంభించినట్లు ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**నల్లబెల్లి, డిసెంబర్ 28(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ స్థాపించి 140 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి భారత నిర్మాణం వరకు కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని అన్నారు. రాజ్యాంగ విలువల పరిరక్షణ, ప్రజాస్వామ్య బలోపేతమే పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పార్టీని మరింత బలపరిచే దిశగా కార్యకర్తలు చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారి శేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులు పెద్దల కొమరారెడ్డి, కార్యదర్శి జెట్టి రామ్మూర్తి, ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య భవ్ సింగ్, ఉప సర్పంచ్ బాలాజీ, వికలాంగుల విభాగం రాష్ట్ర కార్యదర్శి అంగోత్ వీరన్న, రాపర్తి మల్లయ్య, అంగోత్ రఘు, అంగోత్ లక్ పతి, అనంతరావు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ శాఖలో ఏళ్ల తరబడి ఉద్యోగుల తిష్ఠ

**డోర్నకల్/మరిపెడ, డిసెంబర్ 28(నినాదం):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఇరిగేషన్ శాఖ ఉద్యోగులు ఏళ్ల తరబడి ఒకే చోట ఉద్యోగాలు నిర్వహిస్తున్నారు. దీంతో రాజకీయ పలుకుబడి కలిగిన వారితో అక్రమాలకు తావిస్తుంది. అని ఆయా గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ నింబంధనలకు విరుద్ధంగా ఏళ్ల తరబడి ఒకేచోట ఉద్యోగాలు చేయటం పలు అనుమానాలకు తావిస్తుంది. ఇరిగేషన్ శాఖకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో అధికారులు చెరువులు, కుంటలు, కాల్వ మరమ్మతు పనుల్లో అవినీతికి పాల్పడే అవకాశం ఎక్కువగా ఉంటుందనే ప్రజలలో అనుమానం? దీంతో ప్రభుత్వ లక్ష్యం నిరుగరుతుండగా ప్రభుత్వ ధనము లూటికి గురవుతుంది. జిల్లా కలెక్టర్ స్పందించి ఏళ్ల తరబడి ఇక్కడే విధులు నిర్వహిస్తున్న వారి పై బదిలీ తో చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## పొలికేపహాడ్‌లో వారాంతపు సంత ప్రారంభం

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 28 (నినాదం):** గోపాల్ పేట మండలం పోలికే పహాడ్ గ్రామంలో ఆదివారం వారాంతపు సంతను ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ నక్క బంగారయ్య, ఉప సర్పంచ్ వనమోని జంపన్న లు కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కత్తిరించి సంతను



ప్రారంభించారు. ఈ సంత ఏర్పాటుతో జింకలబీడుతాండ, ఆముదాల కుంట తండా, కర్ణమయ్యకుంట తండా, గోపియా తాండ, రామ్ రెడ్డి పల్లి తండా, ధన్సింగ్ తాండ గ్రామాల ప్రజలకు ఉపయోగపడుతుంది. సంతలో కూరగాయలు, నిత్యవసర వస్తువులు, మాంసం, చేపల విక్రయాలు కొనసాగనున్నాయి. సంత ఏర్పాటు చేయడంతో చిరు వ్యాపారులకు జీవనోపాధి కలుగుతుందని, దీంతోపాటు గ్రామపంచాయతీకి కొంత ఆదాయం వస్తుందని సర్పంచ్ నక్క బంగారయ్య చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుంటి శేఖర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేద వైద్య శిబిరం



**మంథని డిసెంబర్ 28 (నినాదం):** ముత్తారం మండలం దరియాపూర్ గ్రామం లో సర్పంచ్ రాపెల్లి రాజయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ ఆయుర్వేద భారత్ నిర్మాణంలో భాగంగా,సైడ్ ఎఫెక్ట్స్ లేని వైద్యం ద్వారా రోగ రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ శిబిరంలో భాగంగా దాదాపు 100 మందికి పైగా గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుర్వేద ఉత్పత్తుల ప్రాముఖ్యతను వివరించి మందులు పంపిణీ చేశారు.ఈ శిబిరంలో వైద్యులు చెన్న గోపి,రుచిత,శ్రీనివాస్, కోటేశ్వరరావు, గ్రామ ఉపసర్పంచ్ కలవేన సమ్మక్క చేరాలు,రాజేందర్,స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి క్యాలండర్ ఆవిష్కరణ



**మంథని డిసెంబర్ 28 (నినాదం):** ముత్తారం మండల కేంద్రంలో శ్రీ మార్కండేయ సేవా సంఘ క్యాలెండర్ ను పద్మశాలీ సంఘం అధ్యక్షుడు చిలగాని సారయ్య ఆధ్వర్యంలో ఆదివారం ముత్తారం సర్పంచ్ సుదాటి రవీందర్ రావు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలిలు ఎనగందుల రమేష్,దుర్సెట్టి కుమారస్వామి,పరికిపండ్ల రమేష్,బూర సుగుణ,పర్శ సదయ్య,గుట్ల రవీందర్,కళ్యాణపు రాయమల్లు,తాటిపాముల సదయ్య,ఎనగందుల రమేష్,మచ్చ చంద్ర శేఖర్,గడ్డం విద్య సాగర్,తాటిపాముల గణేష్, సేపు రాజేందర్,పెండం గణేష్,పరికిపండ్ల కోటేశం,తాటిపాముల గణేష్,దుర్సెట్టి సంపత్,కుడికాల కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సహకారంతోనే గ్రామాల అభివృద్ధి



**మంథని డిసెంబర్ 28(నినాదం):** తెలంగాణ ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతోనే గ్రామల అభివృద్ధి జరుగుతుందని మల్లేపల్లి గ్రామ సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం మంథని మండలం మల్లేపల్లి గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. గ్రామానికి సంబంధించి మల్లేపల్లి నుండి కన్నాల లింక్ రహదారి విస్తీర్ణ పనులకు రూ. 1.82 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎరుకల రాయమల్లు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమసురేష్ రెడ్డి ,మాజీ సర్పంచ్ ఎరుకల శశికళ మధు ,గ్రామ శాఖ అధ్యక్షులు ముస్కుల రాజిరెడ్డి , తాళ్లపెల్లి సత్యనారాయణ , తాళ్లపెల్లి మొగిలి ,వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ స్వాతంత్ర్యంలో కాంగ్రెస్ పార్టీది కీలక పాత్ర

**ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**ఉపాధి హామీ పథకంలో 'గాంధీ' పేరు తొలగింపు పై నిరసన**

**ఎన్.ఎస్.యు.ఐ. నాయకుడు మెంటం ఉదయ్ రాజ్**






**గోదావరిఖని, డిసెంబర్ 28, (నినాదం):** దేశ స్వాతంత్ర్య సాధానోద్యమంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంత రాజేష్ అన్నారు. ఆదివారం భారత జాతీయ కాంగ్రెస్ 140వ ఆవిరావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖని టౌన్ ప్రెసిడెంట్ తిప్పారపు శ్రీనివాస్ అధ్యక్షతన స్థానిక శివాజీ నగర్ ప్రధాన కూడలిలో ఏర్పాటు వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై పాల్గొన్నారు. ముందుగా పార్టీ పతకాన్ని ఆవిష్కరించి జాతిపిత మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులార్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జాతిపిత మహాత్మా గాంధీ నేతృత్వంలో ఎన్నో ఉద్యమాలకు పురిడి పోసి, దేశ స్వాతంత్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. భారత దేశ ప్రజలకు అండగా 140 ఏళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీ ఆవిరవించిందని, గాంధీ నేతృత్వంలో స్వంతంత్ర ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ అనేక కార్యక్రమాలు చేపట్టిందని గుర్తు చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ భారత ప్రధానులుగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని తెలిపారు. గ్రామాలలోని ప్రతి పేద ఇంటికి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మాత్రమే అందాయన్నారు. అలాగే ఉపాధి హామీ పథకంలో మహాత్మగాంధీ పేరు తొలగింపు కేంద్ర బీజేపీ ప్రభుత్వం నియంత ధోరణికి నిదర్శనమని మండి పడ్డారు. కేంద్ర ప్రభుత్వ తీరును ఖండిస్తూ గోదావరిఖని ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేసి నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ దాని అనుబంధ సంఘాల నాయకులు కాల్వ లింగ స్వామి, మాదరబోయిన రవి కుమార్, గట్ల రమేష్, ఉదయ్ రాజ్, ముస్తఫా, సుతారి లక్ష్మణ్ బాబు, బొమ్మక రాజేష్, కొప్పుల శంకర్, చుక్కల శ్రీనివాస్, ఉమా సాంబ మూర్తి, దూళికట్ట సతీష్, కొమ్ము వేణు, ఎండి యాకుబ్, పంజా శ్రీనివాస్, శోభా, స్వప్న, శాంతీ, నజీముద్దీన్, మేకల పోషం, ఉల్లంగుల రమేష్, దశార్థం, గడ్డం శ్రీనివాస్, అశోక్, కుంట సాది, బర్ల స్వామి, పీక అరుణ్ కుమార్, హమీద్, కూడుదల శివ, తదితరులు పాల్గొన్నారు.

**యైటింక్లయిన్ కాలనీలో...**

కాంగ్రెస్ పార్టీ ఆవిరావ దినోత్సవ వేడుకలు ఆదివారం టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. స్థానిక తెలంగాణ చౌరస్తాలో నిర్వహించిన వేడుకల్లో నాయకులు జెండా ఆవిష్కరించి, జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ సాగంటి శంకర్, మాజీ కార్పొరేటర్, ఆర్జీ-2 ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ బదావత్ శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ చాట్ల సదానందం, మార్క రాజు, దశరథం గౌడ్, ఆకుల రాజిరెడ్డి, దేవనపల్లి చక్రపాణి, యాదగిరి తిరుపతి, శనిగారం తిరుపతి, ఇరికి మహేష్, మోతుకు అవినాష్, ఓదేలు, సారయ్య నాయక్, పరకాల ప్రశాంత్ గౌడ్, సోషల్ మీడియా మేకల అజయ్, పూజారి రాకేష్, కుమార్ యాదవ్, దేవయ్య, సాదుల శ్రీను, గరిగంటి సతీష్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ జాగృతి జిల్లా కమిటీ ఎన్నిక



**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ 28 (నినాదం) :** పెద్దపల్లి జిల్లా మాదిగ జాగృతి సంఘంని ఆదివారం రోజు ఎన్నుకోవడం జరిగింది. ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మహారాజ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులుగా ఎదుళ్ల శంకర య్యను, ఉపాధ్యక్షుడిగా ఆవునూరి సతీష్,ప్రధాన కార్యదర్శిగా మాతంగి రేవంత్,కార్యదర్శులుగా బూడిద మహేందర్,జైకర్ బాబు,కోశాధికారిగా రమాకాంత్, కమిటీ సభ్యులుగా కాదశి రమేష్, కుక్క అవినాష్, ఆషాడం ముకేశ్, ఆషాడం విక్రమ్,సతీష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ గతంలో చేపట్టిన సాంస్కృతిక ఉద్యమాన్ని మళ్లీ పూర్వ వైభవంతో కొనసాగించే దిశగా గ్రామ స్థాయిలో ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు. మాదిగ జాగృతి సంఘంను గ్రామ గ్రామానికి విస్తరించి,బలమైన ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని గుర్తించి, ఉద్యోగులు, విద్యావంతులు, యువత, నాయకులను కలిసి రావాలన్నారు. అందరిని సమన్వయం చేసు కుంటూ, సమిష్టిగా పనిచేస్తామన్నారు.

# విధుల్లో మానవత్వం చాటిన ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

**ప్రమాదస్థలంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మానవీయ స్పందన**



**గోదావరిఖని, డిసెంబర్ 28 (నినాదం):** ప్రమాదంలో గాయపడిన బాధితులను కాపాడేందుకు ముందుకు వచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వరరావు. గోదావరిఖని మున్సిపల్ టీ జంక్షన్ వద్ద మోటార్‌సైకిల్‌పై ప్రయాణిస్తున్న దంపతులు రోడ్డుపై కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు.అప్పటికే అక్కడ ట్రాఫిక్ నియంత్రణ పనుల్లో నిమగ్నమైన ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు పరిస్థితిని గమనించి ముందుకు వచ్చారు. బాధితులను జాగ్రత్తగా ప్రథమ చికిత్స చేయించి అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. అదే సమయంలో ప్రమాదానికి కారణమైన కారు, డ్రైవర్‌ను గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు.పనులు అనేవి విధి కోసం మాత్రమే కాదు% మనుషుల కోసం కూడా ఉండాలని చాటి చెప్పిన ఇన్‌స్పెక్టర్ చొరవను స్థానికులు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. ట్రాఫిక్ పోలీసులపై ప్రజల్లో నమ్మకం మరింత పెరిగిందని వారు పేర్కొన్నారు..

# బార్ కౌన్సిల్ ఎన్నికలకు చందాల శైలజ నామినేషన్



**గోదావరిఖని, డిసెంబర్ 28 (నినాదం):** తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు గోదావరిఖని బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాది చందాల శైలజ నామినేషన్ దాఖలు చేశారు. జనవరి 30, 2026న ఎన్నికలు జరగనున్నాయి. ఈ సందర్భంగా మహిళలకు 30% రిజర్వేషన్ అమలు కావడం గర్వకారణమని, ప్రతి సభ్యుడు తన ఓటు హక్కు వినియోగించి గెలిపించాలని శైలజ కోరారు. నామినేషన్ కార్యక్రమంలో కార్యక్రమంలో గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్, ఉపాధ్యక్షులు దేశెట్టి అంజయ్య, మాజీ ప్రధాన కార్యదర్శి జవాజి శ్రీనివాస్‌తో పాటు గోషిక ప్రకాష్, రామటెంకి శ్రీనివాస్, ఎండి ఉమర్, గుర్రాల రాజేందర్, నూతి సురేష్, సుజాత, రేష్మ, ఆసంపల్లి రవి పాల్గొని మద్దతు తెలిపారు. అలాగే వరంగల్ బార్ అసోసియేషన్‌కు చెందిన వేణుగోపాల్, మధుసూదన్ రెడ్డి, రంగారెడ్డి బార్ అసోసియేషన్‌కు చెందిన చంద్రశేఖర్ ఆజాద్ శర్మ, ఏ.ఐ.ఎల్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్థసారధి తదితరులు హాజరయ్యారు. న్యాయవాదులు పాల్గొన్నారు.

# 304 ఉమ్మడి జిల్లా వాకర్ ఇంటర్నేషనల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

**-కాన్ఫరెన్స్ చైర్మన్ బుర్ర జగదీశ్వర్ గౌడ్**

**-కరపత్రాలను ఆవిష్కరించిన 304 ప్రతినిధులు**



**సుల్తానాబాద్, డిసెంబర్ 28(నినాదం):** 304 డిస్టిక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాకర్ ఇంట ర్నేషనల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని పి ఆర్ ఓ , కాన్ఫరెన్స్ చైర్మన్ బుర్ర జగదీశ్వర్ గౌడ్ వాకర్స్ కు పిలుపునిచ్చారు. ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పెద్దపల్లి జిల్లా కోఆర్డినేటర్ అన్నాడి వెంకటరెడ్డి, చైర్పర్సన్ కేసి మూర్తి, వాకర్ అసోసియేషన్ సుల్తానాబాద్ వా రితో కలిసి సమావేశ కరపత్రాలను ఆయన ఆ విష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, కొత్త జిల్లాగా అవతరించిన 304 ఉమ్మడి జిల్లా కరీంనగర్ వాకర్ ఇంటర్నేషనల్ కేబినెట్ సమా వే శం ఏఎంఆర్ ఉన్నతి కన్వె క్షన్ అలుగునూర్ క రీంనగర్ లో నిర్వహిస్తున్నామని తెలియజేస్తూ కరపత్రాలు ఆవిష్కరించామని అన్నారు. తేదీ 4 జనవరి 2026 రోజున సమావేశానికి అధిక సం ఖ్య లో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సుల్తానాబాద్ వాకర్ అసోసియేషన్ స భ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు అందు బాటులో బ్యాంకేట్, మిని ఫంక్షన్ హాల్

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు**

**బ్యాంకేట్,మిని ఫంక్షన్ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే**



**సుల్తానాబాద్, డిసెంబర్ 28 (నినాదం):** అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో బ్యాంకెట్ హాల్ మిని ఫంక్షన్ హాల్ ఉందని,20శాతం రాయి తీ, ప్రజలందరూ సద్వినియోగంచేసుకోవాలని పె ద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రా వు స్పష్టం చేశారు.ఆదివారం సుల్తానాబాద్ ము న్సిపల్ కేంద్రంలోని సుభాష్ నగర్ లో నూతనంగా నిర్మాణం చేసిన న్యూ బ్యాంక్వెట్ మినీ ఫంక్షన్ హా లును ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మి నీ ఫంక్షన్ హాల్ అన్ని వర్గాల ప్రజలకు అందు బా టులో ఉండే విధంగా, నిర్వాహకులు తగుజాగ్రత్త లు తీసుకొనిఅన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. శు భ కార్యములకు న్యూ బ్యాంక్వెట్ మినీ ఫంక్షన్ హాల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ప్రజ లందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాజీ సింగిల్ విండో చై ర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ద న్నాయక్ దామోదర్ రావు, మండల కాంగ్రెస్ అ ధ్యక్షులు చిలుక సతీష్,మాజీ జిల్లా పరిషత్ స భ్యులు ఐల రమేష్,అమీర్ శెట్టి రాజలింగం, అ మీర్ శెట్టి తిరుపతి, కందుకూరి ప్రకాష్ రావు, రి టైర్డ్ ప్రొఫెసర్ రుద్రారపు కనకయ్య, ముస్త్యాల రవీందర్, రాజేంద్రప్రసాద్, హకీమ్, రహీం, పహీ మ్, నిర్వాహకులు మహమ్మద్ అలీ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# కుమార్ యాదవ్‌కు టీఎస్ ప్రొడ్యూసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో పదవి



**గోదావరిఖని, డిసెంబర్ 28 (నినాదం):** యూట్యూబ్ రంగంలో పలు లఘు చిత్రాలు నిర్మించి నటనలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కొమ్మ కుమార్ యాదవ్‌ను తెలంగాణ ప్రొడ్యూసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ స్టేట్ బోర్డు మెంబర్‌గా, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా రామగుండం నగర యాదవ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయనకు ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు పాతిపెల్లి రవికుమార్ యాదవ్, బోయిని మల్లేష్ యాదవ్, మేకల పోశం యాదవ్, కొమ్మ చందు యాదవ్, సకినాల ప్రతాప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిదో రోజుకు చేరిన నిరసన దీక్ష



**గోదావరిఖని, డిసెంబర్ 28 (నినాదం):** తన ఇంటిని అక్రమంగా కూల్చివేశారంటూ సిరిశెట్టి మల్లేష్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రధాన చౌరస్తాలో నిరసన దీక్ష 8 వ రోజుకు చేరుకోగా,బాధిత కుటుంబం వారి సానుభూతి దారులతో కలిసి ఆదివారం సైతం దీక్షను కొనసాగించారు. అనుమతులు ఉండగానే అధికారుల నిర్లక్ష్యం, అధికార పార్టీ ఒత్తిడులతో ఇల్లు అక్రమంగా కూల్చివేయడం తీవ్రంగా బాధించిందని ఆమె మరోసారి ఆవేదన వ్యక్తం చేశారు.గత వారం రోజులుగా నిరాహార దీక్ష చేస్తూనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేకపోవడం బాధాకరమని విమర్శించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ సమస్యపై కనీస స్పందన చూపకపోవడం నిరాశకు గురిచేస్తోందని తెలిపారు.ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, అధికారులు ముందుకు వచ్చి న్యాయం చేయాలని, తన జీవనాధారం అయిన ఇల్లు పునర్నిర్మాణానికి సహకరించాలని మల్లేష్ డిమాండ్ చేశారు.

# పెద్దపల్లి ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసిన మడ్డి సాయి కిషోర్ గౌడ్



**సుల్తానాబాద్, డిసెంబర్ 28(నినాదం):** పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరా వును మడ్డి సాయికిషోర్ గౌడ్ మర్యాదపూర్వకం గా కలిశారు.ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లోని సమస్యలు ఎమ్మెల్యేకు వివరించాడు. దుబ్బపల్లి నుండి ఐతరా జుపల్లి వరకు స్కూల్ నుండి బీ రప్ప గుడి వరకు ఎల్లమ్మ గుడి నుండి పెద్దమ్మ గుడి వరకు కరెంట్ పోల్లు మం జూరు చేసి వీధి దీపాలు పెట్టించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా రోడ్ పై వెలుగు నింపాలని, అలాగే బీరప్ప గుడి వద్ద ఉన్న కరెంట్ ట్రాన్స్ఫార్మర్ ఉన్న చోటు నుం డి తొలగించి మరొక చోట ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా చూడాలని కోరా రు .ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే సానుకూ లంగా స్పందించి మొన్న జరిగినటువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో 2వ స్థానం రావడం పట్ల అభి నందించి శాలువ తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు.

# గోనె సోలోమెన్ రాజుకు కార్పొరేషన్ చైర్మెన్ పదవి ఇవ్వాలి

**ప్రొటెస్టంట్ చర్చిల సీనియర్ పాస్టర్ల ప్రతినిధి డిమాండ్**



**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ 28 (నినాదం) :** కాంగ్రెస్‌పార్టీకి అండగా ఉండి, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచే శామని.ఐన నేటి వరకు తమకు గుర్తింపు రాలేదని ప్రతినిధి బృందం ఓ ప్రతిక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికైనా తమ బృందంలో ఒకరైన క్రైస్తవ నాయకులు గోనె సోలమన్ రాజ్‌కు ప్రభుత్వం నామినేట్ కార్పొరేషన్ చైర్మెన్ పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రొటెస్టెంట్ చర్చిల సీనియర్ పాస్టర్లల్లో మరికొందరికి వివిధ కార్పొరేషన్‌లలో వైస్‌చైర్మెన్‌లు, డైరెక్టర్లు ఇతర పదవులల్లో అవకాశం ఇవ్వాలని తెలంగాణ పాస్టర్స్ అసోసియేషన్ పెద్దపల్లి (జేవీసీ) అధ్యక్షుడు కే.ఎం లూకస్, ప్రధాన కార్యదర్శి ఈ కిస్టదస్,కోశాధికారి ఎం.దివాకర్,ఉపాధ్యక్షులు పీ.రవి, జాయింట్ సెక్రటరీ జీ.మధు, సభ్యులు జీ.కమలాకర్,జీ ప్రసాద్,జీ సురేష్, ఎం. సురేష్‌బాబు, వీ.డాని యల్, బీ ప్రభాకర్,డీ ప్రేమ్‌కుమార్, కే.నరోత్త మ రెడ్డి, సీహెచ్ సామ్‌సన్, సలహాదా రులు యూ. సుధాకర్, టీ. జయరాజ్, వీ.డేవిడ్, ఏ.కరుపారావు, ఆర్గనైజింగ్ సెక్రట రీ ఇంజమ్ డేవిడ్ పాల్గొన్నారు.

# శౌర్య విజయ్ దివస్ వేడుకలను జయప్రదం చేయండి

**-సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.మార్షల్ దుర్గం నగేష్**

పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 1 న హైదరాబాదులో నిర్వహించనున్న భీమా కోరేగావ్ శౌర్య విజయ్ దివస్ వేడుకలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంబేద్కరిస్టులు,బుద్ధిస్టులు, మేధావులు,విద్యార్థులు మరియు అభ్యుదయ భావజాలం కలిగిన ప్రతి ఒక్కరూ ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని,సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ పిలుపునిచ్చారు.ఉదయం 10:30 గంటలకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సూర్తి భవన్ నుండి లోయర్ ట్యాంక్ బండ్ వరకు సమతా సైనిక దళ్ సైనికులచే కవాతు నిర్వహించబడుతుంది.అనంతరం 11:45 గంటలకు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వందనం సమర్పిస్తారు.మధ్యాహ్నం 2:30 గంటలకు లక్డీకాపూల్‌లోని ప్రబుద్ధ భారత్ భవనంలో,మన నేషనాలిటీ - ఇండియన్స్ (భారత్ రాష్ట్ర నిర్మాణం) అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించబడుతుంది.సాయంత్రం 4:30 గంటలకు సమాజ సేవలో విశేష కృషి చేసిన వారికి "దేవనామ్ ప్రియదర్శిని సామ్రాట్ అశోక్" అవార్డులను ప్రదానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. బాబాసాహెబ్ ఆశయాలను, భీమా కోరేగావ్ వీరుల పోరాట పటిమను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ నీలి సైనికులై కదలాలని డాక్టర్ నగేష్ కోరారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మంథని టౌన్ డిసెంబర్ 28 (నినాదం):** దేశానికి స్వాతంత్రం తెచ్చేందుకే కాంగ్రెస్ పార్టీ అవతరించిందని మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవం దినోత్సవం సందర్భంగా ఆదివారం మంథని పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జెండా వద్ద ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో నాయ కులు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరణ చేసి ప్రజలకు నాయకులకు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు. అనం తరం నాయకులు మాట్లాడు తూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ బలో పేతానికి కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రయాణం కేవలం రాజకీయ చరిత్ర కాదని అది త్యాగం నుంచి స్వప్నం వరకు, ఉద్య మం నుంచి పరిపాలన వర కు సాగిన భారత ప్రజాస్వా మ్య గాథ అని అన్నారు. కాం గ్రెస్ పార్టీ వ్యక్తుల ప్రయోజ నాల కంటే దేశ ప్రయోజనమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ కమిటి చైర్మన్ కుడుదల వెంకన్న ,ప్రచార కమిటీ కార్యదర్శి వోడ్నాల శ్రీనివాస్, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొత్త శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి,ఆకుల కిరణ్,ఎలక్ట్రిసిటీ బోర్డు మెంబర్ శశిభూషణ్ కాచే, మంథని సత్యం,మారుపాక నిహారిక,బూడిద శంకర్, పెంటరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ జాగృతి జిల్లా కార్యవర్గం నియామకం



**సుల్తానాబాద్, డిసెంబర్ 28 (నినాదం):** పెద్దపల్లి జిల్లాలో ధర్మసమాజ్ పార్టీని క్షేత్రస్థాయి లో బలోపేతం చేసేందు కు గాను మాదిగ జాగృతి ని పటిష్టం చేస్తూ, ఆదివారం జిల్లా కమిటీని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ ఆధ్వర్యంలో సమావేశం అనంతరం ఎన్నుకున్నారు. మాదిగ జాగృతి జిల్లా అధ్యక్షుని గా ఎదుల్ల శంకరయ్య, జిల్లా ఉపాధ్యక్షునిగా ఆ వునూరి సతీష్, ప్రధాన కార్యదర్శిగా మాతంగి రేవంత్, కార్య దర్శిగా బూడిద మహేందర్, ఆరే పల్లి జైకర్ బాబు, కోశాధికారిగా రమాకాంత్, క మిటీ సభ్యులుగా ఖ్యాదాసి రమేష్, కుక్క అవి నాష్, ఆషాడం ముఖేష్, ఆషాడం విక్రమ్, సతీష్ తదితరులు నియామకమయ్యారు.

# మధిర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం

**రూ.3 కోట్లతో మధిర మున్సిపాలి టీ నూతన భవనానికి శంకుస్థాపన**

**జీం2 పద్ధతిలో నిరుపేదలకు ఇండ్లు..**

**అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ధ్వారా యువతకు పోటీ పరీక్షల శిక్షణ**



**ఖమ్మం ప్రతినిధి,డిసెంబర్ 28: (నినాదం) :** మధిర పట్టణాన్ని సర్వతోముఖా భివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు పటిష్ట కార్యాచరణతో వేగవంతం గా పనులు చేపడుతున్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.ఆదివారం మధిర పట్టణంలో రూ.3 కోట్ల అం చనా వ్యయంతో మధిర మున్సిపా లిటీ నూతన కార్యా లయ భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అను దీప్ దురిశెట్టితో కలిసి శంకు స్థాపన చేశారు.ఈ సందర్భంగా డి ప్యూటీ సీఎం మాట్లాడుతూ దేశాని కి స్వాతంత్ర్యం సాధించేందుకు, ప్ర జాస్వామ్య విలువలను నెలకొల్పేం దుకు 1885 డిసెంబర్ 28న జాతీ య కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింద ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం నాడు మధిర ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించే మున్సిపల్ భవనానికి భూమిపూజ చేయడం సంతోషకరమని అన్నా రు.స్వాతంత్ర్య పోరాటంలో మధిర ప్రాంతం కీలక పాత్ర పోషించిందని, నిజాం పాలనకు వ్యతిరేకంగా సర్దా ర్ జమలాపురం కేశవరావు మూ డు రంగుల జాతీయ జెండాను ఎ గురవేశారని గుర్తు చేశారు. గ్రంథా లయ ఉద్యమం, ఆంధ్ర మహాసభ ల ఉద్యమాలకు మధిర కేంద్రంగా నిలిచిందన్నారు.మధిర పట్టణ విస్తరణ కోసం ఔటర్ రింగ్ రోడ్డుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, భూ సేకరణకు నిధులు కేటాయిం చినట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల్లో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రైనేజీ పూర్తయ్యా క రోడ్ల పునరుద్ధరణ చేస్తామని చెప్పారు. భారీ వర్షాల సమయం లో విద్యుత్ అంతరాయం లేకుండా అండర్ గ్రౌండ్ కేబుల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.పట్టణంలో ని నిరుపేదలకు జీం2 పద్ధతిలో ఇండ్లు నిర్మించి అందించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని, త్వరలోనే ఆ పనులకు శంకుస్థా పన చేస్తామని డిప్యూటీ సీఎం వెల్లడించారు.విద్య ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ మధిర పట్టణంలో డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, హై స్కూల్ భవనాలను మంజూరు చే సినట్లు తెలిపారు. యువతకు నై పుణ్యాభివృద్ధి కోసం ఐటీఐ, ఏటీసీ సెంటర్‌ను మంజూరు చేశామని చె ప్పారు. ప్రతీ నియోజకవర్గ కేంద్రం లో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌ల ద్వారా పోటీ పరీక్షలకు నాణ్యమైన శిక్షణ అందిస్తామని అన్నారు.వ్య వసాయ ఆధారిత పరిశ్రమల అభివృద్ధి కోసం మధిర, ఎర్రుపాలెం ప్రాంతాల్లో పారిశ్రామిక పార్కులను మంజూరు చేసినట్లు తెలిపారు. మహిళా సంఘాలకు మెప్మా ద్వా రా వడ్డీ లేని రుణాలు, శిక్షణ కేంద్రా ల ఏర్పాటు చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు. పెద్ద చెరువు, జమలాపురం ఆలయం పరిసరా లను పర్యాటక కేంద్రాలుగా అభి వృద్ధి చేస్తామని పేర్కొన్నారు.కలె క్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడు తూ, వేగంగా అభివృద్ధి చెందుతు న్న మధిర పట్టణంలో ప్రజలకు మెరుగైన పురపాలక సేవలు అం దించేందుకు మున్సిపల్ నూతన కార్యాలయ భవనం నిర్మిస్తున్నా మని తెలిపారు. పనులు నాణ్యత తో, వేగంగా పూర్తి చేయాలని అధి కారులను ఆదేశించారు.ఈ కార్య క్రమంలో మున్సిపల్ కమి షనర్ సంపత్, ఎంపీడీవో, ప్రజాప్రతినిధు లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాలికలు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలి

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**





**నల్లగొండ ప్రతినిధి, డిసెంబర్28 (నినాదం) :** బాలికలు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. చదివితేనే అభివృద్ధి సాధ్యమని ఆయన చెప్పారు.ఆదివారం మంత్రి నల్గొండ జిల్లా, మాడుగులపల్లి మండల కేంద్రంలో సుమారు 6 కోట్ల 74 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ పాఠశాల, కళాశాల భవనాలను ప్రారం భించారు. అంతేకాక 64 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించనున్న ప్రహరికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావే శంలో మంత్రి మాట్లాడుతూ అమ్మాయిలు పట్టు పట్టి చదివి పైకి రావాలని, మాడుగుల పల్లి కేజీబీవీ నుండి గతంలో మంచి ర్యాంకు సాధించిన విద్యా ర్థినిని విశాఖపట్నం కు ఫ్లైట్ ద్వారా పంపించడం జరిగిందని, ఈ సంవ త్సరం ఎంసెట్లో మంచి ర్యాంకు తెచ్చుకున్న వారి చదువు ఖర్చులన్ని తానే భరిస్తానని మంత్రి తెలిపారు. మాడుగుల పల్లి కె జి బి వి పాఠశాల అభివృ ద్ధికి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అవసరమయ్యే సహకారాన్ని అందిస్తానన్నారు .అందువల్ల అమ్మాయిలు బాగా కష్టపడి చదువుకోవాలని, అబ్దుల్ కలాం చెప్పినట్లు మంచి కలలు కనడమే కాకుండా, వాటిని సాధించుకోవాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను సొంత పిల్లల్లా భావించి చదువు చెప్పాలని అన్నారు .నల్గొండ జిల్లా కేంద్రంలో బొట్టుగూడా ప్రాథమిక పాఠశాలను ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 3 కోట్ల రూపాయల వ్యయంతో అధునాతన సౌకర్యాల తో నిర్మాణం చేపట్టడం జరిగిందని, సంక్రాంతి లోపు రాష్ట్ర ముఖ్యమంత్రి చేత దానిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటు న్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ప్రతిభ ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని, అందువల్ల ప్రజలు ప్రైవేటు పాఠశాలల వైపు ఆలోచించవద్దని తెలిపారు.నల్గొండ జిలర్లా కేంద్రంలో 200 కోట్ల రూపా యలతో నిర్మాణం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులు పురోగతిలో ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా 20000 కోట్ల రూపాయలు ఖర్చు చేసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. కెజిబివి పాఠశాలకు డ్యూయల్ డెస్క్ లు కావాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కోరిన మీదట మంత్రి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అవసరమైన ఫర్నిచర్ ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ గత సంవత్సరం బాగా చదివి మంచి జిపిఎ తెచ్చుకున్న విద్యార్థులను ఫ్లైట్ ద్వారా విశాఖపట్నం పంపించామని, ఈ సంవత్సరం స్థలంతో నిమిత్తం లేకుండా దేశంలో ఎక్కడికైనా పంపిస్తామని, అందువల్ల కష్టపడి చదవాలని చెప్పారు. మాడుగుల పల్లి కె జి బి వి కి కొత్త బిల్డింగు రావడం వల్ల అన్ని సౌకర్యాలు సమకూరుతాయని, అందువల్ల బాగా చదువుకొని సమాజంలో ఉన్నత స్థానాలు పొందాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , మాడుగులపల్లి సర్పంచ్ నరేష్ .మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ వై .అశోక్ రెడ్డి, డీఈవో బిక్షపతి, స్థానిక తహసిల్దార్, ఎంపీడీవో,ఎం ఈ ఓ, ప్రజా ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

# కురుమ సంఘం అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తా



**బిఆర్ఎస్ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 28 (నినాదం):** ఎమ్మెల్యే నివాసం దండమూడి ఎంక్లేవ్ వద్ద ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తన నివాస కార్యాలయంలో "కుత్బుల్లాపూర్ కురుమ సంఘం" నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘం నూతన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, సభ్యులను ఎమ్మెల్యే గారు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంఘం అభివృద్ధి, సంఘానికి సంబంధించిన సమస్యలు, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. కురుమ సంఘం అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కురుమ సంఘం ఇంచార్జ్ బట్ట పాలకృష్ణ కురుమ, చైర్మన్ బట్ట నరసింహ కురుమ, వైస్ చైర్మన్ జి.బాలరాజ్ కురుమ, అధ్యక్షులు నార్లకంటి బాలయ్య కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి కురుమ, వైస్ ప్రెసిడెంట్ వై యాదగిరి కురుమ, పి మహేందర్ కురుమ, కె.అంజయ్య కురుమ, నార్లకంటి పెంటయ్య కురుమ, నార్లకంటి దుర్గయ్య కురుమ, సర్వోజీ సత్తయ్య, ఉల్పి సత్తయ్య కురుమ, ఉల్పి వెంకటేష్ కురుమ, నార్లకంటి రమేష్ కురుమ,నార్లకంటి కుమార్ కురుమ, ఏ.కె. శ్రీశైలం కురుమ, నరేష్ కురుమ సభ్యులు, కులస్తులు పాల్గొన్నారు.

# మేధా సంపత్తి తెలంగాణ కవులకు సొంతం

**వాగ్దానానికి భంగం కలిగినప్పుడు ప్రశ్నించడం ప్రజల హక్కు**

**ఖాళీ కుర్చీ కవిత సంపుటి ఆవిష్కరణలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**





**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 28 (నినాదం) :** మేధా సంపత్తి తెలంగాణ కవులకు సొంతమని, ఖాళీ కుర్చీ సందేశం వాగ్దానానికి భంగం కలిగినప్పుడు ప్రశ్నించడం ప్రజల హక్కని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం గంగవరం రామకృష్ణారెడ్డి రచించిన 'ఖాళీ కుర్చీ' కవిత సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం వనపర్తి జిల్లా కేంద్రంలోని టి.ఎన్.జి.ఓ భవనంలో జరిగింది.ఈ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని పుస్తకావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గంగవరం రామకృష్ణారెడ్డి సరళంగా సున్నితమైన అంశాలను స్పృశిస్తూ "ఖాళీ కుర్చీ"కవితా సంపుటిని రచించడం అభినందనీయమని చెప్పారు.ఈ సందర్భంగా ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు. వాగ్దానాల భంగానికి, అధికార ధర్మానికి కుర్చీ మౌన సాక్షిగా ఉంటుందని, సామూహిక బాధ్యతలను నెరవేర్చడం మన బాధ్యత అని గుర్తుంచుకోవాలని చెప్పారు.కవితా సంపుటి చిన్నదిగా ఉన్నా అందులోని నిగూఢార్థం సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తుందని అన్నారు.దాశరథి రచించిన ఆ చల్లని సముద్ర గర్భం అనే గేయంలో ప్రకృతిలో ఉన్న అన్ని శాస్త్రాలను స్పృశిస్తూ సాగిందని, ఈ గేయం వర్ధమాన,యువ కవులకు ఆదర్శమని అన్నారు.ఖాళీ కుర్చీ కవిత వాగ్దాల భంగం వల్ల సమాజానికి ప్రమాదం అన్న ఒక మంచి సందేశం ఇవ్వడం హర్షణీయమని కొనియాడారు. గంగవరం రామకృష్ణారెడ్డి మంచి రచయితగా ఎదగాలని ఆకాక్షించారు.ఈ సభ సాహితీ కళా వేధిక అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్.పి.చైర్మెన్ లోక్ నాథ్ రెడ్డి, డాక్టర్ వీరయ్య, నారాయణరెడ్డి, డాక్టర్ సురేష్ విశ్వ, నాయకంటి నరసింహ శర్మ, బైరోజు చంద్రశేఖర్, గంధం నాగరాజు, నందిమల్ల అశోక్, ప్రేమ్ నాథ్ రెడ్డి, సూగురు మురళీ సాగర్, జోహెబ్ హుస్సేన్, మ ద రాము తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# డబ్బులు తీసుకోకుండా వారి సినిమాల్లో చేశా..

## కిచ్చా సుదీప్



కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ సినిమాలు, బిగ్‌బాస్ షోలో హోస్ట్‌గా వ్యవహరిస్తూ ఫుల్ బిజీగా గడుపుతున్నారు. అంతేకాకుండా స్టార్ హీరోల చిత్రాల్లో విలన్‌గా గెస్ట్ రోల్స్ చేస్తూ.. ప్రేక్షకులను అలరిస్తున్నారు. టాలీవుడ్ లోనూ పలు ప్రాజెక్ట్ చేసిన కిచ్చా సుదీప్ ప్రత్యేకమైన ఫాలోయింగ్‌ను రాబట్టుకున్నాడు. అయితే తాను క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మారి పలు విభిన్న పాత్రలు చేస్తూ సపోర్ట్ చేస్తున్నప్పటికీ మిగతా ఇండస్ట్రీలకు చెందిన హీరోలు మాత్రం తనకు అండగా నిలబడం లేదని చెప్తూ షాకింగ్ కామెంట్స్ చేశాడు. నేను శివరాజ్ కుమార్, ఉపేంద్ర.. మిగతా భాషల్లో అతిథి పాత్రల్లో నటించాం. కాకపోతే అయా భాషల స్టార్స్ మాత్రం కన్నడ హీరోలకు సపోర్ట్ చేయడం లేదు. కన్నడ సినిమాలకు సపోర్ట్ దొరకడం లేదు. మా చిత్రాల్లో నటించేందుకు కొందరు ఆసక్తి చూపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. తాను ఇతర భాషల్లో చేసిన సినిమాలకు డబ్బులు కూడా తీసుకోకుండా నటించినట్లు చెప్పాడు. వ్యక్తిగతంగా మిగతా ఇండస్ట్రీలోని పలువురు హీరోలని తన మూవీలో అతిథి పాత్రలో చేయమని అడిగినప్పటికీ.. వాళ్లు అంగీకరించడం లేదని అన్నాడు. ఇది ఇరువైపులా జరగాల్సిన ప్రయత్నం.. కానీ ప్రస్తుతం అది జరుగుతున్నట్లు నాకు కనిపించడం లేదన సంచలన వ్యాఖ్యలు చేశాడు. కన్నడ సినిమాలకు సరైన మద్దతు, గుర్తింపు రావాలని తాను ఎప్పటినుంచో కోరుకుంటున్నానని, అందుకే ఇతర భాషల్లో నటిస్తూ బ్రిడ్జ్‌లా పనిచేయాలనుకున్నానని సుదీప్ అన్నారు. అయితే ఆ ప్రయత్నానికి పూర్తి స్థాయిలో స్పందన లేకపోవడం తనను బాధపెడుతోందని వెల్లడించారు. ఇండస్ట్రీల మధ్య గ్యాప్ తగ్గాలంటే పెద్ద హీరోల స్థాయిలో సహకారం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం కిచ్చా సుదీప్ కామెంట్స్ సోషల్ మీడియాలో చర్చకు దారితీస్తున్నాయి. . కొందరు అభిమానులు ఆయన మాటలకు మద్దతుగా నిలుస్తుండగా, మరికొందరు ఇతర ఇండస్ట్రీల వైఖరిని ప్రశ్నిస్తున్నారు.

# ప్రభాస్ వల్ల చాలా ఇబ్బంది పడ్డా

## : నిధి అగర్వాల్



రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'ది రాజా సాబ్' ఈ చిత్రాన్ని హారర్ కామెడీ జానర్ లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా తెరకెక్కిస్తున్నారు దర్శకుడు మారుతి పీపుల్ మీడియా బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇందులో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ రిద్ధి కుమార్ ఈ చిత్రంలో హీరోయిన్స్ గా నటిస్తుండగా.. యోగిబాబు, సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించనున్నారు. సంక్రాంతి సందడిని రెట్టింపు చేసేందుకు జనవరి 9న 'ది రాజా సాబ్' సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా, జరిగిన ఈవెంట్‌లో నిధి అగర్వాల్ ప్రభాస్‌తో నటించిన అనుభవాలను పంచుకుంది. "ప్రభాస్‌తో పనిచేయడం నా కెరీర్‌లో ఒక పెద్ద మైలురాయి. అయినప్పటికీ నేను ఇబ్బంది పడ్డాను. ఆయన ఆరు అడుగులకు పైగా ఎత్తు ఉండటంతో.. ఆయనకు సరితూగడానికి నేను షూట్‌లో ఎత్తు పెంచే స్టాండ్ వేసుకోవాల్సి వచ్చింది. ఇలా జరుగుతుందని నేను ఊహించలేదు. నా కెరీర్‌లో తొలిసారి నా హైట్ విషయంలో చాలా ఫీల్ అయ్యా. స్క్రీన్ ప్రెజెన్స్ చూసి మొదట్లో కొంచెం టెన్షన్ పడ్డాను. కానీ ప్రభాస్ చాలా సపోర్టివ్ నన్ను ఎంతో కంఫర్ట్‌గా ఉంచారు.

# కామ్ అండ్ సింపుల్ లుక్‌లో రామ్ చరణ్ బ్యూటీ..

**వావ్ బ్యూటిఫుల్ అంటూ నెటిజన్లు కామెంట్స్**



'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్' సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన రకుల్ ప్రీత్ సింగ్ గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. ఆ తర్వాత 'లక్ష్యం', 'సరైనోడు', 'నాన్నకు ప్రేమతో', 'ధ్రువ' వంటి సూపర్ హిట్స్‌తో టాలీవుడ్‌లో టాప్ రేంజ్‌లో నిలిచింది. ఇక ఇండస్ట్రీకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే వరుస విజయాలతో స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. అలా రామ్ చరణ్ ఎన్టీఆర్ అల్లు అర్జున్ రవితేజ మహేష్ బాబు వంటి స్టార్ హీరోల సరసన నటించి మంచి క్రేజ్ సంపాదించింది. అయితే ఈ మధ్య రకుల్‌కి టాలీవుడ్‌లో అవకాశాలు కరువయ్యాయి. దీంతో బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తుంది. ఇక ఈ భామ పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే నిర్మాత జాకీ భగ్నానిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. అప్పటినుంచి భర్తతో మ్యారేజ్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తుంది. మరో పక్క సోషల్ మీడియాలో కూడా ఫుల్ యాక్టీవ్‌గా ఉంటూ అభిమానులకు దగ్గరవుతూ ఉంటుంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. తాజాగా రకుల్ ప్రీత్ తన ఇన్‌స్టాలో కొన్ని ఫొటోస్ షేర్ చేసింది. అందులో వైట్ కలర్ అవుట్ ఫిట్‌లో దర్శనమిచ్చింది. మరీ హంగు ఆర్భాటాలు లేకుండా సింపుల్ అండ్ కామ్ లుక్‌లో కనిపించింది. ఇక వీటికి.. 'ప్రశాంతత, సరళత, నిర్మలం' అని రాసుకొస్తూ వైట్ హార్ట్ సింబల్ జోడించింది. దీంతో ఈ పోస్ట్ కాస్త నెట్టింట వైరల్‌గా మారగా.. దీన్ని చూసిన నెటిజన్లు వావ్ బ్యూటిఫుల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# 'లెనిన్' సినిమా నుంచి బిగ్ అప్డేట్ ఇచ్చిన నిర్మాత..

## థియేటర్స్‌లోకి ఎప్పుడు రానుందంటే



రెండేళ్ల తర్వాత అక్కినేని అఖిల్ మళ్లీ సినిమాల్లో రీఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఈ సారి హిట్ సాధించాలనే కసితో.. త్వరలో 'లెనిన్' సినిమాతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు 'వినరో భాగ్యం విష్ణు కథ' ఫేమ్ మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై నాగవంశీ, అక్కినేని నాగార్జున సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే ఇందులో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా.. కొన్ని సీన్స్ చేసిన తర్వాత ఆమెను తొలగించినట్లు వార్తలు వస్తున్నాయి. పలు కారణాల వల్ల ఆమె ప్లేస్‌లోకి భాగ్యశ్రీ బోర్సేను తీసుకున్నట్లు టాక్ నడుస్తోంది. ఇక ఇప్పటికే వచ్చిన గ్లింప్స్‌తో అఖిల్ మాస్ పాత్రలో కనిపించబోతున్నారని అర్థమైంది. కానీ ఆ తర్వాత ఎలాంటి అప్డేట్ ఇవ్వకపోవడం గమనార్హం. భారీ అంచనాల మధ్య రాబోతున్న 'లెనిన్' అప్డేట్స్ కోసం అక్కినేని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా, 'లెనిన్' నిర్మాత నాగవంశీ అక్కినేని అభిమానులకు డబుల్ గుడ్ న్యూస్ చెప్పారు. మా సినిమా చాలా బాగా వస్తుంది. వచ్చే ఏడాది మార్చిలో విడుదల చేయాలని భావిస్తున్నామని తెలిపారు. అలాగే.. త్వరలోనే ఫస్ట్ సింగిల్‌ను కూడా రిలీజ్ చేయనున్నామని అన్నారు. దీనికి సంబంధించిన అప్డేట్ కూడా రాబోతుందని చెప్పిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే మార్చి నెలలో మరో రెండు భారీ ప్రాజెక్ట్స్ విడుదల సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. నాని 'ది ప్యారడైజ్'తో పాటు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ 'పెద్ది' మార్చిలో రిలీజ్ కాబోతున్నాయి. ఇక 'లెనిన్' అదే నెలలో విడుదల కాబోతున్నట్లు నిర్మాత చెప్పడంతో ప్రేక్షకుల్లో ఉత్కంఠ నెలకొంది. నాని, రామ్ చరణ్‌తో పోటీ పడి అఖిల్ విజయం సాధిస్తాడా? లేక మళ్లీ ఫ్లాప్స్‌తో ఇండస్ట్రీకి దూరం అవుతాడా? అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787